PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ♦

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuram

సంపుటి : 42 సంచిక : 242 | విజయవాడ, బుధవారం 5 ఏప్రిల్ 2023 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 5 April 2023 | Rs

న్యూయార్క్ కోర్టు వద్ద

ట్రంప్ అరెస్టు

లోపలి పేజీలో..

ముగిసిన ఇంటర్ పరీక్షలు

- 10,04,301 మంది విద్యార్థులు హాజరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యామండలి గత నెల 15 నుంచి నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. మొత్తం 10,04,301 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 9,20,552 మంది వున్నారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 83,749 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,489 కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు సంబంధించిన పేపర్లను 516 కేంద్రాల్లో భద్రపరిచి మార్చి 20 నుంచే స్పాట్ వాల్యుయేషన్‌ను మొదలుపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడిన 318 మంది విద్యార్థులపై చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఇంటర్మీడియట్ విద్యామండలి ఒక ప్రకటన విడుదల చేసింది.

పండగ రోజుల్లో స్కూళ్లు

- రంజాన్, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ నాడు కూడా
- విద్యాశాఖ ఆదేశాలు
- ఉత్తర్వులు సవరించాలి :మంత్రి బొత్సకు ఎమ్మెల్సీ సాబ్జీ వినతి

మంత్రి బొత్సకు వినతిపత్రం అందజేస్తున్న సాబ్జీ

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి, అమరావతి బ్యూరో

క్రిస్టియన్లకు, ముస్లిములకు అత్యంత పవిత్రమైన గుడ్‌ఫ్రైడే, ఈస్టర్, రంజాన్ పండగ రోజుల్లో కూడా రాష్ట్రంలోని కొన్ని పాఠశాలల్లో తరగతులు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా విద్యా శాఖాధికారులు పదో తరగతి పరీక్షలు జరిగే పాఠశాలలకు సర్క్యులర్లు జారీ చేశారు. ఈ నెల 5న బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి, 7న గుడ్‌ఫ్రైడే, 9న ఈస్టర్ పండగ, 14న అంబేద్కర్ జయంతి, 22న రంజాన్ రోజున పాఠశాలలను నిర్వహించాలని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలు జరిగే కేంద్రాలకు సంబంధించిన పాఠశాలల్లో మధ్యాహ్నం 12.30 గంటల తరువాత పాఠశాలలు నిర్వహించే విధానం రద్దు చేసి ఆయా పాఠశాలలకు పూర్తిగా సెలవులు ప్రకటించారు. వీటి భర్తీకి తిరిగి పనిచేయాలని, ఇందుకోసం పండగలు, జాతీయ సెలవు దినాలు, ఆదివారాల్లో ఏడు రోజుల పాటు పాఠశాలలు నిర్వహించాలని ఆదేశించారు. తాజా ఆదేశాల పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో ఈ నెల 22న రంజాన్‌కు సెలవు ప్రకటించగా, మరికొన్ని జిల్లాల్లో పాఠశాలల నిర్వహణకు సర్క్యులర్లు ఇవ్వడం వివాదస్పదమవుతోంది. ఈ అంశంపై క్రైస్తవులు, ముస్లింలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదో తరగతిలో గతంలో 11 పేపర్లు ఉండగా, ప్రస్తుతం ఆరు పేపర్లకు కుదించారు. రోజు మార్చి రోజు, సెలవు దినాలను మినహాయించి మొత్తం 16 రోజులపాటు పరీక్షలు నిర్వహించడం వల్ల పాఠశాలలకు సెలవుల సమస్యలు ఏర్పడ్డాయని ఉపాధ్యాయులు చెప్తున్నారు. జాతీయ సెలవు దినాలు, పండగ రోజుల్లో కూడా పాఠశాలలు నిర్వహించడం సరికాదని యుటిఎఫ్ పల్నాడు అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అన్నారు. ఇతర రోజుల్లో పాఠశాలలు నిర్వహించి సెలవులను రీయంబర్స్‌మెంట్ చేయవచ్చని పేర్కొన్నారు.

ఉత్తర్వులను సవరించాలని బొత్సకు సాబ్జీ వినతి

పదో తరగతి పరీక్ష కేంద్రాలున్న ఉన్నత పాఠశాలలు ఈ నెలలోని ప్రభుత్వ సెలవుల్లో ఆరు రోజులు పనిచేయాలని ఇచ్చిన ఉత్తర్వులను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణను విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి, గుడ్‌ఫ్రైడే, రంజాన్ సెలవులు వినియోగించుకునే అవకాశం కల్పించి, రెండు రోజులను ఓహెచ్‌గా పరిగణించాలని మంత్రిని కోరారు.

సమగ్ర శిక్ష అభియాన్‌లోని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలివ్వాలి

సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తోన్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఫిబ్రవరి, మార్చి నెలల జీతాలు వెంటనే చెల్లించాలని, వీరి జీతాలు పెంచాలని, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తోన్న కాంట్రాక్టు ఉద్యోగుల రెండు నెలల ఎక్స్‌టెన్షన్ ఫైలును ఆమోదించాలని సాబ్జీ కోరారు. వీటిపై తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు

సునీత్ చోప్రా హఠాన్మరణం

- నేడు అంత్యక్రియలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విద్యార్థి, వ్యవసాయ కార్మిక ఉద్యమ కృషీవలుడు, సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు సునీల్ చోప్రా (81) మంగళవారం నాడు హఠాన్మరణం పొందారు. మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ మార్చ్ నేపథ్యంలో హర్యానాలోని గురుగ్రామ్ నుంచి ఢిల్లీలోని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) కేంద్ర కార్యాలయా నికి వెళుండగా మార్గమధ్యలోనే సికింద్రాపూర్ మెట్రో స్టేషన్‌లో గుండెపోటుకు గురై చనిపోయారు. మెట్రో స్టేషన్‌లో సెక్యూరిటీ చెకింగ్ విభాగం వద్ద ఆయన కుప్పకూలిపో వడంతో భద్రతా సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సునీత్‌కు భార్య సుమిత్రా చోప్రా ఉన్నారు. ఆయన అంత్యక్రియలు బుధవారం జరగను న్నాయి. ఆయన మృతి పట్ల సిపిఎం పొలిట్‌బ్యూరో సంతాపం ప్రకటించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణంలో చోప్రా కీలక పాత్ర పోషించారని, ఆయన మరణంతో నిబద్ధత కలిగిన మార్క్సిస్టును పార్టీ కోల్పోయిందని సిపిఎం పొలిట్‌బ్యూరో పేర్కొంది. సిపిఎం ఆంధ్రప్రదేశ్ కమిటీ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎఐఎడబ్ల్యుయు, ఎస్ఎఫ్ఐ తీవ్ర సంతాపం ప్రకటించాయి.

రాజ్ భవన్‌కు నెలవారీ నివేదికలు

- సర్కారుకు గవర్నర్ పేషీ హుకుం
- పలు పరిపాలనాంశాలపై దృష్టి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాజ్‌భవన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నెలవారీ నివేదికలు పంపాలన్న తాజా ఆదేశం చర్చనీయాంశ మైంది. గవర్నర్ పేషీ నుంచి సాధారణ పరిపాలన శాఖకు 2023 మార్చి 29వ తేదీన పంపిన లేఖలో కీలకమైన పరిపాలనాంశాలపై ఆయా శాఖలు నివేదికలను ప్రతి నెలా మూడో తేదీన తమకు పంపించాలని నిర్దేశించింది. జాప్యమైనా ఐదో తేదీ దాటరాదని పేర్కొంది. కొత్త గవర్నర్ వచ్చాక రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధాల్లో మార్పునకు ఇది సూచిక అని కొందరు, కాదు కాదు పొరుగున ఉన్న తెలంగాణ, తమిళనాడు మాదిరి లడాయికి ఇది ప్రారంభం అని ఇంకొందరు అంటున్నారు. అబ్బే.. అది రొటీన్ లేఖ అని మరికొందరు తేలిగ్గా తీసుకుంటున్నారు.

ఈ లేఖ వెనుక రాష్ట్రాలపై కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఒత్తిడి విధానం ఉన్నట్లు చర్చ జరుగుతోంది. 2018లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బిజెపితో విడగొట్టుకున్న సమయంలోనూ ఇటువంటి సర్క్యులర్ జారీ అయింది. మార్చి 7వ తేదీన ఆనాటి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వానికి 15 పరిపాలానాంశాలపై నెలవారీ నివేదికలివ్వాలని లేఖ రాశారు.

మార్చి ఎనిమిదో తేదీన టిడిపికి చెందిన ఆశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేశారు. అలాగే బిజెపికి చెందిన పైడికొండల మాణిక్యాలరావు, కామినేని శ్రీనివాస్ తమ మంత్రి పదవులకు రాజీనామా చేశారు. రాష్ట్ర గవర్నర్‌గా వచ్చిన జస్టిస్ అబ్దుల్ నజీర్ కేవలం నెల రోజుల్లోనే ఇటువంటి వివరాలు కోరడం గమనార్హం. ఇప్పటికే తెలంగాణ సహా అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వా లపై గవర్నర్ల పెత్తనం కొనసాగుతుండగా, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా అటువంటి సర్క్యులర్ జారీ కావడం, 2018లో మాదిరిగానే ఇప్పుడు కూడా ఎన్నికలకు కొన్ని నెలలు మాత్రమే సమయం ఉండగా సర్క్యులర్ జారీ కావడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

అనేక అంశాలపై

రాష్ట్రంలో ప్రజల ఆర్థిక పరిస్థితులు, ఆహార పదార్థాలు, నూనెలు, చక్కెర, వస్త్రాలు, కిరోసిన్ వంటి వాటి ధరలు, ప్రభావంపై వివరాలు కోరారు. అలాగే వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి రంగాల్లో సాధించిన అభివృద్ధి, సామాజిక-ఆర్థికాభివృద్ధి అంశాల వివరాలు కూడా సమర్పించాలని గవర్నర్ పేషీ కోరింది. ఎస్సీ, ఎస్టీలపై నమోదైన అత్యాచార కేసులు, స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్, నీటిపారుదల రంగంలో పరిస్థితి, వైద్య సేవలు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమంతోపాటు సామాజిక పింఛన్ల పంపిణీ, నిత్యావసర సరుకుల పంపిణీ, విద్యుత్ సరఫరా పరిస్థితి, ఇంధన రంగంలో అభివృద్ధి, వ్యవసాయ ఉత్పత్తులు, అందులో కొత్తగా తీసుకువచ్చిన సంస్కరణలు, పేదరికాన్ని నిర్మూలించేందుకు తీసుకుంటున్న చర్యలు, పేదలకు ఇళ్ల నిర్మాణ పరిస్థితిపై వివరాలు కూడా ఇవ్వాలని కోరారు. పిల్లలు, మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, బాలికలకు కల్పిస్తున్న విద్యా సౌకర్యాలు, వికలాంగుల సంక్షేమం, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు, ప్రత్యేకించి యుద్ధంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు అందించే సాయంతోపాటు, ఇతర పథకాల వివరాలు, ప్రస్తుతం నెలకొన్న ఘటనల వివరాలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాల వివరాలు కూడా సమర్పించాలని సర్క్యులర్‌లో కోరారు. లేఖలో ఇలా కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పని తీరుపై పట్టు బిగించడానికి, నిఘా పెంచడానికి అని కొందరు అంటున్నారు. ఈ వివరాలను రాష్ట్రపతికి ప్రతి నెలా పంపించాల్సి ఉంటుందని, అలాగే ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర హోంశాఖ మంత్రికి కూడా పంపించాల్సి ఉంటుందని గవర్నర్ పేషీ పేర్కొనడం కొస మెరుపు.

పక్షి స్థానంలో డోజీ మీమ్

వాషింగ్టన్ : మైక్రో బ్లాగింగ్ సైట్ ట్విటర్‌ను సొంతం చేసుకున్నప్పటి నుండి మస్క్ మార్పులు చేస్తూనే ఉన్నారు. తాజాగా వినియోగదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ట్విటర్ లోగో "బ్లూబర్డ్" ను మార్చేశారు. దాని స్థానంలో డోజీకాయిన్‌కు సంబంధించిన డోజీ మీమ్ యూజర్‌లకు దర్శనమిస్తోంది. మంగళవారం ఉదయం ట్విటర్‌ను చూసిన వినియోగదారులు షాక్‌కు గురయ్యారు. బ్లూబర్డ్ స్థానంలో డోజీ మీమ్ కనిపించడంతో అవాక్కయ్యారు. ఆ లోగోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీనిపై ట్విట్టర్ సిఇఒ ఎలన్ మస్క్ స్పందించారు. ట్విట్టర్ లోగోను మార్చేసినట్లు ధ్రువీకరించారు. ఇప్పుడు బ్లూ బర్డ్ పాతది అయిపోయిందని.. ఇకపై డోజీ మీమ్ ట్విట్టర్‌కు కొత్త లోగో అని వెల్లడించారు. ఈ మేరకు ఫన్నీ మీమ్‌ను ఎలన్ మస్క్ షేర్ చేశారు. దీంతో పాటు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానంటూ మరో ట్వీట్ కూడా చేశారు.



సంక్షేమ కేలండరు ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కేలండరు 2023-24ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచారశాఖ మంత్రి చెల్లబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, సమాచారశాఖ కమిషనరు తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. 45 నెలల్లో పాలనలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధి (డిబిటి, నాన్ డిబిటి) రూ.2,96,148.09 కోట్లు కాగా, కేలండరులో నెలల వారీ ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల వివరాలను పొందుపరిచారు. 2023 ఏప్రిల్‌లో ఇబిసి నేస్తం, మే నెలలో వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం మిగతా 2లో

భారత వృద్ధి అంచనాలకు కోత

- 2023-24లో 6.3 శాతమే
- ప్రపంచ బ్యాంక్ అంచనా

న్యూఢిల్లీ : భారత వృద్ధి రేటు అంచనాలకు ప్రపంచ బ్యాంక్ కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో 6.3 శాతం మాత్రమే వృద్ధి ఉండొచ్చని విశ్లేషించింది. ఇంతకు ముందు 6.6 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. ప్రయివేటు వినిమయం పడిపోవడం, పెరిగిన రుణ వ్యయం, నెమ్మది ంచిన ఆదాయం, పాండమిక్ సంబంధి త ఆర్థిక సహాయ చర్యల ఉపసంహరణ, ప్రభుత్వ వ్యయంలో పెద్దగా పెరుగుదల లేకపోవడం వంటివి జిడిపి వృద్ధి రేటు తగ్గడానికి ప్రధాన హేతువులని ప్రపంచబ్యాంక్ నివేదిక విశ్లేషించింది. గత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికంలో కేవలం 4.4 శాతం వృద్ధి చోటు చేసుకుంది. మార్చి త్రైమాసికంలో 6.3 శాతంగా నమోదయ్యింది. ద్రవ్యోల్బణం 5.2 శాతానికి తగ్గుతుందని అంచ నా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం వృద్ధి ఉండొచ్చని ఆర్థిక సర్వే పేర్కొనగా.. 6.4 శాతం నమోదు కావొచ్చని ఆర్‌బిఐ, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు అంచనా వేశాయి. 6 శాతమే ఉండొచ్చని ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్ సంస్థ విశ్లేషించింది.

రాజధాని ప్రజలందరిదీ

- జిఓ 45 అమలుపై స్టే ఇవ్వలేం : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి రాజధానిలో పేదలకు ఉచితంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన జిఓ 45 అమలుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. సిఆర్‌డిఎ చట్ట నిబంధనల ప్రకారం రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో 1,134 ఎకరాలను జిల్లా కలెక్టర్లకు బదిలీ చేసేందుకు సిఆర్‌డిఎ కమిషనరుకు ప్రభుత్వం అనుమతివ్వడాన్ని సవాల్ చేసిన పలు వ్యాజ్యాలపై హైకోర్టులో మంగళవారం సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ వ్యాజ్యాలను చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ మంతోజు గంగారావుతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు డి శేషాద్రి నాయుడు, వి మురళీధంరావు, దేవ్‌దత్ కామత్, వివిఎస్ఆర్ ఆంజనేయులు ఇతరులు వాదించారు. సిఆర్‌డిఎ చట్టానికి సవరణలు చేసి ఆర్-5 జోన్‌ను సృష్టించిందన్నారు. జిఓ 45 అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. రాజధాని భూములపై థర్డ్ పార్టీ హక్కులు కల్పించరాదని త్రిసభ్య ధర్మాసనం తీర్పు చెప్పిందని గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఇళ్ల స్థలాలు కేటాయించేందుకే జిఓ ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను చదివి వినిపిస్తుంటే.. కల్పించుకున్న హైకోర్టు.. అయితే సుప్రీం కోర్టుకే వెళ్లాలని సలహా ఇచ్చింది. కోర్టు ఉత్తర్వులను ప్రభుత్వం ఉల్లంఘించిందని కోర్టు ధిక్కార పిటిషన్ కూడా తమ ముందుందని గుర్తు చేసింది. స్టే ఇవ్వకపోతే ఇళ్ల స్థలాలు పొందిన వారందరినీ ప్రతివాదులుగా చేయాల్సి వస్తుందని, కేసు జఠిలం అవుతుందని న్యాయవాదులు తెలిపారు. మే మొదటి వారంలో రాజధానియేతరులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిఎం సన్నాహాలు చేస్తున్నారని చెప్పారు. భూములిచ్చిన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రాజధాని వ్యవహారం సుప్రీం కోర్టులో ఉన్నందున ఈ అంశాన్ని జఠిలం చేయబోమని, జిఓ 45 విషయంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. స్టే ఇవ్వలేమని, అత్యవసరంగా విచారణ చేయాల్సిన అవసరం కూడా లేదని చెప్పింది. కౌంటర్ దాఖలు చేయాలని మున్సిపల్‌శాఖ, సిఆర్‌డిఎలను ఆదేశించింది. కౌంటర్ పిటిషన్లు విచారించాక తగిన ఉత్తర్వుల జారీ అంశంపై నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు స్పష్టం చేసింది. విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది.

వైసిపి వ్యతిరేక ఓటు చీలరాదు

- పొత్తుల స్థాయి వరకు వెళ్లలేదు
- జెపి నడ్డాతో భేటీ అనంతరం పవన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



ఆంధ్రప్రదేశ్ వైసిపి వ్యతిరేక ఓటు చీలరాదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం నాడిక్కడ బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాతో ఆయన నివాసంలో పవన్ భేటీ అయ్యారు. దాదాపు గంట పాటు చర్చలు జరిపారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి, బిజెపి ఏపి వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మురళీధరన్, ఆ పార్టీ జాతీయ సహాయ కార్యదర్శి (సంస్థాగత) శివప్రకాష్, జనసేన రాజకీయ వ్యవహారాల ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశ అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి పాలన నుంచి ఎలా విముక్తి చేయాలో చాలా లోతుగా అన్ని కోణాల్లో, అన్ని విషయాల్లో చర్చించామన్నారు. గత రెండు రోజులుగా జరిగిన చర్చలు రాబోయే రోజుల్లో చాలా బలమైన సత్ఫలితాలను ఇస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి పాలన నుంచి విముక్తి జరిగే విధంగా తమ చర్చలుంటాయన్నారు. వైసిపి వ్యతిరేక ఓటు చీలరాదనే అంశంపైనే దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. సరైనా సమయం వచ్చినప్పుడు అన్ని తెలియజేస్తామన్నారు. పొత్తులు స్థాయి వరకు వెళ్లలేదని, ముందుగా తమను తాము బలోపేతం చేసుకోవడంపైనే దృష్టి పెట్టామన్నారు. బిజెపి కూడా సంస్థాగతంగా బలోపేతం చేసుకోవాలని, అందుకు వారు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ అరాచకం, అవినీతి వంటి అంశాలపై లోతుగా చర్చించామన్నారు. అధికారం సాధించడానికే అడుగు వేస్తున్నామని, ఈ సమావేశం ఉద్దేశ్యం కూడా అదేనని, అయితే అది ఎలా వెళ్తే బాగుంటుదో అనేది అన్ని కోణాల్లో చూస్తున్నామని తెలిపారు.

నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు బిజెపి జాతీయ నాయకత్వంతో సుదీర్ఘంగా చర్చించామని, రాష్ట్ర భవిష్యత్తు, రాజకీయ ప్రణాళికలు గురించి చర్చించామని తెలిపారు. ఉమ్మడిగా కలిసి ముందుకెళ్లే అంశం చర్చించామన్నారు. మంచి ప్రణాళికతో భవిష్యత్తులో రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని నమ్మకం ఉందన్నారు.

నేడు మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ మార్చ్

- ఇప్పటికే ఢిల్లీ చేరుకున్న లక్షలాది మంది శ్రమజీవులు
- 13 ప్రధాన డిమాండ్ల సాధన కోసం సమరం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి ప్రజలపై భారాలు మోపుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శ్రమజీవులు కదంతొక్కనున్నారు. నలుమూలల నుంచి తరలివచ్చిన లక్షలాది మంది శ్రమజీవులు ఢిల్లీ నడి వీధుల్లో బుధవారం నాడు భారీ ప్రదర్శన చేపట్టనున్నారు. ఇప్పటికే లక్షలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఢిల్లీ చేరుకున్నారు. సిఐటియు, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు సంఘాల నేతృత్వంలో స్థానిక రాంలీలా మైదానంలో శ్రమజీవులు మోడీ సర్కార్ విధానాలను నిరసిస్తూ కదంతొక్కనున్నారు. ఈ మార్చ్ విజయవంతం చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆరు నెలలు పాటు చేపట్టిన ప్రచారోద్యమానికి విశేష స్పందన లభించింది.

దాదాపు కోటి మంది ప్రజలకు ఈ మార్చ్ లక్ష్యాలను చేరవేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా వందలాది మంది నాయకులు, వేలాది మంది ప్రజలు మార్చ్‌లో పాల్గొనేందుకు తరలివెళ్లారు.

ఇవీ ప్రధాన డిమాండ్లు..

- అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు చట్టబద్ధంగా సి2+50 శాతంతో కనీస మద్దతు ధర కల్పించాలి. అన్ని పంటల సేకరణకు హామీ ఇవ్వాలి.
- స్కీమ్ వర్కర్లతో సహా కార్మికులందరికీ కనీస వేతనాలు రూ.26,000 ఇవ్వాలి. పెన్షన్ రూ.10,000 కల్పించాలి. కాంట్రాక్టీకరణ రద్దు చేయాలి. అగ్నిపథ్ పథకం రద్దు చేయాలి.
- పేద, మధ్య తరగతి రైతులు, వ్యవసాయ కార్మికులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలి. 60 ఏళ్ళ పైబడిన వారందరికీ పెన్షన్ ఇవ్వాలి.
- నాలుగు లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ బిల్లు 2022ని రద్దు చేయాలి.

సిక్కింలో భారీ హిమపాతం

- ఏడుగురు మృతి
- 20 మందికి గాయాలు

గాంగ్‌టక్: సిక్కింలో భారీ హిమపాతం సంభవించడంతో ఏడుగురు చనిపోయారు. మరో 20 మంది వరకు గాయపడ్డారు. తూర్పు సిక్కింలోని నాథూలా పర్వత లోయ ప్రాంతంలో మంగళవారం ఉదయం ఈ దుర్ఘటన చోటుచేసు కుంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్‌కు తరలించారు. ఒక్కసారిగా హిమపాతం సంభవించడంతో దట్టమైన మంచు కింద 5 నుంచి 6 వాహనాలు, 30 మంది వరకు పర్యాటకులు చిక్కుకున్నట్లు సైనిక అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు 27 మందిని వెలికి తీశామని, వీరందరినీ సమీపంలోని ఆర్మీ వైద్య కేంద్రానికి తరలించామని తెలిపారు. అయితే వీరిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని అధికారులు వెల్లడించారు. మిగిలిన 20 మందిని మెరుగైన చికిత్స కోసం గాంగ్‌టక్ తరలించినట్లు తెలిపారు. మృతులకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు సంతాపం ప్రకటించారు.

వారం రోజుల్లో రబీ ధాన్యం కొనుగోలు

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రబీ ధాన్యం కొనుగోలు వారం రోజుల్లో ప్రారంభించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఖరీఫ్ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆదేశించారు. సోమ, మంగళవారాల్లో రెండు రోజులుగా ఉన్నతాధి కారులు, మిల్లర్లతో ధాన్యం సేకరణకు సంబంధించిన సమీక్షలు విజయవాడలో నిర్వహించారు. ఏ రైతూ ధాన్యం కొనుగోలు చేయలేదని, కనీసమద్దతు ధర లభించలేదనే ఆరోపణలు చేసే అవకాశం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి పేర్కొన్నారు. మిల్లర్లకు అవసరమైన గన్నీ బ్యాగులు సకాలంలో సరఫరా చేస్తామని, బ్యాంకు గ్యారెంటీ విషయంలోనూ వెసులుబాటు కల్పిస్తామని మిల్లర్లకు హామీ ఇచ్చారు. బియ్యం దారి మళ్లింపు, ధాన్యం సేకరణలో జోక్యం చేసుకోవడం వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని మిల్లర్లను హెచ్చరించారు. దళారులకు అవకాశం లేకుండా ఆర్‌బికెల ద్వారా ప్రయోగాత్మకంగా ప్రభుత్వం ఖరీఫ్‌లో చేపట్టిన ధాన్యం సేకరణ పద్ధతి సత్ఫలితాలి చ్చిందన్నారు. రబీలో మరింత మెరుగైన చర్యలు చేపట్టడంతో పాటు ఎక్కడా అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనరు అరుణ్‌కుమార్, సంస్థ ఎమ్‌డి వీరపాండియన్, డైరెక్టరు విజయసునీత, ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

అన్ని తరగతుల అభివృద్ధే లక్ష్యం

- సజ్జల రామకృష్ణారెడ్డి
- జగనన్నే మా భవిష్యత్ పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అన్ని తరగతుల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 'మా నమ్మకం నువ్వే జగన్... జగనన్నే మా భవిష్యత్' అని ప్రజల్లోంచి పుట్టుకొచ్చిన నినాదంతో కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో 'మా నమ్మకం నువ్వే జగన్-జగనన్నే మా భవిష్యత్' పోస్టరును మంగళవారం ఆవిష్కరించారు. మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, యేసురత్నం, ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో కలిసి సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7 నుంచి చేపట్టే కార్యక్రమంలో ఏడు లక్షల మంది కార్యకర్తలు, నాయకులు ప్రజల వద్దకు వెళ్లనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రం లోని కోటి 60 లక్షల కుటుంబాలను నేరుగా కలిసి ప్రభుత్వంలో భాగస్వాములను చేస్తామన్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు వివరిస్తామన్నారు.

ఎస్ఐని కారుతో ఢీ కొట్టిన స్మగ్లర్

ప్రజాశక్తి - దక్కిలి (తిరుపతి జిల్లా)

ఎర్రచందనం స్మగ్లింగ్ రవాణాపై తిరుపతి జిల్లా దక్కిలి మండల పోలీస్ స్టేషన్‌కు సమాచారం వచ్చిన నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున ఎస్సై నాగరాజు తన సిబ్బందితో కలిసి సంగనపల్లి రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఓ కారును ఆపేందుకు ప్రయత్నించారు. కారు నేరుగా ఎస్ఐపైకి దూసుకొచ్చింది. ఎస్ఐకి తీవ్ర గాయాలవ్వడంతో వెంకటగిరి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. నిందితులు కారును అక్కడే వదిలేసి పారిపోయారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

జైన్ కార్పొరేషన్ చైర్మన్‌గా మనోజ్ కొఠారి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జైన్ కార్పొరేషన్ చైర్మన్‌గా మనోజ్ కొఠారిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం జిఓ ఆర్‌టి నెంబరు 83ను మంగళవారం విడుదల చేసింది. పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రెండేళ్లపాటు పదవీ కాలంలో ఉంటారని జిఓలో పేర్కొంది.

IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM 1ST ADDL DIST JUDGE AT SURYAPET
OP NO. 83 OF 2019

BETWEEN:
బైరబోయిన పద్మ మరియు ఇతరులు .....పిటీషనర్లు
మరియు
1. నల్లి వెంకట్రమణ
2. జొన్న రాజబాబు
3. నేషనల్ ఇన్సూరెన్స్ కంపని లిమిటెడ్ .....రెస్పాండెంట్స్

టు,
R2: జొన్న రాజబాబు, S/o రామాంజనేయులు, R/o H.No.73-3-35 తోటవారి స్ట్రీట్, పటమట విజయవాడ, కృష్ణాజిల్లా.

పైన తెలిపిన పిటీషనరు పై గౌరవనీయకోర్టులో సెక్షను 166 యం.వి. యాక్టు 1988 మరియు రూల్స్ 455, ఆంధ్రప్రదేశ్ యం.వి. యాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్టపరిహారం గురించి కేసు వేయడమైనది.

పై కేసులో మీలోని 2వ వారికి కోర్టు ద్వారా, పోస్టుద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగివచ్చినది. పైకేసు మీ హాజరు నిమిత్తం ది. **13-04-2023 న కలదు. కావున మీరు ఆరోజున పై కోర్టుయందు స్వయంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని ఉ॥ 10.30 గం॥లకు హాజరుకాగలరు.** లేనిచో పై కేసు మీ పరోక్షంలో తీర్పుచెప్పబడును.

// కోర్టువారి అనుమతితో//
ఇట్లు
గోండ్రాల అశోక్ MA.LLB
అడ్వకేట్, సూర్యాపేట
సెల్: 9490569341

దళితులు, మైనార్టీలపై అకృత్యాలను నిరసిస్తూ

11న చలో విజయవాడ

- సిపిఐ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్ణయం
- దమనకాండపై సిఎం స్పందించరా? : కె రామకృష్ణ
- దళిత, మైనార్టీలకు రక్షణ కరువు : మధు

రౌండ్‌టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న అఖిలపక్ష పార్టీలు, దళిత, మైనార్టీ, ప్రజా సంఘాల నేతలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి ప్రభుత్వంలో దళిత, మైనార్టీలపై హత్యాకాండ కొనసాగుతోందని, ఈ అకృత్యాలను నిరసిస్తూ ఈ నెల 11వ తేదీన (ఫూలే జయంతి రోజు) చలో విజయవాడ నిర్వహించాలని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యాన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. డాక్టర్ అచ్చెన్న హత్యా ఘటనపై న్యాయపోరాటం కోసం ఈ నెల 7న కర్నూలులోనూ, 8న కడపలోనూ పర్యటించాలని, దళిత, మైనార్టీలపై దాడులకు వ్యతిరేకంగా 26 జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. రాష్ట్రంలో దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, అకృత్యాలను నిరసిస్తూ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ దాసరిభవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి అఖిలపక్ష పార్టీలు, దళిత, మైనార్టీ, ప్రజా సంఘాల నేతలు హాజరయ్యారు. సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రశ్నించకూడదన్నట్లు వ్యవహరిస్తున్నారని, యువతులపై అఘాయిత్యాలు, హత్యలు జరిగినా సిఎం జగన్ ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేశారని, ఆ తర్వాత అతడు బెయిల్‌పై వచ్చినప్పుడు ఆ పార్టీ వాళ్లే స్వాగతం పలికి సన్మానాలు చేశారని తెలిపారు. అమాయక యువతులను రేప్ చేసి చంపితే దోషులకు శిక్షలు లేవన్నారు. మాజీ ఎంపి, సిపిఎం నాయకులు పి మధు మాట్లాడుతూ.. జగన్ అధికారంలోకి వచ్చాక దళిత, మైనార్టీ, వెనుకబడిన వర్గాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పోలీస్ రాజ్యం నడుస్తోందని, నియోజకవర్గానికో సామంతరాజు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వెనుకబడిన వర్గాలకు అందాల్సిన ఫలాల్లో కోతలు పెడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించకుండా మిన్నకుండి పోయిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎప్పుడూ ఆయన తన విగ్రహం 125 అడుగులు ఎత్తు కట్టాలని కోరుకోలేదని, దళిత, వెనుకబడిన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారని గుర్తుచేశారు.

ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ.. దేశంతోపాటు రాష్ట్రంలోనూ దళిత, మైనార్టీలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. హత్యలు, అత్యాచారాల కేసుల్లో రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందని, ఇన్ని దారుణాలు జరుగుతున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. పోలీసులూ అక్రమార్కులకే కొమ్ము కాయడం బాధాకరమని, మోడీ, జగన్ అధికారంలోకి రాకూడదని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. రాష్ట్రంతోపాటు దేశంలోనూ దళితులు, మైనార్టీలు దాడులు, అత్యాచారాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీలపై జగన్ కపట ప్రేమ పోషిస్తున్నారన్నారు. మాజీ ఎంపి జి హర్షకుమార్ మాట్లాడుతూ.. వైసిపి హయాంలో దళితులపై వివక్ష పెరిగిపోయిందన్నారు. టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.. పాలకుల్లో చిత్తశుద్ధి లేకపోతే ఎన్ని చట్టాలు ఉన్నా బూడిదలో పోసినట్లేనని అన్నారు. సిఎం జగన్‌కు ఇవేమీ తెలియకుండానే జరుగుతున్నాయా? అని ప్రశ్నించారు. చలో విజయవాడకు టిడిపి సంపూర్ణ మద్దతిస్తుందని ప్రకటించారు. మాజీ ఎమ్మెల్సీ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్ స్వాగతోపన్యాసం చేశారు. ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్ షుబ్లీ, ఇండియన్ ముస్లింలీగ్ పార్టీ నాయకులు బషీర్ అహ్మద్ విసికె నాయకులు విద్యాసాగర్, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు డి హరినాథ్, ఎంసిపిఐ నాయకులు ఖాదర్‌బాషా, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ విజయవాడ నగర కార్యదర్శి ఎం రామకృష్ణ, ఆర్‌పిఐ నాయకులు పి ప్రసాద్, కాంగ్రెస్ ఎస్‌సి సెల్ విభాగం ఛైర్మన్ కొరివి వినయ్‌కుమార్, అమరావతి దళిత జెఎసి నాయకులు పి బాలకోటయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అఫ్సర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో వైసిపి నాయకుల్లో నిరాశ : ఆచంట

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి దెబ్బకు వైసిపి నాయకుల్లో నిరాశ, నిస్పృహ పెరిగాయని, మంత్రి ధర్మాన మహిళలను దూషించడం ఇందులో భాగమేనని టిడిపి అంగన్‌వాడీ విభాగం నాయకులు ఆచంట సునీత అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. డ్వాక్రా మహిళలు అన్నదానిలో తప్పేముందో మంత్రి చెప్పాలన్నారు. ఆసరా పేరుతో జగన్ 1.14 కోట్ల మంది మహిళలకు టోకరా వేశారని విమర్శించారు. వైసిపి సర్పంచ్ మొదలు, మంత్రులు, ముఖ్యమంత్రి మహిళలను అవమానించారని పేర్కొన్నారు. రాజధాని మహిళల విషయంలోనూ, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మహిళల విషయంలోనూ జగన్ కర్కశంగా వ్యవహరించారని తెలిపారు. సెప్టెంబరులో వేయాల్సిన రుణమాఫీని మార్చిలో వేశారన్నారు.

కర్నూలు వైద్య కళాశాలలో ర్యాగింగ్

- ఐదుగురు విద్యార్థుల సస్పెన్షన్ ?

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు వైద్య కళాశాలలో ర్యాగింగ్ సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ర్యాగింగ్‌కు పాల్పడిన ఎంబిబిఎస్ 2వ, 3వ సంవత్సరం చదువుతున్న ఐదుగురు సీనియర్ విద్యార్థులను వారం రోజులపాటు సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. మార్చి 31న కళాశాలలో ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థితో హేళనగా మాట్లాడారు. ఈ విషయాన్ని జూనియర్ విద్యార్థి తన తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులు కళాశాల కమిటీకి ఫిర్యాదు చేశారు. దీనిపై కళాశాల కమిటీ విచారణ చేపట్టింది. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులను వారం రోజులపాటు సస్పెండ్ చేసినట్లు సమాచారం. దీనిపై ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా ర్యాగింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులను వారి ఇళ్లకు పంపామని, విచారణ ఫలితాల ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు.

అనంతపురంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న నారా లోకేష్

కుర్చీల్లేని కార్పొరేషన్ పదవులు

- 27 ఎస్‌సి సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసింది
- యువగళం పాదయాత్రలో నారా లోకేశ్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం కుర్చీల్లేని కార్పొరేషన్ పదవులు ఇచ్చిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర 60వ రోజు మంగళవారం అనంతపురం నగరంలో సాగింది. పంగల్ రోడ్డులో ప్రారంభమైన యాత్ర విజయనగర కాలనీ, సంగమేశ్ సర్కిల్, పవర్ ఆఫీసు, బసవన్న కట్ట, సప్తగిరి సర్కిల్ మీదుగా అంబేద్కర్ బ్రిడ్జిపై నుంచి రుద్రంపేట బైపాస్ రోడ్డు, కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు, బళ్లారి బైపాస్ రోడ్డు మీదుగా రాత్రికి ఎంవైఆర్ ఫంక్షన్ హాలు వరకు సాగింది. టిడిపి నాయకులు ఆయా కుడళ్లలో పెద్ద ఎత్తున లోకేష్‌కు స్వాగతం పలికారు. ఆయా కూడళ్లలో లోకేష్ మట్లాడుతూ బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు వైసిపి ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. బిసిలకు కార్పొరేషన్ పదవులిచ్చారే కానీ వారికి కూర్చోవడానికి కుర్చీల్లేవని అన్నారు. నిధులివ్వకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి 27 సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ఈ ప్రభుత్వంలో మైనార్టీలపైన పెద్దఎత్తున దాడులు పెరిగాయని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తే వాటి పరిరక్షణకు వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రజకులకు నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ తాము తెచ్చిన నిధులతో రోడ్లు వేసి ఎమ్మెల్యే కమీషన్లు కొట్టేందుకు ఇష్టమెచ్చినట్టు మలుపులు తిప్పారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉరవకొండ నియోజకవర్గంలో

అనంతపురం నియోజకవర్గంలో పర్యటన ముగిసింది. మంగళవారం రాత్రి బస చేసిన ఎంవైఆర్ నుంచి బుధవారం పాదయాత్ర ప్రారంభం కానుంది. ఉరవకొండ నియోజకవర్గంలోని రాచానపల్లి, కూడేరు వరకు సాగనుంది.

రెవెన్యూ ఆర్జనలో లక్ష్యాలను అధిగమించిన మైనింగ్

- రాష్ట్ర చరిత్రలోనే ఎపిఎండిసి రికార్డు
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర చరిత్రలోనే ఎపిఎండిసి సరికొత్త రికార్డును నమోదు చేసిందని, జాతీయ స్థాయిలో మైనింగ్ కార్యకలాపాలతో విస్తరణ చేయనున్నట్లు భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మైనింగ్ రంగంలో ప్రగతి కోసం ప్రభుత్వం కృషికి అనుగుణంగా రెవెన్యూ లక్ష్యాలను సాధించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం గనులశాఖ, ఎపిఎండిసి అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. 2022-23 ఆర్థిక సంవత్సరం లక్ష్యం రూ.4,500 కోట్లు కాగా, లక్ష్యాన్ని అధిగమించి రెవెన్యూ ఆదాయం రూ.4,692 కోట్లు ఆర్జించిందన్నారు. ఇ-ఆక్షన్ ద్వారా మైనింగ్ రంగంలో అవకాశాలు కల్పిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 4,222 మైనింగ్ లీజుల్లో 3,142 లీజుల్లో మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయని, మిగిలిన 1,080 లీజుల్లో మైనింగ్ కోసం చర్యలు చేపట్టాలన్నారు.

నాన్-వర్కింగ్ లీజుల్లో మైనింగ్ కార్యకలాపాలకు ప్రోత్సాహం అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. సీనరేజి అవుట్‌సోర్సింగ్ ద్వారా ప్రభుత్వానికి స్థిరమైన ఆదాయం వస్తోందన్నారు. జాతీయ స్థాయిలో ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థలతో దీటుగా మధ్యప్రదేశ్‌లోని సుల్యారీలో ఎపిఎండిసి నిర్వహిస్తున్న బొగ్గు గని ద్వారా గతేడాది 1.9 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి విక్రయించామన్నారు. గతేడాది సుల్యారీ ద్వారా రూ.483.5 కోట్లు రెవెన్యూ ఆర్జించామని, 2023-24లో ఆదాయాన్ని రూ.1,624 కోట్లు పెంచుకునేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. మంగంపేట బైరటీస్ గనుల నంచి ఎపిఎండిసి చరిత్రలోనే మొట్టమొదటిసారి ఏకంగా 3 మిలియన్ టన్నుల ఖనిజాన్ని ఉత్పత్తి చేసి రూ.వెయ్యి కోట్ల రెవెన్యూ మైలురాయిని అధిగమించామన్నారు. మొత్తం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1,201 కోట్లు బైరటీస్ ద్వారా రెవెన్యూ సాధించగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,369 కోట్లు రెవెన్యూ ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ మైన్స్ గోపాలకృష్ణ ద్వివేది, డిఎంజి, ఎపిఎండిసి విజి వెంకటరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రామ్‌నారాయణన్, సలహాదారు డిఎల్‌ఆర్ ప్రసాద్, గనులశాఖ జెడి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

అద్దె బస్సుల కోసం టెండర్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ అయిన మెటల్ స్క్రాప్ ట్రేడ్ పాలసీ కార్పొరేషన్ (ఎంఎస్‌టిసి) లిమిటెడ్ సహకారంతో 140 అద్దె బస్సులకు ఎపిఎస్‌ఆర్‌టిసి టెండర్లను ఆహ్వానించింది. శ్రీకాకుళం జిల్లాకు 4 బస్సులు, పార్వతీపురం మన్యంకు 4, విజయనగరానికి 7, విశాఖపట్నంకు 21, అనకాపల్లికి 3, కాకినాడకు 18, తూర్పుగోదావరికి 5, అంబేద్కర్ కోనసీమకు 14, పశ్చిమగోదావరికి 11, ఏలూరుకు 8, కృష్ణా, ఎన్‌టిఆర్‌లకు మూడేసి, గుంటూరు, పల్నాడుకు ఒక్కొక్కటి, బాపట్ల, ప్రకాశంకు నాలుగేసి, నెల్లూరుకు 7, తిరుపతికి 5, కడపకు 3, కర్నూలుకు 5, నంద్యాలకు 6, అనంతపురానికి 1, శ్రీ సత్యసాయి జిల్లాకు 2 బస్సుల చొప్పున మొత్తం 140 బస్సులకు టెండర్లను ఆహ్వానించినట్లు ఎపిఎస్‌ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు కెఎస్ బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నాన్ ఎసి స్లీపర్ బస్సులు 11, సూపర్ లగ్జరీ 5, అల్ట్రాడీలక్స్ 7, ఎక్స్‌ప్రెస్ 30, అల్ట్రా పల్లెవెలుగు 41, పల్లెవెలుగు 25, మెట్రో ఎక్స్‌ప్రెస్ 18, సిటీ ఆర్డినరీ 3 బస్సులు కావాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఎంఎస్‌టిసి ఇ-కామర్స్ పోర్టల్ కింద ఔత్సాహికులు ఈ నెల 5 నుంచి 26వ తేదీ వరకూ టెండర్లను దాఖలు చేయవచ్చని తెలిపారు. ఆర్‌టిసి వెబ్‌సైట్ apsrtc.ap.gov.inలో టెండర్ దరఖాస్తులను పొందవచ్చని సూచించారు.

సంక్షేమ కేలండరు ఆవిష్కరణ

మొదటి పేజీ తరువాయి

కిసాన్ (మొదటి విడత), వైఎస్‌ఆర్ ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన (మొదటి విడత), వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు-షాదీ తోఫా (మొదటి త్రైమాసికం), వైఎస్‌ఆర్ మత్స్యకార భరోసా, జూన్‌లో జగనన్న విద్యాకానుక, జగనన్న అమ్మఒడి, వైఎస్‌ఆర్ లా నేస్తం (మొదటి విడత), మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి, జులై నెలలో జగనన్న విదేశీ విద్యాదీవెన (మొదటి విడత) వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం, ఎంఎస్‌ఎంఇ ప్రోత్సాహకాలు, జగనన్న తోడు (మొదటి విడత), వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జి), వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు-షాదీ తోఫా (రెండో త్రైమాసికం), ఆగస్టులో జగనన్న విద్యాదీవెన (రెండో విడత) కాపు నేస్తం, వైఎస్‌ఆర్ వాహనమిత్ర, సెప్టెంబరులో వైఎస్‌ఆర్ చేయూత, అక్టోబరులో వైఎస్‌ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ (రెండవ విడత), జగనన్న వసతి దీవెన (మొదటి విడత), నవంబరులో వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ-పంట రుణాలు, వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు-షాదీ తోఫా (మూడో త్రైమాసికం), జగనన్న విద్యాదీవెన (మూడవ విడత), డిసెంబరులో జగనన్న విదేశీ విద్యాదీవెన (రెండవ విడత), జగనన్న చేదోడు, మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి, 2024 జనవరిలో వైఎస్‌ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ (మూడవ విడత), వైఎస్‌ఆర్ ఆసరా, జగనన్న తోడు (రెండవ విడత), వైఎస్‌ఆర్ లా నేస్తం (రెండవ విడత), పెన్షన్ పెంపు నెలకు (రూ.3,000), ఫిబ్రవరిలో జగనన్న విద్యా దీవెన (నాలుగో విడత) వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు-షాదీ తోఫా (నాలుగో త్రైమాసికం), వైఎస్‌ఆర్ ఇబిసి నేస్తం, మార్చిలో జగనన్న వసతి దీవెన (రెండవ విడత) ఎంఎస్‌ఎంఇ ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు కేలండరులో పొందుపరిచారు.

అసంతృప్తులపై దృష్టి పెట్టండి

- ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులకు టచ్‌లో ఉండండి
- రీజనల్ కో-ఆర్డినేటర్లతో సిఎం వైఎస్ జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నియోజకవర్గాల పరిధిలో అసంతృప్తులపై దృష్టి పెట్టాలని, గొడవలను ఎప్పటికప్పుడు సర్దుబాటు చేస్తూ వైసిపి శ్రేణులంతా ఐక్యంగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో నిత్యం టచ్‌లో వుంటూ.. ఎలాంటి గొడవలు రాకుండా చూసుకోవాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వంపై సోమవారం జరిగిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జుల సమీక్షా సమావేశానికి కొనసాగింపుగా వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్లతో సిఎం తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ.. ఎన్నికలు మరో ఏడాది కాలమే వున్నందున పార్టీ కేడర్ నిత్యం ప్రజల మధ్య వుండేలా చూసుకోవాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంపై మరింత దృష్టిపెట్టాలని కోరారు. ఈ నెల 7 నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జయప్రదం చేసేందుకు నిరంతరం పర్యవేక్షణ వుండాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయం కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రభుత్వం తరపున వాలంటీర్లు, ప్రజల మధ్య ఉన్న గృహ సారథులు కూడా సమాంతరంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా జరిగే ప్రతి కార్యక్రమాన్నీ జయప్రదం చేసేందుకు రీజనల్ కో-ఆర్డినేటర్లు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలు జరిగితే అధికారులదే బాధ్యత

- పరీక్షల సంచాలకులు డి దేవానందరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పదో తరగతి పరీక్షల్లో ఏవైనా అక్రమాలు, అవకతవకలు జరిగితే అందుకు చీఫ్ సూపరింటెండెంటు, డిపార్టుమెంటల్ ఆఫీసరు, సి సెంటర్ కస్టోడియన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి దేవానందరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్షలు జరిగే కేంద్రాలన్నిటినీ నో మొబైల్ జోన్‌లుగా ప్రకటించామని, సిబ్బంది ఫోన్‌లను ఇంటి వద్దే ఉంచి పరీక్షల విధుల్లోకి రావాలని, లేని పక్షంలో పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ పికెటింగ్ వద్ద ఫోన్ అప్పగించాలని తెలిపారు. పరీక్షల విధుల్లో లేని ఉపాధ్యాయులు పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఉండకూడదని దేవానందరెడ్డి పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలో ప్రైవేటు వ్యక్తులు ఎవరూ ఉండకూడదని, చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షకు హాజరుకాని అభ్యర్థుల ప్రశ్నాపత్రాలను, మిగిలిన ప్రశ్నాపత్రాలను ఉదయం 10 గంటలలోగా ప్రశ్నాపత్రాల అకౌంట్ రాసి జాగ్రత్తగా సీల్ చేసి ఉంచాలన్నారు. ఒకసారి పరీక్ష కేంద్రంలోకి వచ్చిన సిబ్బంది, పరీక్ష ముగిసే వరకూ ఎటువంటి పరిస్థితుల్లోనూ బయటకు వెళ్లకూడదని, అటెండర్లు, ఇతర సహాయకులు కూడా టీ, శీతల పానీయాలు వంటి వాటి కోసం పరీక్ష సమయంలో బయటకు వెళ్లకూడదన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

IDBI BANK IDBI బ్యాంక్ లిమిటెడ్
CIN:L65190MH2004GOI148838 గవర్నర్‌పేట బ్రాంచ్, విజయవాడ

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు 2002 యొక్క సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం అమలులోని అధ్యాయం - III యొక్క సెక్షన్ 13(2) కింద నోటీసు

ఋణగ్రహీత(లు)/తనఖాదారులు/హామీదారుల లకు IDBI బ్యాంక్ లిమిటెడ్ (IDBI బ్యాంక్) వారు హౌసింగ్ లోన్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు క్రింద పేర్కొన్న ఋణగ్రహీత(లు)/తనఖాదారులు/హామీదారుల నోటీసు ఇవ్వబడింది. క్రింద పేర్కొన్న ఆస్తుల టైటిల్ డీడ్‌లను జమ చేయడం ద్వారా మరియు తనఖా పెట్టడం ద్వారా పేర్కొన్న ఆర్థిక సహాయం అంతరంగంగా పొందబడింది. రుణగ్రహీతలు బ్యాంక్‌తో చేసిన రుణ ఒప్పందం ప్రకారం పేర్కొన్న ఆర్థిక సహాయాన్ని తిరిగి చెల్లించడంలో విఫలం అయినందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) ఎప్పటికప్పుడు జారీ చేసే మార్గదర్శకాలు అనుసరించి రుణగ్రహీతల ఖాతాలు IDBI బ్యాంక్ పుస్తకాలలో మొండి బకాయిలు (NPA)గా వర్గీకరించబడ్డాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం ఋణగ్రహీత(లు)/తనఖాదారులు/హామీదారుల యొక్క సంబంధిత చిరునామాల కు "తిరుగు రసీదు తో జత చేయబడిన తపాలా" ద్వారా ఋణగ్రహీత(లు)/తనఖాదారులు/హామీదారుల IDBI బ్యాంక్ ద్వారా అవసరమైన నోటీసు జారీ చేయబడింది / అందించింది. కానీ బట్వాడా కాకుండా తిరిగి వచ్చింది / వారి యొక్క సరైన సంతకం లేని కారణంగా. పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, SARFAESI నియమాలలోని నిబంధన 3(1)కి అనుగుణంగా ఈ పబ్లిక్ నోటీసు జారీ చేయబడింది, IDBI బ్యాంక్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా మీరు ఏదైనా సురక్షిత ఆస్తులను బదిలీ చేయరాదని లేదా (మీ వ్యాపారం యొక్క సాధారణ విధానాలు కాకుండా) మీరు బదిలీ చేయకూడదని గుర్తుంచుకోండి. సురక్షితమైన ఆస్తులను తిరిగి విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలపై ఋణగ్రహీత(లు)/తనఖాదారులు/హామీదారుల గ్రహించవలసింది గా సూచించారు. ఇందు రీత్యా, ఋణగ్రహీత(లు)/తనఖాదారులు/హామీదారుల ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న దిగువ తెలిపిన మొత్తాన్ని చెల్లించవలసిందిగా మరోసారి అభ్యర్థించబడ్డారు, IDBI బ్యాంక్, సురక్షితమైన రుణదాతగా, SARFAESI చట్టంలోని IDBI బ్యాంక్ బకాయిల చెల్లింపు కోసం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర చట్టం, నిబంధనల ప్రకారం, దాని భద్రతా వడ్డీని మరియు బకాయిలు చెల్లింపు చేసుకొనుటకు అధికారం కలిగి ఉంది.

సూచన: IDBI/SARFAESI 13(2)/ZO/2022-23/711, డిమాండ్ నోటీసు తేది.24.02.2023, ఋణ సౌకర్యం ప్రయోజనం : హౌసింగ్ లోన్ ఖాతా నెం.లు, 0151675100014508, 0151675100014696.
ఎ) ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల పేర్లు : 1) మల్లిపెద్ది లలిత, 2) మల్లిపెద్ది సాంబశివరావు.
బి) లోన్ బకాయి మొత్తం : తేది.15-02-2023 నాటికి రూ.21,06,722.00/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఆరు వేల ఏడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) +తేది.16.02.2023 నుండి వర్తించు వడ్డీ ప్లస్ తదుపరి ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్స్(ఋణగ్రహీతల/తనఖాదురు/హామీదారులచే ఏమైనా చెల్లింపు జరిపియుంటే వాటిని మినహాయించుకుని)
సి) ఆస్తి షెడ్యూలు : తనఖా ఉంచిన ఆస్తులు : (ఐడిబిఐ బ్యాంక్‌కు అనుకూలంగా తేదీ 08.05.2019 నాటి డాక్యుమెంట్ నెం.2844/2019 టైటిల్ డీడ్‌ను మెమోరాండంగా రిజిష్టరు చేయబడిన శ్రీమతి మల్లిపెద్ది లలిత గారిచే తనఖా చేయబడిన మరియు యజమానిగా కలిగి ఉన్న ఆస్తి. ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా-521151, కంకిపాడు ఎస్‌ఆర్‌ఓ, ప్రొద్దటూరు గ్రామం, బొడ్డపాడు రోడ్, శివాలయం దగ్గర, ప్లాటు నెం.38 మరియు 39 (ఆర్‌ఎస్ నెం.221/3, 221/6, 221/8, 221/9, 221/10,221/12, 14, 15, 225/9, 225/10)లో సమీప డోర్ నెం.2-65/1 వద్ద ఉన్న 370.0 చ॥గ॥ల ఖాళీ స్థలం యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు: 33.0 అ॥ వెడల్పు గల రోడ్, పడమర : బి ఆదెమ్మ మరియు ఇతరులు 61.6 అ॥లు, ఉత్తరం : ప్లాటు నెం.37, 51.6 అ॥లు, దక్షిణం : పంచాయితీ రోడ్ 54.6 అ॥లు.
దానిపై ఉన్న అన్ని నిర్మాణాలు మరియు భూమికి అనుసంధానించబడిన అన్ని వస్తువులు లేదా భూమికి అనుసంధానించబడిన దేనివైనా శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి.

తేది : 01-04-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

IDBI BANK IDBI బ్యాంక్ లిమిటెడ్
డోర్ నెం.27-37-20, సాంభవ్ ఎన్‌క్లేవ్, రాజగోపాలచారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ, ఫోన్ : 0866-6670480/81/83
(CIN) : L65190MH2004GOI148838

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) రూల్ 8(1)

ఇందుమూలముగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద IDBI బ్యాంక్ లిమిటెడ్, యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 (54 యొక్క 2002) మరియు రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోపు ఆ నోటీసులో పేర్కొనబడిన **రూ.41,16,126/- (అక్షరాలా నలభై ఒక్క లక్షల పదహారు వేల నూట ఇరవై ఆరు రూపాయలు మాత్రమే)** ఆపై వర్తించు వడ్డీ మరియు ఛార్జీలతో తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీత : మెస్సర్స్ ఎఎస్ ట్రేడర్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ : శ్రీమతి కడప గుజ్జుల సుహాసిని వారికి తేది.20.10.2022 న డిమాండ్ నోటీసును జారీ చేసినారు.

ఋణగ్రహీతలు సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధనలోని నిబంధన 8 తో చదువుకోవల్సిన సదరు చట్టం 13 సబ్-సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు **తేది.30.03.2023** న దిగువ వివరించిన ఆస్తులపై **స్వాధీనత** తీసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైననూ **తేది.28.03.2023 నాటికి రూ.43,76,252/-** ఆపై వర్తించు వడ్డీ మరియు ఛార్జీలతో IDBI బ్యాంక్ లిమిటెడ్ వారి చార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తుల వివరములు

తేది.31.01.2020 నాటి డాక్యుమెంట్ నెం.472/2020 టైటిల్ డీడ్స్‌ను మెమోరాండంగా రిజిష్టరు చేయబడి శ్రీమతి కడప గుజ్జుల సుహాసిని గారిచే తనఖా చేయబడి మరియు యజమానిగా కలిగిఉన్న ఆస్తి)

షెడ్యూలు -ఎ : (అమ్మకపు దస్తావేజు నెం.4290/2019 క్రింద రిజిష్టరు కాబడిన ఆస్తి) కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న సబ్-రిజిష్టర్, పాతపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్‌ఎస్ నెం.362/4ఎ, ప్లాటు నెం.3లో ఉన్న 50.0 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి స్థలం యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : 33.0 అడుగుల వెడల్పు రోడ్ 12.5 అ॥లు, దక్షిణం : 30.0 అడుగుల వెడల్పు రోడ్ 36.0 అ॥లు, పడమర : ఈ నెంబరులో హక్కుదారు కొనుగోలు చేసిన ప్లాటు నెం.8, 12.5 అ॥లు, ఉత్తరం : ఈ నెంబరులో హక్కుదారు కొనుగోలు చేసిన ప్లాటు నెం.4, 36.0 అ॥లు.

షెడ్యూలు -బి : (అమ్మకపు దస్తావేజు నెం.4289/2019 క్రింద రిజిష్టరు కాబడిన ఆస్తి) కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న సబ్-రిజిష్టర్, పాతపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్‌ఎస్ నెం.362/4ఎ, ప్లాటు నెం.4లో ఉన్న 82.0 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి స్థలం యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : 33.0 అడుగుల వెడల్పు రోడ్ 20.5 అ॥లు, దక్షిణం : హక్కుదారునికి చెందిన ప్లాటు నెం.3, 36.0 అ॥లు, పడమర : ఇతరుల ఆస్తి 20.5 అ॥లు, ఉత్తరం : ప్లాటు నెం.5, 36.0 అ॥లు.

షెడ్యూలు -సి : (అమ్మకపు దస్తావేజు నెం.4291/2019 క్రింద రిజిష్టరు కాబడిన ఆస్తి) కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిష్టర్, పాతపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్‌ఎస్ నెం. 362/3, ప్లాటు నెం.8లో ఉన్న 80.0 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి స్థలం యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : హక్కుదారునికి చెందిన ప్లాటు నెం.3, 20.0 అ॥లు, దక్షిణం : 33.0 అడుగుల వెడల్పు రోడ్ 36.0 అ॥లు, పడమర : 33.0 అడుగుల వెడల్పు రోడ్ 20.0 అ॥లు, ఉత్తరం : ఇతరుల ఆస్తి 36.0 అ॥లు.

షెడ్యూలు -డి : (అమ్మకపు దస్తావేజు నెం.173/2017 క్రింద రిజిష్టరు కాబడిన ఆస్తి) కృష్ణా జిల్లా, కంచికచర్ల సబ్-రిజిస్ట్రార్, బత్తినపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్‌ఎస్ నెం. 134/3, ఎల్‌పి నెం.25/2016/VJA, ప్లాటు నెం.6లో ఉన్న 183.0 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి స్థలం యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : 40.0 అడుగుల వెడల్పు రోడ్ 33.0 అ॥లు, దక్షిణం : 40.0 అడుగుల వెడల్పు రోడ్ 50.0 అ॥లు, పడమర : ప్లాటు నెం.7, 33.0 అ॥లు, ఉత్తరం : ప్లాటు నెం.5, 50.0 అ॥లు.

అందలి నిర్మించిన/ఏర్పరచిన అన్ని భవనములు మరియు నిర్మాణాలతో సహా మరియు అందలి నిర్మించిన/ఏర్పరచిన వాటితో సహా.

తేది : 30.03.2023 అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ IDBI బ్యాంక్ లిమిటెడ్

మైనర్ల మధ్య ఘర్షణ

- ఒకరు మృతి

ప్రజాశక్తి - రాయదుర్గం (అనంతపురం)

రాజశేఖర్‌బాబు

ఇద్దరు మైనర్ల మధ్య జరిగిన ఘర్షణలో ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... పట్టణంలోని కళ్లిమటం ఉన్నత పాఠశాలలో శాంతినగర్‌కు చెందిన బాలకృష్ణ ఎనిమిదో తరగతి చదవుతున్నాడు. పార్వతినగర్‌కు చెందిన వడ్డె రాజశేఖర్‌బాబు (18) భవన నిర్మాణ కార్మికుడు. వీరిద్దరూ రాయదుర్గంలోని లక్ష్మీబజార్ డ్యాన్స్ స్కూల్లో శిక్షణ తీసుకుంటున్నారు. సోమవారం జరిగిన డ్యాన్స్ పోటీల్లో వీరిద్దరూ ఘర్షణ పడ్డారు. స్థానికులు కలుగజేసుకుని వారిద్దరినీ అక్కడి నుంచి పంపివేశారు. పార్వతి నగర్‌లోని చింతతోపు వద్ద మంగళవారం ఉదయం మరోసారి ఘర్షణ పడ్డారు. మాటమాటా పెరగడంతో రాజశేఖర్ తలపై కర్రతో బాలకృష్ణ బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన రాజశేఖర్‌ను స్థానికులు రాయదుర్గం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. చికిత్స పొందుతూ రాజశేఖర్ మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గిడుగును కలిసిన మందకృష్ణ మాదిగ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజును ఎమ్ఆర్‌పిస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మంగళవారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాల గురించి కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మెయ్యప్పన్, పిసిసి లీగల్ సెల్ ఛైర్మన్ వి గురునాథం పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి వసంతోత్సవం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాల్లో భాగంగా రెండవరోజైన మంగళవారం శ్రీ మలయప్పస్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా తిరుమాడ వీధులలో స్వర్ణరథంపై ఊరేగించారు. వేలాది మంది యాత్రికులు పాల్గొని, స్వర్ణ రథాన్ని లాగారు. అనంతరం స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి బోర్డు సభ్యులు మారుతి ప్రసాద్, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీలు భర్తీ చేసేదెన్నడు?

- సోము వీర్రాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసేదెన్నడు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో సుమారు 854 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. తక్షణమే ఖాళీ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అమలాపురంలో సైకో వీరంగం

- ఇద్దరు మహిళలపై కత్తితో దాడి
- ఒకరు మృతి

ప్రజాశక్తి- అమలాపురం (డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

అమలాపురంలో సైకో వీరంగం సృష్టించాడు. ఇద్దరు మహిళలపై చాకుతో దాడి చేశాడు. గొంతు కోయడంతో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరో మహిళ తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అమలాపురం పట్టణం ఎఎంజి కాలనీలోని పాత సుబ్బాలమ్మ గుడి వద్ద కమ్మిడి వెంకటరమణ కుటుంబం నివసిస్తోంది. వీరి ఇంట్లోనే మరో పోర్షన్‌లో మన్నె శ్రీదేవి (28) కుటుంబం అద్దెకు ఉంటోంది. మంగళవారం శ్రీదేవి ఇంటి పనులు చేసుకుంటోంది. వెంకటరమణ ఇంట్లో ఉంది. ఈ సమయంలో ఒక సైకో వారింటి డాబాపైకి ఎక్కాడు. మద్యం మత్తులో ఉన్న ఆ సైకో డాబా నుంచి కిందికి దిగి నేరుగా శ్రీదేవి వద్దకు వెళ్లి తన వెంట తెచ్చుకున్న చాకుతో దాడి చేశాడు. ఆమె కేకలు వేయడంతో ఇంట్లో ఉన్న వెంకటరమణ పరుగున బయటకు వచ్చి సైకోను అడ్డుకునే ప్రయత్నం చేసింది. శ్రీదేవి గొంతును చాకుతో సైకో కోసేశాడు. దీంతో, ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆ తర్వాత వెంకటరమణను వీపుపై చాకుతో పొడిచి తీవ్రంగా గాయపర్చాడు. స్థానికులు అక్కడికి చేరుకుని సైకోను పట్టుకొని స్తంభానికి కట్టి కొట్టారు. పోలీసులకు సమాచారమిచ్చారు. వెంకటరమణను అమలాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆమెను మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలందించాలని అధికారులను ఆదేశించారు. సైకో వద్ద ఉన్న గుర్తింపు కార్డుల ఆధారంగా నెల్లూరు వాసిగా నిర్ధారణ అయింది.

మంగళవారం ఎంబి భవన్‌లో తమ్మినేని వీరభద్రం, ఇతర నాయకులతో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

సిపిఎం తెరచాటు రాజకీయాలు చేయదు

- నిరుద్యోగుల వ్యతిరేక బిజెపితో వేదిక పంచుకోం
- షర్మిలకు తేల్చి చెప్పిన తమ్మినేని

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సిపిఎం తెరచాటు రాజకీయాలు చేయబోదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. నిరుద్యోగులను కాపాడేందుకోసం ఏర్పాటు చేయదలిచిన టి-సేవ్ ఫోరంలో భాగస్వామ్యం కావాలని కోరేందుకు మంగళవారం హైదరాబాద్‌లోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో తమ్మినేనితో వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య పలు అంశాలు చర్చకొచ్చాయి. ఆ తర్వాత విలేకర్ల సమావేశంలో షర్మిల మాట్లాడుతూ తమ్మినేని తమ పార్టీని బిజెపికి బి టీమ్ అంటూ విమర్శించారని తెలిపారు. అయితే మేం ఎవరికీ బి టీమ్ కాదని, కమ్యూనిస్టులే మునుగోడు ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు బి టీమ్‌గా వ్యవహరించారని విమర్శించారు. ఈ నేపథ్యంలో షర్మిల మాట్లాడిన తీరుపై తమ్మినేని అభ్యంతరం వ్యక్తం చేశారు. సోదరి షర్మిలను మర్యాదతో కార్యాలయానికి ఆహ్వానించామని చెప్పారు. ఆమె మర్యాదను నిలబెట్టుకోలేదని తెలిపారు. వారికి బి టీమ్.. వీరికి బి టీమ్ అంటూ కమ్యూనిస్టులను విమర్శించే సాహసం చేయడం సరికాదన్నారు. మునుగోడు ఎన్నికల్లో తమ వైఖరి చాటుమాటుది కాదని స్పష్టం చేశారు. నిరుద్యోగ వ్యతిరేక బిజెపితో కలిసి పనిచేయటానికి తమ విధానం అంగీకరించబోదన్నారు. అన్ని పార్టీలకు రాజకీయ వైఖరులు ఉంటాయని గుర్తుచేశారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరం మాట్లాడాల్సిందేనన్నారు. అయితే బిజెపి ఉంటే తాము ఆ వేదికలో భాగస్వామ్యం కాలేమని తెలిపారు. ఫోరం పేరు, దానికి బాధ్యులను ముందే నిర్ణయించుకుని చెప్పడం మర్యాద కాదని హితవు పలికారు. వైఎస్ షర్మిల తమ దృష్టికి తీసుకొచ్చిన అంశాలను పార్టీలో చర్చిస్తామని తమ్మినేని ఈ సందర్భంగా వివరించారు. మీడియా సమావేశంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, టి జ్యోతి, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

శ్రీకోదండరాముని బ్రహ్మోత్సవాల్లో భాగంగా విద్యుత్ దీపాలతో, చలువ పందిళ్లతో ఒంటిమిట్ట కళ్యాణశోభను సంతరించుకుంది. ఏకశిలా నగరిలో బుధవారం రాత్రి నిర్వహించనున్న సీతారాముల కల్యాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. జగదభిరాముని ఆలయంలోని దత్తమండపం, ధ్వజస్తంభం, కల్యాణవేదిక విద్యుత్ కాంతులతో కల్యాణశోభను సంతరించుకుంది. చలువపందిళ్లతో కళకళ లాడుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచి జగదబిరాముని కల్యాణాన్ని తిలకించడానికి యాత్రికులు, సేవకులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. పలువురు మంత్రులు, విఐపిలు రానున్న నేపథ్యంలో సుమారు రెండు వేల మంది పోలీసులు అడుగడుగునా మోహరించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

మోహినీ రూపంలో శ్రీరాముడు

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం మోహినీ అలంకారంలో శ్రీరాముడు దర్శనమిచ్చారు. ఉదయం ఎనిమిది గంటల నుండి కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, మాన్యుస్క్రిప్ట్ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఎఇఒ గోపాలరావు, సూపరింటెండెంట్లు పి వెంకటేశయ్య, ఆర్‌సి సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌కు కాలినొప్పి
నేడు ఒంటిమిట్ట పర్యటన రద్దు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కాలినొప్పి రావడంతో డాక్టర్ల సూచనల మేరకు బుధవారం ఒంటిమిట్ట పర్యటన రద్దయ్యినట్లు సిఎంఒ వర్గాలు తెలిపాయి. మంగళవారం ఉదయం ఎక్స్‌ర్‌సైజ్ చేస్తున్న సమయంలో కాలు బెణికింది. సాయంత్రానికి నొప్పి పెరిగిందని. గతంలో ఇలానే కాలికి గాయమై చాలా రోజులు ఇబ్బంది పడ్డారని, తాజాగా కాలి నొప్పి వచ్చిందని సిఎంఒ పేర్కొంది.

ఆదాయార్జనలో వాల్తేరు రైల్వే రికార్డు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

మాట్లాడుతున్న డిఆర్ఎం అనుప్ సత్పతి

వాల్తేరు రైల్వే డివిజన్ గడిచిన ఆర్థిక సంవత్సరంలో రికార్డ్ స్థాయి వృద్ధి సాధించిందని ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డిఆర్ఎం అనూప్ సత్పతి తెలిపారు. విశాఖలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది వాల్తేర్ డివిజన్ ఎన్నడూ లేని విధంగా 9.36 శాతం వృద్ధితో రూ.9294.60 కోట్లు నికర ఆదాయాన్ని ఆర్జించిందన్నారు. అందులో సరుకు రవాణా ద్వారా రూ.8389.48 కోట్లు, ప్రయాణికుల రవాణా ద్వారా రూ.714.81 కోట్లు, టికెట్ చెకింగ్ ద్వారా రూ.29.45 కోట్లు, క్యాటరింగ్ ద్వారా రూ.7.06 కోట్లు సాధించినట్టు వెల్లడించారు. డివిజన్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నౌపడ, శ్రీకాకుళం రైల్వే స్టేషన్లలో రెండు స్టైన్‌లెస్ స్టీల్ ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించామని, 2022- 23కిగాను 400 ప్రత్యేక రైళ్లు వేశామని తెలిపారు. 19 జతల ట్రైన్లకు ఆధునిక ఎల్‌హెచ్‌బి బోగీలు అమర్చామన్నారు. విశాఖపట్నం, విజయనగరం, రాయగడ రైల్వే స్టేషన్లలో లిఫ్టులు ఏర్పాటు చేశామని, మరొక ఎనిమిది రైల్వేస్టేషన్లలో 12 లిఫ్టులు నిర్మాణ చివరి దశలో ఉన్నాయని తెలిపారు. 28 లెవెల్ క్రాసింగ్‌లు, లిమిటెడ్ హై సబ్ వేలు నిర్మించామన్నారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన వందే భారత్ రైలును ఈ ఏడాది జనవరి 15 నుంచి విశాఖపట్నం - సికింద్రాబాద్ మధ్య నడుపుతున్నామని తెలిపారు. ప్రయాణికుల్లో, ప్రజల్లో రైల్వే శాఖపై నమ్మకాన్ని పెంపొందించేందుకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలను వివరించారు.

మద్య నిషేధం అమలు చేసే దమ్ముందా ? : టిడిపి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్రంలో మద్యపానాన్ని నిషేధించే దమ్ము వైసిపికి ఉందా అని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షులు వంగలపూడి అనిత సవాలు విసిరారు. విశాఖ నగరంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంకల్ప యాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మద్యాన్ని తరమి కొడతామని చెప్పి అధికారం చేపట్టాక ఆ మాటను విస్మరించారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర మంతటా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. కల్తీ మద్యంతో మహిళల తాళిబొట్లు తెగుతున్నాయని, వారి బతుకులతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటోందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో మహిళలు జగన్మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

వచ్చే ఎన్నికల్లో జగన్ ఇంటికి వెళ్లడం ఖాయం : బుద్ధా వెంకన్న

వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఇంటికి పంపించడం ఖాయమని టిడిపి జోన్ - 1 ఇన్‌ఛార్జి బుద్ధా వెంకన్న అన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డికి ప్రస్తుతం చంద్రబాబు భయం పట్టుకుందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో ఏ ఎమ్మెల్యేనూ వదులుకోనని చెప్పే పరిస్థితి ఆయనకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన అమలవుతోందని విమర్శించారు. వైసిపి టైటానిక్ షిప్ లాంటిదని, 2024లో అది మునిగి పోవడం ఖాయమని అన్నారు. పులివెందులలోనే వైసిపి ఓడిపోనుందని జోస్యం చెప్పారు. వల్లభనేని వంశీ పార్టీ మారతారని ప్రచారం చేయించుకుంటున్నారని, అసలు కొడాలి నాని, వంశీలను ఏ పార్టీ చేర్చుకోదని, వారి రాజకీయ భవిష్యత్తు వైసిపితోనే అంతం కాబోతుందని అన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకులపై
సస్పెన్షన్ ఎత్తేయాలని ఆందోళన

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి)

.భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్లో నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నేతలు

అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ నాయకులపై సస్పెన్షన్ ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్లో విద్యార్థులు మంగళవారం ఆందోళనకు దిగారు. విద్యార్థులను సస్పెండ్ చేస్తూ ఆ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఇచ్చిన సస్పెన్షన్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.వాసు, డి.పెద్దిరాజు మాట్లాడుతూ.. అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ సమస్యలకు నిలయంగా మారిందన్నారు. ఇటీవల విడుదలైన ఆఖరి సంవత్సరం విద్యార్థుల పరీక్ష ఫలితాల్లో అవకతవకలపై వర్సిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినర్ హనుమాన్ కెనడి పాత్రను తప్పుబడుతూ యూనిట్ కమిటీ విసికి ఇచ్చిన వినతిని యూనివర్సిటీ గోడలకు అంటించినందుకు ఐదుగురు ఎస్ఎఫ్ఐ నాయకులను హాస్టల్ నుండి సస్పెండ్ చేయడం దారుణమన్నారు. కంట్రోల్ ఆఫ్ ఎగ్జామ్, డీన్ జి.రామిరెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిన విసి ఎవస్ కోర్నీకి ఫిర్యాదు చేసిన వారిపై చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని పేర్కొన్నారు. యూనివర్సిటీలో ప్రజాస్వామ్యాన్ని తుంగలోకి తొక్కుతున్నారని విమర్శించారు. సమస్యలపై మాట్లాడే స్వేచ్ఛను అధికారులు హరిస్తున్నరని మండిపడ్డారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి టి.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వి.భానుప్రకాష్, నాయకులు ఎస్.లక్ష్మణ్, పి.మోహినిలక్ష్మీ, గణేష్, శ్రీను, శివమణి, హర్ష, పవన్ పాల్గొన్నారు.

గెజిట్ అమలుచేయాల్సిందే..

ప్రజాశక్తి-అమరావతి

పశువుల అక్రమ రవాణాను అడ్డుకునే గెజిట్‌ను అధికారులు విధిగా అమలు చేయాల్సిందేనని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కింది స్థాయి అధికారులతో ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహించి గెజిట్ అమలుకు చర్యలు తీసుకోవాలంది.

హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిక జారీ చేసింది. ఈ వ్యవహారంపై కౌంటర్లు దాఖలు చేయాలని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్, డిజిపికి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ మంగళవారం నోటీసులు జారీ చేశారు. గెజిట్ అమలు చేయడం లేదని విజయవాడకు చెందిన తోట సురేష్‌బాబు వేసిన పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది.

SRIKAKULAM MUNICIPAL CORPORATION

Manufacture, Supply, Delivery, Installation, Testing and Commissioning of Liquefied Petroleum Gas (LPG) based Scientific Crematorium furnace in Srikakulam Municipal Corporation (Tender ID: 605814)

Download Start Date & time	03-04-2023 04:00 PM
Download end Date & time	17-04-2023 04:30 PM
Bid Submission closing Date & time	17-04-2023 04:31 PM

visit : www.tender.apeprocurement.gov.in
Contact No: 9849906968
Sd/- Commissioner.,
Srikakulam Municipal corporation

ఫారం-B
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ (లిక్విడేషన్ ప్రోసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 12 క్రింద)
M/s.ఎతినిక్ స్పైసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్స్‌కి గమనిక

వ.నెం.	వివరములు	వివరములు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	M/s. ఎతినిక్ స్పైసెస్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ కంపెనీ నమోదు తేది	23-03-2005
3.	కార్పొరేట్ డెటార్ నమోదు కాబడిన / రిజిస్టర్ కాబడిన అథారిటీ	ఆర్ఓసి-విజయవాడ
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబరు / లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెంబరు	U45200AP2005PTC045698
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ ఆఫీస్ (ఏదేని) చిరునామా :	6-23-6/బి, జయ టవర్స్, 5/4, అరండల్‌పేట, గుంటూరు, ఎపి-522002, ఇండియా.
6.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు తేది	26-03-2023
7.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి లిక్విడేషన్ ప్రారంభ తేది	27-03-2023 (NCLT ఆర్డర్ తేది) (ఆర్డర్ యొక్క ధృవీకరించబడిన కాపీ 03-04-2023 తేదీన లిక్విడేటర్ ద్వారా స్వీకరించబడినది)
8.	ఐబిబిఐతో రిజిస్టర్డ్ అయి లిక్విడేటర్ గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కాశి శ్రీనివాస్ IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
9.	ఐబిబిఐతో నమోదైన ప్రకారం లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	1-2-37/4B, ఫ్లాట్ నెం-4బి, జైన్స్ భవానీ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.3, కాకతీయనగర్, హబ్సీగూడ, హైదరాబాద్-500007. E-Mail: Srinivaskashyap111080@gmail.com
10.	లిక్విడేటర్ తో సంప్రదించుటకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, హైదరాబాద్-500033. తెలంగాణ. E-Mail: cirp.ethnicspices@gmail.com
11.	క్లెయిమ్‌లు దాఖలు కొరకు చివరి తేది	02-05-2023 (NCLT ఆర్డర్ తేదీ 03-04-2023 నుండి 30 రోజులు)

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్, IBC, 2016 యొక్క సెక్షన్ 33 క్రింద **27-03-2023**న M/s. **ఎతినిక్ స్పైసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారని ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఇది లిక్విడేటర్ ద్వారా **03-04-2023**న స్వీకరించబడింది. ఎంట్రీ నెం.10 వద్ద తెలిపిన చిరునామా వద్ద లిక్విడేటర్‌కు **02-05-2023**న లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయవల్సిందిగా M/s. **ఎతినిక్ స్పైసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క స్టేక్‌హోల్డర్స్‌ను ఇందుమూలంగా కోరడమైనది. ఆర్థిక రుణదాతలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువుతో సహా తమ క్లెయిమ్‌లు దాఖలు చేయాలి. ఇతర రుణదాతలు అందరూ స్వయంగా, తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రుజువుతో సహా క్లెయిమ్‌లు దాఖలు చేయవచ్చును. **తప్పుదోవ పట్టించే లేదా తప్పుడు రుజువులతో క్లెయిమ్‌లు సమర్పించినచో జరిమానాలు విధించబడును.** లిక్విడేషన్ ప్రక్రియలో ఒక వాటాదారు తన క్లెయిమ్‌లను సమర్పించని పక్షంలో, కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌లో అటువంటి వాటాదారు సమర్పించిన కెయిమ్‌లు ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 సెక్షన్ 38 క్రింద సమర్పించబడినట్లు పరిగణించబడుతుంది. **క్లెయిమ్ ఫామ్స్‌ను లిక్విడేషన్ ప్రోసెస్ ఫారమ్‌ల** డౌన్‌లోడ్ విభాగం నుండి **https://ibbi.gov.in/home/downloads** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

తేది : 04-04-2023
ప్రదేశం : హైదరాబాద్
కాశి శ్రీనివాస్
Regd. No: IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
M/s. ఎతినిక్ స్పైసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు లిక్విడేటర్

ఫారం-B
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ (లిక్విడేషన్ ప్రోసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 12 క్రింద)
M/s.ఎతినిక్ ఆగ్రోస్ లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్స్‌కి గమనిక

వ.నెం.	వివరములు	వివరములు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	M/s. ఎతినిక్ ఆగ్రోస్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ కంపెనీ నమోదు తేది	29-09-2006
3.	కార్పొరేట్ డెటార్ నమోదు కాబడిన / రిజిస్టర్ కాబడిన అథారిటీ	ఆర్ఓసి-విజయవాడ
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబరు / లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెంబరు	U17111AP2006PLC051297
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ ఆఫీస్ (ఏదేని) చిరునామా :	డి.నెం.6-23-6/సి, జయ టవర్స్, 5వ లైను, 4వ క్రాస్ రోడ్డు, అరండల్‌పేట, గుంటూరు, ఎపి-522002, ఇండియా.
6.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు తేది	26-03-2023
7.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి లిక్విడేషన్ ప్రారంభ తేది	27-03-2023 (NCLT ఆర్డర్ తేది) (ఆర్డర్ యొక్క ధృవీకరించబడిన కాపీ 03-04-2023 తేదీన లిక్విడేటర్ ద్వారా స్వీకరించబడినది)
8.	ఐబిబిఐతో రిజిస్టర్డ్ అయి లిక్విడేటర్ గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కాశి శ్రీనివాస్ IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
9.	ఐబిబిఐతో నమోదైన ప్రకారం లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	1-2-37/4B, ఫ్లాట్ నెం-4బి, జైన్స్ భవానీ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.3, కాకతీయనగర్, హబ్సీగూడ, హైదరాబాద్-500007. E-Mail: Srinivaskashyap111080@gmail.com
10.	లిక్విడేటర్ తో సంప్రదించుటకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, హైదరాబాద్-500033. తెలంగాణ. E-Mail: cirp.ethnicagros@gmail.com
11.	క్లెయిమ్‌లు దాఖలు కొరకు చివరి తేది	02-05-2023 (NCLT ఆర్డర్ తేదీ 03-04-2023 నుండి 30 రోజులు)

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్, IBC, 2016 యొక్క సెక్షన్ 33 క్రింద **27-03-2023**న M/s. **ఎతినిక్ ఆగ్రోస్ లిమిటెడ్** యొక్క లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారని ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఇది లిక్విడేటర్ ద్వారా **03-04-2023**న స్వీకరించబడింది. ఎంట్రీ నెం.10 వద్ద తెలిపిన చిరునామా వద్ద లిక్విడేటర్‌కు **02-05-2023**న లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయవల్సిందిగా M/s. **ఎతినిక్ ఆగ్రోస్ లిమిటెడ్** యొక్క స్టేక్‌హోల్డర్స్‌ను ఇందుమూలంగా కోరడమైనది. ఆర్థిక రుణదాతలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువుతో సహా తమ క్లెయిమ్‌లు దాఖలు చేయాలి. ఇతర రుణదాతలు అందరూ స్వయంగా, తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రుజువుతో సహా క్లెయిమ్‌లు దాఖలు చేయవచ్చును. **తప్పుదోవ పట్టించే లేదా తప్పుడు రుజువులతో క్లెయిమ్‌లు సమర్పించినచో జరిమానాలు విధించబడును.** లిక్విడేషన్ ప్రక్రియలో ఒక వాటాదారు తన క్లెయిమ్‌లను సమర్పించని పక్షంలో, కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌లో అటువంటి వాటాదారు సమర్పించిన కెయిమ్‌లు ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 సెక్షన్ 38 క్రింద సమర్పించబడినట్లు పరిగణించబడుతుంది. **క్లెయిమ్ ఫామ్స్‌ను లిక్విడేషన్ ప్రోసెస్ ఫారమ్‌ల** డౌన్‌లోడ్ విభాగం నుండి **https://ibbi.gov.in/home/downloads** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

తేది : 04-04-2023
ప్రదేశం : హైదరాబాద్
కాశి శ్రీనివాస్
Regd. No: IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
M/s. ఎతినిక్ ఆగ్రోస్ లిమిటెడ్ కొరకు లిక్విడేటర్

ఫారం-B
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ (లిక్విడేషన్ ప్రోసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 12 క్రింద)
M/s.ఎతినిక్ టుబాకో (ఇండియా) లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్స్‌కి గమనిక

వ.నెం.	వివరములు	వివరములు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	M/s. ఎతినిక్ టుబాకో (ఇండియా) లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ కంపెనీ నమోదు తేది	23-12-2005
3.	కార్పొరేట్ డెటార్ నమోదు కాబడిన / రిజిస్టర్ కాబడిన అథారిటీ	ఆర్ఓసి-విజయవాడ
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబరు / లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెంబరు	U16001AP2005PLC048552
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ ఆఫీస్ (ఏదేని) చిరునామా :	డి.నెం.6-23-6/సి, జయ టవర్స్, 5వ లైను, 4వ క్రాస్ రోడ్డు, అరండల్‌పేట, గుంటూరు, ఎపి-522002, ఇండియా.
6.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు తేది	26-03-2023
7.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి లిక్విడేషన్ ప్రారంభ తేది	27-03-2023 (NCLT ఆర్డర్ తేది) (ఆర్డర్ యొక్క ధృవీకరించబడిన కాపీ 03-04-2023 తేదీన లిక్విడేటర్ ద్వారా స్వీకరించబడినది)
8.	ఐబిబిఐతో రిజిస్టర్డ్ అయి లిక్విడేటర్ గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కాశి శ్రీనివాస్ IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
9.	ఐబిబిఐతో నమోదైన ప్రకారం లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	1-2-37/4B, ఫ్లాట్ నెం-4బి, జైన్స్ భవానీ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.3, కాకతీయనగర్, హబ్సీగూడ, హైదరాబాద్-500007. E-Mail: Srinivaskashyap111080@gmail.com
10.	లిక్విడేటర్ తో సంప్రదించుటకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, హైదరాబాద్-500033. తెలంగాణ. E-Mail: cirp.ethnictobacco@gmail.com
11.	క్లెయిమ్‌లు దాఖలు కొరకు చివరి తేది	02-05-2023 (NCLT ఆర్డర్ తేదీ 03-04-2023 నుండి 30 రోజులు)

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్, IBC, 2016 యొక్క సెక్షన్ 33 క్రింద **27-03-2023**న M/s. **ఎతినిక్ టుబాకో (ఇండియా) లిమిటెడ్** యొక్క లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారని ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఇది లిక్విడేటర్ ద్వారా **03-04-2023**న స్వీకరించబడింది. ఎంట్రీ నెం.10 వద్ద తెలిపిన చిరునామా వద్ద లిక్విడేటర్‌కు **02-05-2023**న లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయవల్సిందిగా M/s. **ఎతినిక్ టుబాకో (ఇండియా) లిమిటెడ్** యొక్క స్టేక్‌హోల్డర్స్‌ను ఇందుమూలంగా కోరడమైనది. ఆర్థిక రుణదాతలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువుతో సహా తమ క్లెయిమ్‌లు దాఖలు చేయాలి. ఇతర రుణదాతలు అందరూ స్వయంగా, తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రుజువుతో సహా క్లెయిమ్‌లు దాఖలు చేయవచ్చును. **తప్పుదోవ పట్టించే లేదా తప్పుడు రుజువులతో క్లెయిమ్‌లు సమర్పించినచో జరిమానాలు విధించబడును.** లిక్విడేషన్ ప్రక్రియలో ఒక వాటాదారు తన క్లెయిమ్‌లను సమర్పించని పక్షంలో, కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌లో అటువంటి వాటాదారు సమర్పించిన కెయిమ్‌లు ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 సెక్షన్ 38 క్రింద సమర్పించబడినట్లు పరిగణించబడుతుంది. **క్లెయిమ్ ఫామ్స్‌ను లిక్విడేషన్ ప్రోసెస్ ఫారమ్‌ల** డౌన్‌లోడ్ విభాగం నుండి **https://ibbi.gov.in/home/downloads** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

తేది : 04-04-2023
ప్రదేశం : హైదరాబాద్
కాశి శ్రీనివాస్
Regd. No: IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
M/s. ఎతినిక్ టుబాకో (ఇండియా) లిమిటెడ్ కొరకు లిక్విడేటర్

విదేశీ అప్పులపై అదాని దృష్టి

న్యూఢిల్లీ : విదేశీ రుణాల కోసం అదాని గ్రూపు ప్రయత్నాలు చేస్తోందని సమాచారం. ఇందుకోసం అదానీకనెక్స్ జాయింట్ వెంచర్ రుణం కోసం పలు విదేశీ బ్యాంకులతో చర్చలు జరిపిందని రిపోర్టులు వస్తున్నాయి. అదాని గ్రూపు తీవ్ర ఆర్థిక అవకతవకలు, ఎకౌంట్స్ మోసాలు, కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకుంటుందన్న హిండెన్‌బర్గ్ రిపోర్ట్ తర్వాత అదాని కంపెనీ తొలి సారి అప్పుల కోసం చేస్తున్న ప్రయత్నమిది. డేటా సెంటర్ ప్రొవైడర్ ఎడ్జ్‌కనెక్స్‌తో కలిసి ఏర్పాటు చేసిన జాయింట్ వెంచర్ సంస్థ విదేశీ రుణాలను సమకూర్చుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. 220 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.1,800 కోట్లు) రుణం కోసం పలు బ్యాంక్‌లతో చర్చలు జరుపుతోందని ఈ అంశంతో సంబంధం కలిగిన ఇద్దరు ఉద్యోగులు పేర్కొన్నట్లు తెలిపింది.

ఎన్ఇఎస్ఎల్‌తో ఐడిబిఐ బ్యాంక్ భాగస్వామ్యం

న్యూఢిల్లీ : నేషనల్ ఇ-గవర్నెన్స్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ఇఎస్ఎల్)తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఐడిబిఐ బ్యాంక్ తెలిపింది. ఈ ఒప్పందంలో భాగంగా ఇ-బ్యాంక్ గ్యారెంటీ (ఇ-బిజి) సౌకర్యాన్ని ప్రారంభించినట్లు తెలిపింది. "మా వినియోగదారులకు డిజిటల్ ఆఫర్‌ల ద్వారా సురక్షితమైన, వేగవంతమైన బ్యాంకింగ్ సేవలను అందించాలని కోరుకుకుంటున్నాము. ప్రధాన డిజిటల్ కార్యక్రమాలను జారీ చేసేందుకు బ్యాంకు ప్రతిసారీ ముందంజలోనే ఉంటూ వస్తోంది. ఇ-స్టాంపింగ్, ఇ-సిగ్నేచర్ ద్వారా బ్యాంకు గ్యారెంటీ ప్రక్రియ డిజిటలైజేషన్ చివరి మైలు సవాళ్లను పరిష్కరించిన ఇ-బిజి సౌకర్యం కోసం ఎన్ఇఎస్ఎల్‌తో చేతులు కలపడం సంతోషంగా ఉంది." అని ఐడిబిఐ బ్యాంక్ ఎండి, సిఇఒ రాకేష్ శర్మ పేర్కొన్నారు.

ఒకే చైనా విధానానికి కట్టుబడి వుండాలి

అమెరికా కవ్వింపు చర్యలకు చైనా ఖండన

బీజింగ్ : సెంట్రల్ అమెరికన్ దేశాలైన గ్వాటెమాలా, బెలిజెలకు తమ దేశం మీదుగా వెళ్ళేందుకు తైవాన్ నేత త్సాయి ఇంగ్ వెన్‌ను అమెరికా ప్రభుత్వం అనుమతించడం రెచ్చగొట్టే చర్య అని చైనా వ్యాఖ్యానించింది. తైవాన్ నేతతో లాస్‌ఏంజెల్స్‌లో అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ సమావేశం కావడం కచ్చితంగా రెచ్చగొట్టే చర్యేనని చైనా వ్యాఖ్యానించింది. ఆసియా దేశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించడమే లక్ష్యంగా పనిచేస్తున్న బైడెన్ ప్రభుత్వం ఒకే చైనా విధానాన్ని తుడిచిపెట్టాలని చూస్తోందని విమర్శించింది. చైనాకు వ్యతిరేకంగా పనిచేసిన ట్రంప్ ప్రభుత్వానికి కొనసాగింపుగానే బైడెన్ ప్రభుత్వం కూడా పని చేస్తోందని పేర్కొంది. తైవాన్ వేర్పాటువాదాన్ని అమెరికా ప్రోత్సహించడం చాలా ప్రమాదకరమైన చర్య అని చైనా పేర్కొంది. ఒకే చైనా విధానానికి, షాంఘై ప్రకటనకు అమెరికా కట్టుబడాలని చైనా కోరింది.

సమతా ఎక్స్‌ప్రెస్‌పై ఆకతాయిల దాడి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

న్యూఢిల్లీ నుంచి విశాఖపట్నం వెళ్లే సమతా ఎక్స్‌ప్రెస్‌పై కొందరు ఆకతాయిలు రాళ్లతో దాడి చేశారు. మంగళవారం రాయగడ సమీపంలోని తెరుబలి స్టేషన్‌లో రైలు ఆగి బయలుదేరే సమయంలో ముగ్గురు కుర్రాళ్లు ప్లాట్ ఫామ్‌పైకి బండితో వచ్చి ఎసి కోచ్‌పై రాళ్లు విసిరారు. దీంతో బి3 కోచ్‌లోని అద్దాలు పగిలిపోయాయి.

ఫారం-B
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ (లిక్విడేషన్ ప్రోసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 12 క్రింద)
M/s. IND TOB ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్స్‌కి గమనిక

వ.నెం.	వివరములు	వివరములు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	M/s. IND TOB ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ కంపెనీ నమోదు తేది	15-10-2009
3.	కార్పొరేట్ డెటార్ నమోదు కాబడిన / రిజిస్టర్ కాబడిన అథారిటీ	ఆర్ఓసి-విజయవాడ
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబరు / లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెంబరు	U16000AP2009PTC065504
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ ఆఫీస్ (ఏదేని) చిరునామా :	డోర్ నెం.6-5-15, 5వ లైను, 4వ క్రాస్ రోడ్డు, అరండల్‌పేట, గుంటూరు, ఎపి-522002, ఇండియా.
6.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు తేది	26-03-2023
7.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి లిక్విడేషన్ ప్రారంభ తేది	27-03-2023 (NCLT ఆర్డర్ తేది) (ఆర్డర్ యొక్క ధృవీకరించబడిన కాపీ 03-04-2023 తేదీన లిక్విడేటర్ ద్వారా స్వీకరించబడినది)
8.	ఐబిబిఐతో రిజిస్టర్డ్ అయి లిక్విడేటర్ గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కాశి శ్రీనివాస్ IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
9.	ఐబిబిఐతో నమోదైన ప్రకారం లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	1-2-37/4B, ఫ్లాట్ నెం-4బి, జైన్స్ భవానీ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.3, కాకతీయనగర్, హబ్సీగూడ, హైదరాబాద్-500007. E-Mail: Srinivaskashyap111080@gmail.com
10.	లిక్విడేటర్ తో సంప్రదించుటకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, హైదరాబాద్-500033. తెలంగాణ. E-Mail: cirp.indtob@gmail.com
11.	క్లెయిమ్‌లు దాఖలు కొరకు చివరి తేది	02-05-2023 (NCLT ఆర్డర్ తేదీ 03-04-2023 నుండి 30 రోజులు)

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్, IBC, 2016 యొక్క సెక్షన్ 33 క్రింద **27-03-2023**న **M/s. IND TOB ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారని ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఇది లిక్విడేటర్ ద్వారా **03-04-2023**న స్వీకరించబడింది. ఎంట్రీ నెం.10 వద్ద తెలిపిన చిరునామా వద్ద లిక్విడేటర్‌కు **02-05-2023**న లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయవల్సిందిగా **M/s. IND TOB ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క స్టేక్‌హోల్డర్స్‌ను ఇందుమూలంగా కోరడమైనది. ఆర్థిక రుణదాతలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువుతో సహా తమ క్లెయిమ్‌లు దాఖలు చేయాలి. ఇతర రుణదాతలు అందరూ స్వయంగా, తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రుజువుతో సహా క్లెయిమ్‌లు దాఖలు చేయవచ్చును. **తప్పుదోవ పట్టించే లేదా తప్పుడు రుజువులతో క్లెయిమ్‌లు సమర్పించినచో జరిమానాలు విధించబడును.** లిక్విడేషన్ ప్రక్రియలో ఒక వాటాదారు తన క్లెయిమ్‌లను సమర్పించని పక్షంలో, కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌లో అటువంటి వాటాదారు సమర్పించిన కెయిమ్‌లు ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 సెక్షన్ 38 క్రింద సమర్పించబడినట్లు పరిగణించబడుతుంది. **క్లెయిమ్ ఫామ్స్‌ను లిక్విడేషన్ ప్రోసెస్ ఫారమ్‌ల** డౌన్‌లోడ్ విభాగం నుండి **https://ibbi.gov.in/home/downloads** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

తేది : 04-04-2023
ప్రదేశం : హైదరాబాద్
కాశి శ్రీనివాస్
Regd. No: IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
M/s. IND TOB ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు లిక్విడేటర్

సంపాదకీయం

ప్రమాద ఘంటికలు

దేశంలో రోజురోజుకూ కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండటం మరోసారి ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. ఫిబ్రవరి రెండో వారంలో వందకుపైగా కేసులు నమోదైతే, మార్చి నెలాఖరు నాటికి మూడు వేల మార్కుకు చేరుకుంది. మంగళవారం కూడా మూడు వేలకుపైగా కేసులు, తొమ్మిది మరణాలు సంభవించాయి. యాక్టివ్ కేసుల సంఖ్య 21 వేలు దాటిపోయింది. రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్, మాజీ సిఎం వసుంధర రాజె వంటి ప్రముఖులు సైతం వైరస్ బారినపడ్డారు. టెస్టుల సంఖ్య బాగా తక్కువగా ఉన్న నేపథ్యంలో కేసుల సంఖ్య అంతకన్నా మరిన్ని రెట్లు ఎక్కువగానే ఉండొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కోవిడ్ విజృంభణకు వైరస్ తరచూ మ్యుటేషన్ జరగడమే ప్రధాన కారణం. ఇప్పటివరకూ 700కుపైగా వేరియంట్లు పుట్టుకొచ్చాయి. వాటిలో ప్రస్తుతం హెచ్1ఎన్1, హెచ్3ఎన్2, డెల్టా, ఒమిక్రాన్, దాని సబ్ వేరియంట్లయిన బిఎ1, బిఎ2, ఎక్స్ఇ తదితరాలు విజృంభిస్తున్నాయి. ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య, మరణాలు మూడేళ్ల క్రితం నాటితో పోల్చితే స్వల్పమే అయినప్పటికీ... ఇదేవిధంగా పెరుగుదల నమోదైతే మరింత కష్టం. కనుక కట్టడి చేసేందుకు ప్రభుత్వాలు సమగ్ర ప్రణాళికలతో కదలాలి.

ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, కేరళలో ఉధృతి అధికంగా ఉండగా, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు తదితర చోట్ల కేసుల సంఖ్య స్థిరంగా పెరుగుతోంది. కరోనా వైరస్‌లో జన్యుపరమైన వేరియంట్లను గుర్తించడానికి 50కి పైగా ప్రయోగశాలలతో కూడిన 'ఇండియన్ సార్క్- కోవ్ - 2 జీనోమిక్స్ కన్సార్టియమ్' (ఇన్సాకాగ్) కృషి చేస్తోంది. వీలైనన్ని ఎక్కువ పాజిటివ్ నమూనాలను ఇన్సాకాగ్ ల్యాబ్‌లకు పంపి, జన్యు నిర్మాణ క్రమాన్ని విశ్లేషిస్తే కొత్త వేరియంట్లను ఎప్పటికప్పుడు కనిపెట్టి, చర్యలు తీసుకునేందుకు అవకాశముంది. గత నెలలో ప్రధాని కరోనాపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. 'టెస్టింగ్ - ట్రాకింగ్ - చికిత్స -టీకా - కోవిడ్ అప్రమత్త నిబంధనలు'... జారీ... (అప్పట్లోనే సూచనలు జారీ) చేసింది. దేశంలో ఇప్పటివరకూ 220.60 కోట్లకుపైగా డోసులు పంపిణీ జరిగినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గతంలో ఎక్కువమంది కోవిడ్ బారినపడటంతో రోగనిరోధక శక్తి ఉండటం కూడా తాజా వేరియంట్లను ఎదుర్కోవడానికి కొంత అవకాశంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. నాటి పరిస్థితులు ఒక్కసారి గుర్తు చేసుకుంటే... 'గంగ... శవ గంగ'గా మారిందన్న ఓ కవయిత్రి ఆవేదన, శ్మశానాల ముందు బారులు తీరిన మృతదేహాలు, ఒకేసారి వందలాదిగా సాగిన అంత్యక్రియలు, ఆసుపత్రుల్లో ఆక్సిజన్ పూర్తిస్థాయిలో సరఫరా కాక ఆగిన మరణాలు, ఆప్తులను, కుటుంబ పెద్దలను కోల్పోయి తల్లడిల్లిన కుటుంబాలు, చివరి చూపునకూ నోచని వైనాలు, కోవిడ్ మరణాలను సక్రమంగా నమోదు చేయలేదన్న విమర్శలు... కళ్ల ముందు కదలాడతాయి.

ఇంత జరిగినా... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరులో మార్పు వచ్చిందా అంటే రాలేదనే చెప్పాలి. ఐసియులు, పడకలు, ఆక్సిజన్ ప్లాంట్లు, సరఫరా తదితర అంశాలపై శ్రద్ధ అంతంతమాత్రంగానే ఉంది. దేశ రాజధాని ఢిల్లీలోనే ప్రతిరోజూ 400 పైగా కేసులు నమోదవుతున్నాయి. హృదయ, ఊపిరితిత్తుల జబ్బులు, క్యాన్సర్ బాధపడుతున్న వారు కోవిడ్‌ని ఎదుర్కొనేందుకు ఆసుపత్రిలో చేరవలసి ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వైరస్ వ్యాప్తి కావడానికి ప్రస్తుత వాతావరణం అనుకూలంగా ఉందంటున్నారు. మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం తదితర జాగ్రత్తలు పాటించడం ద్వారా దీనికి కొంతమేర అడ్డుకట్ట వేయవచ్చు. ప్రభుత్వాల తీరులోనూ సన్నద్ధత మరింత పెరగాలి.

కోవిడ్ బాధితులకు పూర్తిస్థాయి వైద్యం అందించేలా అన్ని ప్రభుత్వాసుపత్రులనూ సిద్ధం చేయాలి. ప్రైవేటు ఆసుపత్రుల్లో నిబంధనల ప్రకారం అడ్మిట్ చేసుకోవడం మొదలు అక్రమంగా అధిక బిల్లులు వసూలు చేయకుండా కట్టడి చేయడమూ సర్కారు బాధ్యతే! వైరస్ మరింతగా వ్యాపించకుండా ఉండేందుకు, వ్యాధి సోకినా తట్టుకునేవిధంగా జాగ్రత్తలు పాటించడం మనందరి బాధ్యత.

మహనీయుల మాట

డా॥ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

కుల అణచివేతలు, గుడ్డి ద్వేషాలు, అంధ విశ్వాసాలు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా సామాజిక సంస్కరణోద్యమాలలో జగ్జీవన్ రామ్ విశిష్టమైన స్థానాన్ని పదిలపరచుకున్నారు. అణగారిన సామాజిక వర్గాల అభ్యున్నతికి అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ పనిముట్టుగా మలుచుకున్నారు.

జననం : 5.4.1908 మరణం : 6.7.1986

విశాఖలో జి-20 : ప్రైవేట్ పెట్టుబడులే లక్ష్యం

విశ్లేషణ

డా॥ బి. గంగారావు

ఈ ఏడాది జి-20 దేశాల శిఖరాగ్ర సమావేశాలు భారత్ వేదికగా సెప్టెంబర్‌లో జరగనున్నాయి. దీనికి సన్నాహకంగా విశాఖపట్నంలో మార్చి 28 నుండి 31 వరకు "రేపటి ఆర్థిక నగరాలు-అభివృద్ధి-మౌలిక సదుపాయాల కల్పన" అనే అంశంపై రెండో వర్కింగ్ గ్రూపు సమ్మిట్ జరిగింది. దీనికి 14 సభ్యదేశాలు, 8 అతిథి దేశాలు, 10 అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకు చెందిన 57 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సమావేశాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వకుండా పూర్తిగా మహా విశాఖ నగర పాలక సంస్థ (జివిఎంసి) మీదే ఆర్థిక భారం మోపింది. జివిఎంసి బడ్జెట్ నుండి దాదాపు రూ.157 కోట్లు ఖర్చు చేయించింది. ఇందులో అత్యధిక భాగం దుబారా ఖర్చే. సగం సొమ్ము పాలక పార్టీ జేబుల్లోకి వెళ్ళిందన్న తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఎయిర్‌పోర్టు నుండి ఆర్.కె బీచ్, అక్కడ నుండి సముద్రపు తీర ప్రాంతమైన భీమిలి బీచ్ వరకు ఈ నిధులను ఖర్చు చేశారు. బాగున్న రోడ్ల మీదే తిరిగి రోడ్లు వేశారు. ఫుట్‌పాత్‌ల విద్యుత్ అలంకరణలు, పెయింటింగ్స్, గోడలకు, చెట్లకు రంగులు, ఖరీదైన మొక్కలు పెట్టడం, రోడ్ల మధ్య భాగంలో బ్యూటిఫికేషన్లు, జాతీయ రహదారికి ఇరువైపులా పేదల ఇళ్లు, మురికివాడలు, కొండవాలు ప్రాంతాలు కనిపించకుండా ఇరవై అడుగుల ఎత్తులో పట్టాలు కట్టడం వంటి వాటికి విచ్చలవిడిగా ఖర్చు చేశారు. వీధివిక్రయదారులను తరిమేశారు. పశ్చిమ దేశాల నగరాల స్థాయిలో విశాఖపట్నం అభివృద్ధి అయ్యిందని చూపించటానికి తీవ్ర ప్రయత్నం చేశారు. విశాఖలో ప్రైవేట్ పెట్టుబడులు ఏఏ ప్రాజెక్టుల్లో అమలు చేస్తున్నారో హాజరైన ప్రతినిధులకు చూపించి మెప్పు పొందటానికి తెగ ఆరాటపడ్డారు.

విశాఖపట్నంలోనే కాదు. దేశవ్యాప్తంగా 200 చోట్ల 30 అంశాల మీద జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశాలు జరుగుతున్నాయి. జి-20 దేశాల కూటమి ఏర్పడిన తరువాత ఇవి 18వ శిఖరాగ్ర సమావేశాలు. ఈసారి ఈ సమావేశాలకు భారతదేశం అధ్యక్షత వహిస్తున్నది. అధ్యక్షత వహించే దేశంలో 20 దేశాల అధినేతలు సమావేశం జరిపేముందు దీనికి సన్నాహకంగా వ్యవసాయం, వాణిజ్యం, పెట్టుబడులు, లేబర్, ఉపాధి, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, పర్యావరణం, పట్టణ మౌలిక సదుపాయాలు తదితర అనేక అంశాల మీద వర్కింగ్ గ్రూపులు సమావేశమై చర్చించి వాటి అమలుకు జి-20 శిఖరాగ్ర సమావేశాలకు ఎజెండాలు రూపొందిస్తాయి. ఇవి కూడా రెండు విధాలుగా ఉంటాయి. ప్రపంచ స్థూల ఆర్థిక సమస్యల మీద ప్రత్యేకంగా వివిధ దేశాల ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్లు, డిప్యూటీ గవర్నర్లతో వర్కింగ్ గ్రూపులు ఏర్పడి చర్చిస్తాయి. రెండో తరహా వర్కింగ్ గ్రూపులు వివిధ దేశాల ఆర్థిక, వాణిజ్య మంత్రిత్వ శాఖలలోని సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ హోదాలోని అధికారులతో ఏర్పడతాయి. ఈ రెండో తరహా వర్కింగ్ గ్రూపులు దేశాల స్థాయిలో వివిధ రంగాల్లో ప్రత్యేకంగా చేపట్టాల్సిన ఆర్థిక సంస్కరణల మీద కేంద్రీకరిస్తాయి. అమలుకు తగు నిర్ణయాలు చేస్తాయి. అలాగే శిఖరాగ్ర సమావేశాలలోనే ప్రధాన ఎజెండాలుగా దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఐఎంఎఫ్‌లో వివిధ దేశాల ఓటు విలువ, విదేశీ మారక ద్రవ్య సహాయం, పేద దేశాలకు రుణాలు, మారటోరియం, ఆర్థిక సంస్కరణలు, డబ్ల్యుటిఓ, బేసిల్ సంస్కరణల అమలు వంటివి కూడా ప్రధాన ఎజెండాలుగా చర్చించబడతాయి.

జి-20 దేశాలు నిర్వహించే వర్కింగ్ గ్రూప్ సమావేశాల నిర్ణయాలన్నింటిలోనూ ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు, డబ్ల్యుటిఓ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలే కీలక పాత్ర పోషిస్తాయి. స్థూలంగా ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూలంగా పట్టణ సంస్కరణలను అమలు చేయటమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశాలు కొనసాగాయి. పట్టణ ప్రణాళికను ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూలంగా మార్చాలనేది ముఖ్యమైనది. దీనిలో అంతర్భాగంగా ప్రస్తుత పట్టణ జోనింగ్ వ్యవస్థను కూడా మార్పు చేయాలని కోరుతున్నారు. పట్టణ మౌలిక సదుపాయాల కల్పన పూర్తిగా ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడం, పబ్లిక్-ప్రైవేట్-భాగస్వామ్యం (పిపిపి)లో మౌలిక సదుపాయాలు చేపట్టటం, పౌరసేవలకు, ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ చార్జీలు, యూజర్ చార్జీలు, సర్వీసు చార్జీలు వసూలు చేయాలని నిర్ణయిస్తున్నారు.

జి-20 దేశాల ఎజెండాల్లో పట్టణ రంగం చాలా ముఖ్యమైనది. అందుకే అర్బన్-20 పేర జి-20లో ప్రత్యేక ఫోరంను 2017లో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఈ ఫోరంకి భారతదేశం లోని అహ్మదాబాద్ నగరం చైర్ సిటీగా వ్యవహరిస్తున్నది. జులై 2023లో ప్రపంచం లోని అనేక దేశాల మేయర్లతో అర్బన్-20 సమ్మిట్ జరుగుతుంది. ఇప్పటికే పట్టణ మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వనరుల సేకరణ అంశాలపై ఈ ఏడాది జనవరిలో పూణేలో, మార్చిలో విశాఖలో జరిగిన జి-20 దేశాల వర్కింగ్ గ్రూపుల రెండు రౌండ్ల సమావేశాల్లో ఆమోదించబడ్డ సంస్కరణలు, విధానాలను అర్బన్ 20 మేయర్ సమ్మిట్‌కి కూడా సమర్పిస్తారు.

ప్రపంచవ్యాప్తంగా పట్టణ రంగంలో ప్రైవేటు పెట్టుబడులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా విధానపరమైన చర్యలు తీసుకోవాలని దీర్ఘకాలం నుండి సామ్రాజ్య వాద దేశాలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా యూరప్, ఇతర అభివృద్ధి చెందిన దేశాలలో సైతం పట్టణ రంగంలో మౌలిక సదుపాయాల కల్పన, పౌర సేవలు ప్రభుత్వ పెట్టుబడులతో విస్తృత స్థాయిలో కొనసాగుతున్నాయి. సోవియట్ యూనియన్ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇది చోటు చేసుకుంది.

అంతేగాక ప్రపంచ జనాభాలో సగభాగం పట్టణ జనాభాయే. మరో 20 ఏళ్లలో మూడింట రెండొంతుల జనాభా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని అంచనా. అలాగే ఆయా దేశాల స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో పట్టణ ఆర్థిక వ్యవస్థలు చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ మౌలిక సదుపాయాలు, పౌర సేవలపై సంస్కరణల అమలుకు జి-7, జి-20, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు, డబ్లు.టి.ఓ తదితర అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు దాడిని పెంచాయి. భారతదేశం వీటి ఒత్తిడికి లొంగిపోయి సంస్కరణల అమలకు పూనుకుంటున్నది. పూనే, విశాఖలో జరిగిన రెండు వర్కింగ్ గ్రూప్ సమావేశాలకు పట్టణ మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేటు భాగస్వామ్యం పెంచాలని, ప్రైవేట్ ఫైనాన్స్‌ను ఆకర్షించేలా నగరాలను, పట్టణాలను తయారు చేయాలనే ఎజెండా ముందు తెచ్చింది కూడా భారతదేశమే.

ఈ సమ్మిట్‌కి ముందు గత ఏడాది నవంబర్‌లో ప్రపంచ బ్యాంకు భారతదేశంలో పట్టణ రంగంలో తీసుకు రావలసిన సంస్కరణలపై ఒక నివేదికను (ఫైనాన్సింగ్ ఇండియాస్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరాలు: అవరోధాలు-విధానపరమైన చర్యలు) రూపొందించింది. ఈ నివేదికలో పేర్కొన్న ముఖ్యమైన అంశాలు ఏమిటంటే వచ్చే 15 ఏళ్లలో పట్టణ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఏడాదికి 55 బిలియన్ డాలర్ల (రూ. 4.56 లక్షల కోట్లు) చొప్పున 840 బిలియన్ డాలర్లు (రూ. 69.72 లక్షల కోట్లు) అవసరమని తెలిపింది. 2036 నాటికి భారత పట్టణ జనాభా 600 మిలియన్లకు చేరుతుందని, ఇది దేశ జనాభాలో 40 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తుందని అంచనా వేసింది. ప్రస్తుతం దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణ మౌలిక సదుపాయాలపై 75 శాతానికి పైగా నిధులను సమకూరుస్తుండగా, పట్టణ స్థానిక సంస్థలు కేవలం తమ సొంత మిగులు రాబడిలో 15 శాతం మాత్రమే వినియోగించుకోగలుగుతున్నాయని నివేదిక విమర్శించింది. 2011-18 సంవత్సరాల మధ్య దేశంలో అన్ని పట్టణాల్లో వచ్చిన ఆస్తి పన్ను జిడిపి లో 0.15 శాతం లోపే ఉందని, అదే అల్పాదాయ దేశాల్లో దీనికంటే ఎక్కువగా ఉందని, అభివృద్ధి చెందిన దేశాల్లో రెండు నుండి మూడు శాతం వరకు ఉందని తెలిపింది. ప్రస్తుతం 10 అతి పెద్ద నగరాలు మాత్రమే వాటి క్యాపిటల్ బడ్జెట్‌లో రెండో వంతు మాత్రమే ఖర్చు చేయగలుగుతున్నాయని పేర్కొన్నది. మౌలిక సదుపాయాల కల్పనలో నేడు కేవలం 5 శాతం మాత్రమే నగరాలు ప్రైవేట్ పెట్టుబడులు సమీకరించుకోగలుగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చింది. మున్సిపల్ పౌర సేవలు, మౌలిక సదుపాయాలకు చార్జీలు వసూలు చేయకపోవడం, ఎక్కడన్నా వసూలు చేస్తున్నా అదీ కూడా నామమాత్ర రుసుముగా ఉండడం వల్ల ఈ చర్యలు ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణని నిరుత్సాహ పరుస్తున్నాయని తెలిపింది. అందువల్ల ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించేందుకు భారత ప్రభుత్వం అన్ని రకాలైన విధానాలపరమైన చర్యలు తీసుకోవాలని, పట్టణ సంస్కరణల అమలు వేగవంతం చేయాలని నివేదికలో కోరింది. ప్రపంచ బ్యాంకు నివేదికలో పేర్కొన్న అంశాలనే...భారత రిజర్వుబ్యాంకు (ఆర్‌బిఐ) కూడా ఇటీవల 27 రాష్ట్రాలలో ముఖ్యమైన 201 మున్సిపల్ కార్పొరేషన్ల ఆదాయ వ్యయాలపై అధ్యయనం చేసి ప్రైవేట్ పెట్టుబడులను పెద్దఎత్తున పట్టణ మౌలిక సదుపాయాల కల్పనలోకి ఆహ్వానించాలని, పన్నులు పెంచాలని, బాండ్ల రుపాల్లో రుణాలు సమకూర్చుకోవాలని నివేదికలో చెప్పింది. దీనికి అనుగుణంగానే 2023-24 కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రతిపాదనలు చేశారు.

జి-20 దేశాలు నిర్వహించే వర్కింగ్ గ్రూప్ సమావేశాల నిర్ణయాలన్నింటిలోనూ ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు, డబ్ల్యుటిఓ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలే కీలక పాత్ర పోషిస్తాయి. స్థూలంగా ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూలంగా పట్టణ సంస్కరణలను అమలు చేయటమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశాలు కొనసాగాయి. పట్టణ ప్రణాళికను ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూలంగా మార్చాలనేది ముఖ్యం. దీనిలో అంతర్భాగంగా ప్రస్తుత పట్టణ జోనింగ్ వ్యవస్థను కూడా మార్పు చేయాలని కోరుతున్నారు. పట్టణ మౌలిక సదుపాయాల కల్పన పూర్తిగా ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడం, పబ్లిక్-ప్రైవేట్-భాగస్వామ్యం (పిపిపి)లో మౌలిక సదుపాయాలు చేపట్టటం, పౌరసేవలకు, ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ చార్జీలు, యూజర్ చార్జీలు, సర్వీసు చార్జీలు వసూలు చేయాలని నిర్ణయిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, గ్రాంట్లు సంస్కరణలకు ముడిపెట్టి ఇవ్వాలని అలాగే ఆస్తిపన్నును జిడిపిలో కనీసం 2 శాతం స్థాయికి పెంచాలని, పట్టణ స్థానిక సంస్థలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమీద నిధుల కోసం ఆధారపడే స్థితిని తగ్గించుకోవలని ప్రతిపాదిస్తున్నారు. నగరాలు, పట్టణాలను ప్రైవేట్ ఫైనాన్సింగ్‌ను ఆకర్షించేలా సిద్ధం చేయాలని అందుకు క్రెడిట్ రేటింగ్ సంస్థలల ద్వారా మున్సిపల్ సంస్థల ఆర్థిక పనితీరును మధింపు చేసి క్రెడిట్ రేటింగ్ ర్యాంకులు ఇవ్వాలని ఆదేశిస్తున్నరు. ప్రతి నగరం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదయి ప్రైవేట్ ఫైనాన్సింగ్ సంస్థల నుండి రుణాలను సేకరించుకోవాలని, బాండ్ల రూపంలో కూడా నిధులు సమకూర్చుకోవాలని సూచిస్తున్నారు.

/ వ్యాసకర్త సెల్ : 9490098792 /

చార్జీల పెంపు లేదు.. ట్రూ అప్ భారాలున్నాయి..

విమర్శ

ఎం. వేణుగోపాలరావు

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఎపిఇఆర్‌సి) 2023-24 సంవత్సరానికి ఇచ్చిన చార్జీల ఉత్తర్వులో, విద్యుత్ పంపిణీ కంపెనీల (డిస్కామ్) ప్రతిపాదనల ప్రకారం చార్జీలను పెంచలేదు. కమిషన్ నిర్ధారించిన డిస్కామ్‌ల రెవెన్యూ లోటు రూ.10,135.22 కోట్ల మొత్తాన్ని సబ్సిడీగా సమకూర్చేందుకు ప్రభుత్వం అంగీకరించటంతో చార్జీల పెంపు తప్పింది. విద్యుత్తును ఎక్కువగా వాడే ఫెర్రో ఎల్లాయ్స్ వంటి పరిశ్రమలకు మాత్రం కొత్తగా కెవిఎకు నెలకు రూ.475 చొప్పున డిమాండు చార్జీల విధింపుకు అనుమతిస్తూ, డిస్కాములు ప్రతిపాదించిన మరో రెండు అంశాలను తిరస్కరించి కమిషన్ కొంత సమతూకాన్ని పాటించింది. అయితే, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల, రాష్ట్ర ప్ర భుత్వ నిర్ణయాల మూలంగా, కొన్ని అంశాలకు సంబంధించిన ప్రతిపాదనల అంచనాలను కమిషన్ మార్చిన తీరు వల్ల వినియోగదారులపై ట్రూఅప్ భారాలు గణనీయంగా పడనున్నాయి.

మూడు డిస్కాములు మొదట వివిధ అంశాలకు సంబంధించిన అంచనాలను తరువాత సవరించాయి. డిస్కాములు అంచనా చూపిన మొత్తం రెవెన్యూ అవసరాన్ని రూ. 52,590.70 కోట్ల నుండి కమిషన్ రూ.49,267.36 కోట్లకు తగ్గించింది. డిస్కాములు సవరించి చూపిన రెవెన్యూ లోటును రూ.14,028.764 కోట్ల నుండి రూ.10,135.22 కోట్లకు కమిషన్ తగ్గించింది. గత కాలానికి సంబంధించిన ట్రూ డౌన్, వివిధ తరగతుల వినియోగదారులకు ప్రభుత్వమిచ్చిన రాయితీల మొత్తాలను రూ.1425.50 కోట్ల మేరకు సర్దుబాటు చేసి, కమిషన్ ఈ రెవెన్యూ లోటును నిర్ధారించింది. దానితో, ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం రూ.2559 కోట్ల మేరకు తగ్గింది. డిస్కాములు ప్రతిపాదించిన అంచనాల కన్నా కమిషన్ వేసిన అంచనాల ప్రకారం విద్యుత్ విక్రయాలు, ప్రసార, పంపిణీ నష్టాలు, విద్యుత్ కొనుగోలు అవసరాలు, కొనుగోలు వ్యయం, మొత్తం విద్యుత్ లభ్యత, విద్యుత్ మిగులు తక్కువగా ఉన్నాయి. ఆచరణలో ఈ అంచనాలు మారి అదనపు వ్యయం జరిగితే, ఆ మేరకు ట్రూ అప్ భారాలు పడతాయి.

విద్యుత్ లభ్యత, అవసరం, మిగులు అంచనాల తగ్గుదల

2023-24 సంవత్సరానికి 89,243.56 మి.యూ. లభ్యత, 76,774.32 మి.యూ అవసరం, 12,469.24 మి.యూ మిగులు ఉంటాయని డిస్కాములు కమిషన్‌కు సమర్పించిన తొలి అంచనాలలో చూపాయి. సవరించిన అంచనాలలో లభ్యతను 85,866.59 మి.యూ గా డిస్కాములు చూపగా, కమిషన్ దానినిన 78,282.26 మి.యూ.కు తగ్గించింది. డిస్కాములు మార్కెట్ కొనుగోళ్ళు అవసరం లేదని తొలి పతిపాదనలలో చూపగా, 15 నిమిషాల బ్లాకుల ప్రకారం విద్యుత్ అవసరాలను పరిగణన లోకి తీసుకుని ఏప్రిల్, అక్టోబరు, 2023, ఫిబ్రవరి, మార్చి 2024లలో 1561.53 మి.యూ. కొరత ఉంటుందని, దానిని ఇతర సమయాలలో లభ్యమయ్యే మిగులు విద్యుత్ తీర్చలేదని కమిషన్ నిర్ధారించింది. దానిని సర్దుబాటు చేసి, 5103.63 మి.యూ మిగులు విద్యుత్ తేలేందుకు అవకాశం ఉందని పేర్కొంది. సవరించిన అంచనాలలో ఎ.పి జెన్కో థర్మల్ స్టేషన్ల నుండి విద్యుత్ లభ్యతను పిపిఎ లలో చూపిన దానికన్నా తక్కువగా 77.68 శాతం ప్లాంట్ లోడ్ ఫాక్టర్‌తో డిస్కామ్‌లు ప్రతిపాదించాయి. గత మూడేళ్ళలో ఆ ప్లాంట్లు చేసిన ఉత్పత్తి ఆధారంగా 68.97 శాతం పిఎల్ఎఫ్ తో ఇంకా 'తక్కువగా లభ్యతను లెక్కగట్టింది. ఆ విధంగా పిపిఎ లలో చూపిన 85 శాతం పిఎల్ఎఫ్ ప్రకారం లభించే జెన్కో థర్మల్ విద్యుత్ లభ్యత 28,840.5 మి.యూ.ను కమిషన్ 20,154.38 మి.యూ. కు తగ్గించింది. నాలుగు కేంద్ర విద్యుత్ ప్రాజెక్టుల నుండి గత ఆర్థిక సంవత్సరంలో లాగానే 2023-24లో కూడా కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదు.



"చార్జీల ఉత్తర్వులో కమిషన్ చూపిన అంచనాలకు మించి... విదేశీ బొగ్గును థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి వాడితే...ఆ విద్యుత్తును డిస్కామ్‌లు కొనుగోలు చేసిన మేరకు అయ్యే అదనపు అస్థిర చార్జీల మొత్తం వినియోగదారులపై ట్రూ అప్ భారంగా పడుతుంది. బొగ్గు వంటి విద్యుత్ ఉత్పత్తికి వాడే ఇంధనాల చార్జీలు, వాటి రవాణా చార్జీలు, వాటిపై కేంద్రం విధిస్తున్న పన్నులు, సుంకాలు వంటివి పెరిగినా సంబంధిత ఆర్థిక సంవత్సరానికి ట్రూఅప్ భారాలు పడతాయి."

ట్రూ అప్ భారానికి కారణం?

డిస్కాములు తొలుత చూపిన మిగులు విద్యుత్ 12,469 మీ.యూ. ను ఉత్పత్తి చేయవద్దని సంబంధిత థర్మల్ ప్రాజెక్టులను ఆదేశిస్తే, రూ.1553.10 కోట్ల మేరకు స్థిర ఛార్జీలను చెల్లించాల్సి వస్తుందని అంచనా చూపాయి. కమిషన్ ఆమోదించిన లభ్యతలో 5103 మి.యూ. మిగులు విద్యుత్ ఉత్పత్తిని ఆ విధంగా తగ్గించాలని ఆదేశిస్తే చెల్లించాల్సిన స్థిర ఛార్జీలను విద్యుత్ కొనుగోలు వ్యయంలో చేర్చింది. మిగులు విద్యుత్ లభ్యతను కమిషన్ తగ్గించి అంచనా వేసిన మేరకు స్థిర ఛార్జీలను విద్యుత్ కొనుగోలు వ్యయం నుంచి తగ్గించి చూపింది. పిపిఎ లలో చూపిన పిఎల్ఎఫ్ శాతాల ప్రకారం థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేసేందుకు సంసిద్ధతను ప్రకటిస్తే, అవసరం లేని అదనపు విద్యుత్ ఉత్పత్తిని తగ్గించాలని ఆదేశించిన మేరకు స్థిర చార్జీలను చెల్లించాల్సి వస్తుంది. ఆ మొత్తాలను ఇంధన, విద్యుత్ కొనుగోలు వ్యయం సర్దుబాటు (ఎఫ్.పి.పి.సి.ఎ) రెగ్యులేషన్ ప్రకారం డిస్కాములు వినియోగదారుల నుండి వసూలు చేసేందుకు ట్రూఅప్ క్లెయిములు చేస్తాయి. పిఎల్ఎఫ్ ను పిపిఎ లలో చూపిన విధంగా పూర్తి ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకుని పూర్తి స్థిర చార్జీలను విద్యుత్ కొనుగోలు వ్యయంలో కమిషన్ చేర్చివుంటే అదనపు మొత్తాన్ని కూడా ప్రభుత్వం సబ్సిడీగా ఇవ్వాల్సి వచ్చేది. కమిషన్ చేసిన మార్పు వల్ల, అది తగ్గించిన మేరకు కూడా అదనంగా ఉత్పత్తి చేస్తామని సంబంధిత ప్రాజెక్టులు ప్రకటిస్తే, ప్రభుత్వం ఇచ్చి వుండాల్సిన సబ్సిడీని వినియోగదారులు ట్రూఅప్ కింద చెల్లించాల్సి వస్తుంది.

పిఎల్ఎఫ్ శాతాన్ని తక్కువగా చూపి, ఎపిపిడిసిఎల్ ప్రాజెక్టు మొదటి దశ (1600 మె.వా.) ఉత్పత్తిని 16705.9 మి.యూ. నుండి 7884.52 మి.యూ కు కమిషన్ తగ్గించింది. అదే విధంగా, హిందూజా ప్రాజెక్టు (1040 మె.వా.) ఉత్పత్తిని 7240.4 మి.యూ. నుండి 65 68.85 మి.యూ కు కమిషన్ తగ్గించింది. వీటికి కూడా పైన వివరించిన విధంగా అదనంగా స్థిర చార్జీలను ట్రూఅప్ కింద వినియోగదారులపై మోపే అవకాశం ఉంది. అయితే, అదనంగా లభించే విద్యుత్తును కమిషన్ పరిగణించిన కొరత సమయాలలో విద్యుత్ డిమాండును తీర్చడానికి సరఫరా చేయడానికి వీలైతే, ఆ మేరకు మార్కెట్లో విద్యుత్ కొనుగోలు అవసరం తగ్గుతుంది. ట్రూఅప్ భారం కూడా ఆ మేరకు తగ్గుతుంది.

గ్యాస్ ఖరీదు చాలా అధికంగా ఉంటుందని డిస్కాములకు చెందిన గోదావరి గ్యాస్ పవర్ ప్రాజెక్టు (216 మె.వా.) నుండి విద్యుత్ ఉత్పత్తి ఉండదని డిస్కాంలు అంచనా చూపాయి. అయితే, గ్యాస్ ధరలు తగ్గే అవకాశాన్ని పరిగణించి, ఈ ప్రాజెక్టు నుండి 543.96 మీ.యూ. లభిస్తుందని కమిషన్ లెక్కగట్టింది. గ్యాస్ లభ్యత, దాని ధరను బట్టి వినియోగదారులపై ట్రూ అప్ భారాలు పడతాయా అనేది చూడాలి. కమిషన్ అంచనా వేసి, నిర్ణయించిన అస్థిర ఛార్జీలు గ్యాస్ ధరను బట్టి పెరిగితే, ఆ మేరకు వినియోగదారులపై ట్రూ అప్ భారాలు పడతాయి.

ట్రూ అప్ భారాలకు దారితీసే ఇతర అంశాలు

2023-24లో మార్కెట్లో కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంటుందని అంచనా వేసి, అనుమతించిన 1551.53 మి. యూ. కొనుగోలుకు చార్జీల గరిష్ట పరిమితిని యూనిట్‌కు రూ.5.31గా కమిషన్ నిర్ణయించింది. అంతకు మించిన చార్జీలకు డిస్కామ్‌లు మార్కెట్లో విద్యుత్ కొనుగోలు చేయాల్సి వస్తే, దానిని కమిషన్ తిరస్కరించబోదని ఇప్పటికే కమిషన్ ట్రూఅప్‌కు ఇచ్చిన ఉత్తర్వులో తీసుకున్న వైఖరి స్పష్టం చేస్తున్నది. కమిషన్ అంచనాకు మించి మార్కెట్లో డిస్కామ్‌లు విద్యుత్ కొనుగోలు చేయాల్సి వచ్చినా, దానికి కమిషన్ అనుమతిస్తుందని ఆ వైఖరి స్పష్టం చేస్తున్నది. అలాంటి పరిస్థితుల్లో ట్రూఅప్ భారాలు పెరుగుతాయి.

కేంద్ర ప్రసార సంస్థ పిజిసిఐఎల్ కు డిస్కామ్‌లు చెల్లించాల్సిన అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలను అవి ప్రతిపాదించిన రూ.1698.54 కోట్ల నుండి కమిషన్ రూ.1500 కోట్లకు తగ్గించింది. సిఇఆర్‌సి సవరించిన నిబంధనల ప్రకారం పిజిసిఐఎల్ ఏమేరకు అధిక మొత్తాలను బిల్లులో చూపితే ఆ మేరకు ట్రూఅఫ్ చార్జీల భారం వినియోగదారులపై పడుతుంది.

చార్జీల ఉత్తర్వులో కమిషన్ చూపిన అంచనాలకు మించి...విదేశీ బొగ్గును థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి వాడితే...ఆ విద్యుత్తును డిస్కామ్‌లు కొనుగోలు చేసిన మేరకు అయ్యే అదనపు అస్థిర చార్జీల మొత్తం వినియోగదారులపై ట్రూ అప్ భారంగా పడుతుంది. బొగ్గు వంటి విద్యుత్ ఉత్పత్తికి వాడే ఇంధనాల చార్జీలు, వాటి రవాణా చార్జీలు, వాటిపై కేంద్రం విధిస్తున్న పన్నులు, సుంకాలు వంటివి పెరిగినా సంబంధిత ఆర్థిక సంవత్సరానికి ట్రూఅప్ భారాలు పడతాయి. హిందూజా ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిస్కాములు చెల్లించే భారీ అదనపు మొత్తాలు కమిషన్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి వినియోగదారులపై ట్రూఅప్ భారాలుగా పడతాయా లేదా అనేది తేలుతుంది. ఇవన్నీ విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన ట్రూఅప్ చార్జీలు. కేంద్రం ప్రతిపాదించిన టైమ్ ఆఫ్ ద డే (టిఒడి) చార్జీలు అమలులోకి వస్తే, సంబంధిత ఆర్థిక సంవత్సరానికి చార్జీలు పెరుగుతాయి లేదా ట్రూ అప్ భారాలు పడతాయి. వెర్రితలలు వేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాల కింద ఏ రోజు ఏ అడ్డగోలు ఉత్తర్వులు జారీ అవుతాయో, ఎలా వినియోగదారులపై భారాలు పెరుగుతాయనేది నిలుపు లేని ప్రక్రియగా నడుస్తున్నది. ఇవిగాక, కమిషన్ అయిదేళ్ళకు ఒకసారి ఇస్తున్న ఉత్తర్వులలో అనుమతించిన వాటికన్నా మించి ప్రసార పంపిణీ వ్యవస్థలకయ్యే ఖర్చులు పెరిగితే, ఆ నియంత్రణ కాలమంతటికీ కలిపి ట్రూఅప్ భారాలు వినియోగదారులపై పడతాయి.

/వ్యాసకర్త విద్యుత్ రంగ నిపుణులు,
సెల్ : 9441193749/

జనవాక్యం

దోమలతో యుద్ధం

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ప్రజలు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు. సాయంత్రం 4 గంటలకే ఇళ్లలో దోమల సంచారం పెరుగుతోంది. రాత్రయ్యే కొద్దీ కంచం, మంచం చుట్టూ మూగి ముప్పతిప్పలు పెడుతున్నాయి. వీధిలో కొద్ది సమయం కూడా కూర్చోనివ్వకుండా ఇంటికి పరుగులెట్టించే దోమలు... నేడు ఇంట్లో నుండి వీధిలోకి పరుగెత్తిస్తున్నాయి. ఇంట్లోకి అడుగు పెట్టగానే ఫ్యాన్ వేసుకునే అలవాటు లేకపోవడం వల్ల కూడా పేదలు దోమ కాటుకు గురవుతుంటారు. సరైన సీలింగ్ ఇళ్లు లేకపోవడం వల్లనూ సీలింగ్ ఫ్యాన్ సౌలభ్యం పేదల దరిచేరడం లేదు. జగనన్న ఇళ్లు సైతం ఆలస్యం అవడం కారణంగా కూడా పేదల బాధలు మరింత పెరుగుతున్నాయి. పారిశుధ్యం పట్ల వైసిపి ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం వల్ల ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ కాస్తా అనారోగ్య ఆంధ్రప్రదేశ్ అవుతోంది. కులాలు చూడకుండా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తే ఇంత చర్చ అవసరం అయ్యేది కాదు. సీఎం గారు ఇప్పటికైనా ఆ దిశగా ఆలోచించాలి.

- కోటేశ్వరరావు,
బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageeps@gmail.com

ప్రైవేటీకరణ ఆపి నియామకాలు చేపట్టాలి

- పార్లమెంట్ మార్చ్‌లో బ్యాంకు ఉద్యోగుల డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రయివేటీకరించే విధానాలు మానుకోవాలని, తక్షణమే ఖాళీలను భర్తీ చేయాలని బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫి) డిమాండ్ చేసింది. మంగళవారం జంతర్ మంతర్‌లో బెఫి ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ జరిగింది. సిఐటియు జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమలత, తపన్ సేన్, సిపిఎం రాజ్యసభ ఎంపి బికాష్ రంజన్ భట్టాచార్య, ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే సంఘీభావం తెలిపారు. బ్యాంకుల్లో నియామకాలు చేపట్టాలని, అందరికీ పెన్షన్ ఇవ్వాలని, నూతన పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని, క్యాజువల్, తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, వినియోగదారులకు ఉత్తమ సర్వీసు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఆర్‌బిఐ స్వతంత్ర, అధికారాలను పరిరక్షించాలని, ప్రైవేటీకరణ విరమించుకోవాలని హితవు పలికారు. ఔట్‌సోర్సింగ్ ఆపాలని, సహకార బ్యాంకింగ్ రంగంపై దాడిని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు (ఆర్ఆర్‌బి)లను ఆపాలని కోరారు.

ప్రతిఘటనే మార్గం : తపన్‌సేన్

ఈ సందర్భంగా తపన్ సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటన ద్వారానే తిప్పికొట్టగలమని చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే విధాన ప్రకటన చేసిందని, రెండు పిఎస్‌బిలను ప్రైవేటీకరించడం తక్షణ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. అదేసమయంలో, ఐడిబిఐ బ్యాంకును విదేశీ పెట్టుబడిదారులకు విక్రయించాలని యోచిస్తున్నారని విమర్శించారు.

ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించడానికి పార్లమెంటులో మోడీ సర్కార్ ప్రయత్నించగా.. కార్మిక సంఘాలు, ప్రజాతంత్ర శక్తుల మద్దతుతో బ్యాంకు ఉద్యోగులు, అధికారుల ప్రతిఘటనతో ఆ యత్నాలను విరమించుకుందని తెలిపారు. బ్యాంకులను ప్రైవేటీకరించినప్పటికీ, ప్రజల డిపాజిట్‌కు భద్రత ఉండదని, ఇది ఉన్నత స్థాయి మోసాలకు దారి తీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ధర్నా నుద్దేశించి ప్రసంగిస్తున్న హేమలత

సమాఖ్య వ్యవస్థపై దాడి : హేమలత

హేమలత మాట్లాడుతూ బహుళ రాష్ట్ర పట్టణ సహకార బ్యాంకులు చిన్న ఆర్థిక బ్యాంకులుగా మార్పుచెందాయని, రాజ్యాంగం ప్రకారం సహకార సంస్థ రాష్ట్ర జాబితా అంశమైనప్పటికీ, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టానికి సవరణ చేసి కేంద్ర ప్రభుత్వం వాటిని చేజిక్కించుకుని అధికారాలను లాక్కుందని విమర్శించారు. ఇది రాజ్యాంగం కల్పించిన సమాఖ్య వ్యవస్థపై దాడి అని అన్నారు.

ఈ కేంద్రీకరణ తరువాత దశలో వాటిని కార్పొరేట్లకు అప్పగిస్తారని విమర్శించారు. లక్షలాది మంది రైతులు, చేతివృత్తులు, చిన్న వ్యాపారాలు, చిన్న సంస్థల జీవనోపాధికి ఇది పెద్ద దెబ్బ అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల షేర్లలో 49 శాతం వరకు ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ఆలోచిస్తోందని, ఇది ఆ బ్యాంకుల ఏర్పాటు ఉద్దేశ్యం దెబ్బతీస్తుందని అన్నారు.

ఉద్యోగులపై పని భారం : దేబాసిష్

బెఫి ప్రధాన కార్యదర్శి దేబాసిష్ బసు చౌదరి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగం వృద్ధికి కారకులైన ఉద్యోగుల సంఖ్య దయనీయంగా తగ్గిపోతోందని, మరోవైపు పనిభారం పెరుగుతోందని అన్నారు. బ్యాంకింగ్ సేవలు డిపాజిట్ తీసుకోవడం, రుణాలు ఇవ్వడం వంటి ప్రాథమిక సేవలకు మించి విభిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. సిబ్బంది కొరత కారణంగా ఖాతాదారుల సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు.

ఏళ్ల తరబడి శ్రమిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడం లేదన్నారు. వారికి చట్టబద్ధమైన కనీస వేతనాలు, బోనస్ కూడా చెల్లించడం లేదని, ఉద్యోగ భద్రత లేదని పేర్కొన్నారు. ఎన్‌పిఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెఫి జాతీయ ఉపాధ్యక్షులు ప్రదీప్ బిశ్వాస్, శ్రీనివాసు బాబు, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రధాన కార్యదర్శి పి అజయ్ కుమార్, ఉమా మహేశ్వరావు, విజయ్ సుందర్, తెలంగాణ నుంచి ప్రధాన కార్యదర్శి పి వెంకటరాములు, టి తిలక్, జి మోహన్ కుమార్, వివిఎ ప్రసాద్ పాల్గొన్నారు.

సెక్స్ కుంభకోణంలో ట్రంప్ అరెస్టు

- శృంగార తారతో సెక్స్ బయటకురాకుండా డబ్బు ముట్టజెప్పిన కేసులో కోర్టులో లొంగుబాటు

న్యూయార్క్ : అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అక్రమ సంబంధం మాఫీకి డబ్బు ముట్టజెప్పిన కేసులో మంగళవారం మన్‌హటన్ కోర్టు ఎదుట లొంగిపోయారు. ఆ వెంటనే ఆయనను అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఎదుట హాజపరిచారు. ఆయనపై అభియోగాలను కోర్టులో చదవి వినిపించారు. లొంగిపోవడానికి ముందు ట్రంప్ తన మద్దతుదారులకు పంపిన ఇ-మెయిల్‌లో అమెరికా మార్క్సిస్ట్ తృతీయ ప్రపంచ దేశంగా మారిపోతోందని రుసరుసలాడారు. శృంగార తారతో అక్రమ లైంగిక సంబంధాన్ని బయటకు రానీయకుండా

డబ్బులు చెల్లించిన కేసులో ఆయనపై మన్‌హటన్ కోర్టు అభియోగాలు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

అమెరికా న్యాయవ్యవస్థ స్వచ్ఛత, పారదర్శకత గురించి సోషల్ మీడియా ప్రశ్నిస్తోందని ట్రంప్ తన ఇ-మెయిల్ సందేశంలో ఆరోపించారు. 2016లో నీలి చిత్రాల నటి స్టార్మీ డేనియల్స్‌కు డబ్బు చెల్లింపులకు సంబంధించి ట్రంప్‌పై కోర్టు నేరాభియోగాన్ని నమోదు చేసింది. అమెరికా మాజీ అధ్యక్షుడు ఒకరు క్రిమినల్ కేసులో కోర్టులో లొంగిపోవడం ఇదే మొదటిసారి. ఈ అక్రమ సంబంధం వ్యవహారం గురించి 2016 అధ్యక్ష ఎన్నికలకు ముందు బయటకు రాకుండా చేసేందుకు డేనియల్స్‌కు లక్షా 30వేల డాలర్ల మేరకు డబ్బును చెల్లించారంటూ గత గురువారమే ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ ట్రంప్‌ను అభిశంసించింది. "అమెరికాలో న్యాయాన్ని కోల్పోయినందుకు మేం సంతాపం పాటిస్తున్నాం. ఎలాంటి నేరం చేయనందుకు ప్రధాన ప్రత్యర్థిని పాలక రాజకీయ పార్టీ అరెస్టు చేయిస్తున్న రోజు" అని ట్రంప్ తన మెయిల్‌లో రాశారు. "అసమ్మతిని నేరంగా భావించి, రాజకీయ వ్యతిరేకులను జైల్లో పెట్టించే 'మార్క్సిస్ట్ తృతీయ ప్రపంచ దేశం'గా అమెరికా మారిపోతోందంటూ ఆయన అవాకులు చవాకులు పేలారు. తాను చేసింది తప్పా ఒప్పా అనేది చెప్పకుండా అమెరికా ప్రపంచంలోనే అతి పెద్ద సామ్రాజ్యం నుండి స్వాతంత్ర్యాన్ని పొందిన దేశమని, రెండు ప్రపంచయుద్ధాలను గెలిచిందని, చంద్రునిపై కాలు మోపిన మొదటి మానవుడు అమెరికనేనంటూ జాతి దురభిమానాన్ని రెచ్చగొట్టే యత్నం చేశారు.

'వెంటనే విచారణ జరిగేనా ?

ఫ్లోరిడాలోని తన నివాసం నుండి సోమవారం న్యూయార్క్‌కు బయలుదేరిన ట్రంప్ రాత్రి ట్రంప్ టవర్‌లో గడిపారు. ట్రంప్ లొంగుబాటు సందర్భంగా రాజకీయంగా కోర్టు వద్ద భయాందోళనలతో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

కదంతొక్కిన యాపిల్ రైతులు

- జంతర్‌మంతర్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

యాపిల్ రైతులు కదంతొక్కారు. ఈ పంటను సాగు చేసే జమ్ముకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ మూడు ప్రాంతాల రైతన్నలు యాపిల్ ఫార్మర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఫ్ఎఫ్ఐ) పేరిట ఐక్య వేదికగా ఏర్పడి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద న్యాయ సమ్మతమైన తమ డిమాండ్ల కోసం మంగళవారం నాడు ధర్నా చేపట్టారు. అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్, ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, కోశాధికారి పి కృష్ణప్రసాద్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే తదితరులు యాపిల్ రైతుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విజూ కృష్ణన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పెద్ద పెద్ద అగ్రిబిజినెస్ కార్పొరేట్ సంస్థలు యాపిల్ ద్వారా భారీ లాభాలను ఆర్జించాయని, అయితే క్షేత్రస్థాయిలో శ్రమనోడ్చి యాపిల్‌ను సాగు చేస్తున్న రైతన్నల ఆదాయాలు మాత్రం క్షీణించి అప్పుల పాలౌతున్నారని వాపోయారు.

యాపిల్ పంటలను తొలగించాలంటూ జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, హిమాచల్ ప్రదేశ్‌లోని అటవీ శాఖ అన్నదాతలకు నోటీసులు జారీ చేశారనీ, వీటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎ, బి, సి గ్రేడ్ యాపిల్స్‌కు లాభదాయక ధర అందించాలని కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐఎస్)ను పునరుద్ధరించాలని కోరారు. ఏఎఫ్ఎఫ్ఐ ప్రతినిధి బందం కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌ను కలిసి ఎనిమిది డిమాండ్లతో కూడిన వివరణాత్మక మెమోరాండం సమర్పించిందని, అయితే మంత్రి చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఫలితంగా, 2022 మార్కెటింగ్ సీజన్‌లో మార్కెట్ పరిస్థితులు, వాతావరణ మార్పుల కారణంగా యాపిల్ ఆర్థిక వ్యవస్థకు ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాకేశ్ సింఘా (మాజీ ఎమ్మెల్యే), సోహన్ సింగ్ ఠాకూర్, పురాన్ ఠాకూర్, కుల్దీప్ తన్వర్ (హిమాచల్‌ప్రదేశ్), సంజయ్ చౌహాన్ (సిమ్లా సిటీ మాజీ మేయర్), జహూర్ అహ్మద్, అబ్దుల్ రషీద్ పండిట్, మహ్మద్ షా బుద్గామ్ (జమ్మూ కాశ్మీర్), గంగాధర్ నౌటియల్ (ఉత్తరాఖండ్) తదితరులు పాల్గొన్నారు.

యాపిల్ రైతుల ప్రధాన డిమాండ్లు

- జమ్మూకాశ్మీర్‌లో సరుకు రవాణా ఛార్జీలను తగ్గించాలి.
- యాపిల్ లాభదాయక ధరను ప్రకటించాలి.
- యాపిల్‌పై వంద శాతం దిగుమతి సుంకం విధించాలి.
- ప్యాకేజింగ్ కోసం యూనివర్సల్ కార్టన్ తప్పని సరి చేయాలి.
- చౌక ధరలకు ఎరువులు, పురుగుమందులు అందించాలి.
- యాపిల్ అనుబంధ ఉత్పత్తులపై జిఎస్‌టి రద్దు చేయాలి.
- పరీక్షించిన యాపిల్ రకాలను మాత్రమే దిగుమతి చేయాలి.
- ప్రైవేట్ కంట్రోల్డ్ అట్మాస్ఫియర్ (సిఎ) స్టోర్‌లను నియంత్రించాలి.

మజ్దూర్ కిసాన్ మార్చ్‌కు పౌర సమాజం మద్దతు

- 300 మంది ప్రముఖుల సంఘీభావం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిఐటియు, ఎఐఎడబ్ల్యుయు, ఎఐకెఎస్ సంఘాలు సంయుక్తంగా బుధవారం నాడు ఢిల్లీలో చేపట్టనున్న మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ మార్చ్‌కు పౌర సమాజం మద్దతు తెలిపింది. దాదాపు 300 మంది విద్యావేత్తలు, మేధావులు, నటులు, రచయితలు, పాత్రికేయులు, రక్షణ రంగ అనుభవజ్ఞులు తమ మద్దతును ప్రకటించారు. కార్పొరేట్ పన్నులను తగ్గించడం, ప్రభుత్వ రంగ ఆస్తులను కారుచౌకగా విక్రయించడం, రక్షణాత్మక కార్మిక చట్టాలను రద్దు చేయడం, భారీ కార్పొరేట్ రుణాలను మాఫీ చేయడం, భారీ విదేశీ పెట్టుబడిని ఆహ్వానించడం ద్వారా కార్పొరేట్‌లకు వరాలు అందించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం గుడ్డిగా ముందుకు తీసుకువెళుతోందని వారు విమర్శించారు. ర్యాలీకి మద్దతు ఇవ్వాలని కోరుతూ వీరంతా ఒక విజ్ఞాపనపత్రంలో సంతకాలు చేశారు. ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్, ఇర్ఫాన్ హబీబ్, సుమిత్ సర్కార్, ఎన్ రామ్, నసీరుద్దీన్ షా, రత్న పాఠక్ షా, మనోరంజన్ మొహంతి, కెఎం శ్రీమాలి, ఉత్సా పట్నాయక్, కె సచ్చిదానందన్, పి సాయినాథ్, జయతి ఘోష్, సిపి చంద్రశేఖర్, హర్ష్ మందర్, అడ్మిరల్ ఎల్ రాందాస్, తీస్తా సెతల్వాద్, ఆనంద్ పట్వర్ధన్, సయీద్ మీర్జా, షాజీ ఎన్ కరుణ్, శశి కుమార్ తదితరులతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ విద్యావేత్తలు, కవులు, రచయితలు, సాహిత్య విమర్శకులు, న్యాయవాదులు, శాస్త్రవేత్తలు, కళాకారులు, నటులు, చిత్రనిర్మాతలు, పాత్రికేయులు, మేధావులు సంతకాలు చేసినవారిలో ఉన్నారు.

సంఘ్ పరివార్ కుయుక్తులు సాగనివ్వం..

మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ మార్చ్ నిర్వాహకులలో భాగంగా ఉన్న ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ విచ్ఛిన్నానికి సంఘ్ పరివార్ శక్తులు సాగిస్తున్న కుట్రలను కార్మిక, కర్షక మైత్రి తిప్పికొడుతుందని పట్నాయక్ తెలిపారు.

వాట్సాప్‌లో 'పది' హిందీ ప్రశ్నాపత్రం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పదో తరగతి పరీక్షల్లో హిందీ ప్రశ్నాపత్రం పరీక్ష ప్రారంభమైన గంటన్నరలో వాట్సప్‌లో వైరల్ అయింది. ఈ ఘటనలో ఒక మైనర్‌తోపాటు మరో ఇద్దరు నిందితులను వరంగల్ జిల్లా కమలాపూర్ పోలీసులు అరెస్ట్ చేసినట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. మంగళవారం రాత్రి వరంగల్ కమిషనరేట్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.

హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఉప్పల్ పరీక్ష కేంద్రంలో పదోతరగతి పరీక్ష రాస్తున్న తన స్నేహితునికి సహాయం చేసేందుకు నిందితుడైన మైనర్.. పాఠశాల వెనుక భాగంలోని ప్రహరి పక్కనే ఉన్న గదిలో కిటికీ పక్కనే పరీక్ష రాస్తున్న బాలుడి నుంచి ఉదయం 9.45 గంటలకు హిందీ పరీక్షా పేపర్‌ను లాక్కున్నాడు. దాన్ని తన సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసి మరో నిందితుడైన మౌటం శివగణేష్ వాట్సాప్ నంబర్‌కు పోస్ట్ చేశాడు. శివగణేశ్ దాన్ని తన సెల్‌ఫోన్ ద్వారా ఎస్ఎస్‌సి 2019-20 అనే వాట్సాప్ గ్రూపుకు ఫార్వర్డ్ చేయగా, మరో నిందితుడు ప్రశాంత్.. ఆ ప్రశ్నాపత్రాన్ని వివిధ గ్రూపులకు ఫార్వర్డ్ చేశాడు. దాంతో వివిధ వాట్సాప్ గ్రూపుల్లో ప్రశ్నాపత్రం చక్కర్లు కొట్టడంతో విద్యాశాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థి దశ నుంచి ఉద్యమబాటలో..

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

సునీత్ చోప్రా 1941 డిసెంబర్ 24న లాహోర్‌లో జన్మించారు. ఢిల్లీలోని మోడరన్ స్కూల్, సెయింట్ కొలంబాస్ స్కూల్‌లో పాఠశాల విద్యా పూర్తి చేశారు. కలకత్తాలోని సెయింట్ జేవియర్స్ కాలేజ్‌లో చదివారు. యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లో స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్‌లో బిఎ ఆనర్స్ చదివారు. అక్కడ చదువుతున్నప్పుడే కమ్యూనిస్టు ఉద్యమంతో సంబంధాలు ఏర్పడ్డాయి. అక్కడ తన విద్యాభ్యాసం పూర్తయిన వెంటనే, పాలస్తీనాలో జరిగే విముక్తి ఉద్యమంలో చోప్రా భాగస్వామ్యం అయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు)లో సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ రీజినల్ డెవలప్‌మెంట్ (సిఎస్ఆర్‌డి)లో పిహెచ్‌డిలో చేశారు. అక్కడ విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ, జవహర్‌లాల్ జెఎన్‌యులో ఎస్ఎఫ్ఐ వ్యవస్థాపక సభ్యుడుగా ఉన్నారు. సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరత్ ఆధ్వర్యంలో రూపొందించిన జెఎన్‌యుఎస్‌యు రాజ్యాంగాన్ని రూపకర్తల్లో సునీత్ చోప్రా ఒకరు. విద్యార్థి ఉద్యమం నుండి రిలీవ్ అయిన సునీత్ చోప్రా, డివైఎఫ్ఐ ఆవిర్భావంలో ఒకరిగా ఉన్నారు. 1972లో ఆయన సిపిఎం సభ్యత్వం తీసుకున్నారు. 1980లో డివైఎఫ్ఐ వ్యవస్థాపక కోశాధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1984లో డివైఎఫ్ఐ ఉపాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత ఆయన వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమంలోకి వెళ్లారు. అక్కడ 1987లో కేరళలోని పాల్ఘాట్ ఎఐఎడబ్ల్యుయు సహాయ కార్యదర్శిగా ఎన్నిక అయ్యారు. 1995లో సునీత్ చోప్రా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2015 వరకు ఆయన ఆ బాధ్యతల్లో ఉన్నారు. ఇటీవలి (2023 ఫిబ్రవరి) పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో జరిగిన ఎఐఎడబ్ల్యుయు 10వ అఖిల భారత మహాసభల్లో ఆయన ఆ సంఘం సహాయ కార్యదర్శి బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. అయినప్పటికీ ఆయన సంఘం కార్యాలయానికి నిరంతరం వస్తూ సంఘం పనుల్లో భాగస్వామ్యం అవుతున్నారు. సునీత్ చోప్రా హాలండ్ పార్క్ స్కూల్లో సైన్స్ బోధించారు. ఆయన కళా విమర్శకుడు, రచయిత, కవి అనేక రచనలు చేశారు. పుస్తకాలు కూడా రాశారు. అలాగే జాతీయ దినపత్రికలు, మ్యాగజైన్‌లలో సాధారణ కాలమ్‌లు రాసే ప్రసిద్ధ మేధావి. ఆయన ఆల్ ఇండియా ఇండో-కొరియన్ ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా కూడా ఉన్నారు.

సునీత్ చోప్రా

ఉద్యమానికి తీరని లోటు..

చోప్రా మృతికి సంతాప సూచికగా ఎఐఎడబ్ల్యుయు తన పతాకాన్ని అవనతం చేసింది. సంఘం సహాయ కార్యదర్శిగాను సేవలందించిన చోప్రా ఇటీవలే రిలీవ్ అయ్యారు. ఆయన మరణం ఉద్యమానికి తీరనిలోటు అని ఎఐఎడబ్ల్యుయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ విజయరాఘవన్, బి వెంకట్ ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. దేశంలోని వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల కోసం పోరాడిన వ్యక్తి సునీత్ చోప్రా అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమంతో పాటు ప్రజాస్వామ్య, ప్రగతిశీల ఉద్యమాలకు కూడా తీరని లోటు అని పేర్కొన్నారు. సునీత్ చోప్రా జీవిత చివరి అంకం వరకు వ్యవసాయ కార్మిక ఉద్యమంలోనే ఉన్నారని, ఆయన నిరంతరం గ్రామీణ పేదల కోసమే ఆలోచించారని తెలిపారు. విద్యార్థి, యువజన సంఘాలకు నాయకత్వం వహించిన సునీత్ చోప్రా మరణం తమను ఎంతో బాధకు గురిచేస్తోందని ఎస్ఎఫ్ఐ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నట్లు తెలిపింది.

అవిశ్రాంత యోధుడు..: ఏచూరి

సునీత్ చోప్రా మతి పట్ల సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సోషలిజం కోసం ప్రజాపోరాటాల్లో అర్ధ శతాబ్ద కాలం పాటు సహచరులు కలిసి ప్రయాణించామని ఏచూరి ఉద్వేగానికి గురయ్యారు. చోప్రా నిబద్ధత కలిగిన మార్క్సిస్టు అని కొనియాడారు. ప్రజల ప్రయోజనాల కోసం అవిశ్రాంతంగా పోరు సల్పిన యోధుడని స్మరించుకున్నారు.

విప్లవ దార్శనికుడు..: పినరయి విజయన్

చోప్రా మరణం పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర సంతాపం ప్రకటించారు. పెట్టుబడిదారీ అణచివేత సంకెళ్లను తెంచడానికి విప్లవ స్ఫూర్తి మూర్తీభవించిన ఒక దార్శనిక నాయకుడిని కార్మిక-కర్షక ఉద్యమం కోల్పోయిందని విజయన్ కొనియాడారు. ఆయన వారసత్వం మనకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. సామాజిక ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద్, సీనియర్ జర్నలిస్టు పరంజోయ్ గుహ ఠాకుర్తా ప్రభృతులు చోప్రా మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

సునీత్ చోప్రా మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

బహిరంగ ఇ-టెండరు ప్రకటన
నం. డిఆర్ఎం/వర్క్స్/బిజడ్ఎ/08/2023
తేది: 31.03.2023
PUB/0335

భారత రాష్ట్రపతి తరపున, క్రింది సంతకందారు దిగువ పనుల కొరకు, ప్రతి దానికి ఎదురుగా పేర్కొన్న తేదీన **11-00**గం.ల వరకు ఇ-టెండర్లును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1, **టెండరు నం.:** ఇ-04-నార్త్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్- అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద డిఇఎన్/నార్త్/బిజడ్ఎ పరిధిలో ఎకెపి, వైఎల్ఎం, తుణి, సిసిటి, ఎస్ఎల్ఒ, ఎపిటి& ఎన్‌డిడి (7 స్టేషన్లు) వద్ద సిఓపి షెల్టర్స్ ఏర్పాటుచేయుట. **పూర్తిచేయు కాలవ్యవధి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 18,78,24,666/-, **ధరావత్తు:** రూ. 10,89,100/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం.: 2, **టెండరు నం.:** ఇ-05-నార్త్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** ఎస్‌డబ్ల్యు-1: ఎబిఎస్ స్కీమ్ క్రింద తుణి, యెలమంచిలి & అనపర్తి రైల్వే స్టేషన్లలో పురుషులు, మహిళలు, దివ్యాంగులు (13.0×14.5 = 188.50చ.మీ.)ల విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-2: ఎబిఎస్ స్కీమ్ క్రింద నిడదవోలు, సామర్లకోట, కాకినాడ టౌన్& అనకాపల్లి రైల్వే స్టేషన్లలో పురుషులు, మహిళలు, దివ్యాంగులు (13.0×14.5 = 188.50చ.మీ.)ల విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-3: విజయవాడ డివిజన్- ఎబిఎస్ స్కీమ్ క్రింద డిఇఎన్/నార్త్/బిజడ్ఎ పరిధిలో సిసిటి, ఎస్ఎల్ఒ, ఎపిటి, ఎకెపి, వైఎల్ఎం, తుణి మరియు ఎన్‌డిడి (7 రైల్వే స్టేషన్ల)లో ప్లాట్‌ఫారం సర్ఫేసెస్‌ను అభివృద్ధిచేయుట మరియు వైఎల్ఎం (పిఎఫ్-1) వద్ద ప్లాట్‌ఫారం పొడిగింపుచేయుట. **పూర్తిచేయు కాలవ్యవధి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 36,63,12,257/-, **ధరావత్తు:** రూ. 19,81,600/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం.: 3, **టెండరు నం.:** ఇ-05-సెంట్రల్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** ఎస్‌డబ్ల్యు-1: ఎబిఎస్ స్కీమ్ క్రింద బాపట్ల రైల్వే స్టేషన్‌లో పురుషులు, మహిళలు, దివ్యాంగులు (13.0×14.5 = 188.50చ.మీ.)ల విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-2: డిఇఎన్/సెంట్రల్/బిజడ్ఎ పరిధిలో ఎబిఎస్ స్కీమ్ క్రింద చీరాల, తెనాలి & ఏలూరు రైల్వే స్టేషన్లలో పురుషులు, మహిళలు, దివ్యాంగులు (13.0×14.5 = 188.50చ.మీ.) లు మరియు వెయింటింగ్ హాలు (20×10=200చ.మీ.)ల విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-3: విజయవాడ డివిజన్- డిఇఎన్/సెంట్రల్/బిజడ్ఎ పరిధిలో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పరిధిలో ఏలూరు, చీరాల, బాపట్ల మరియు తెనాలి వద్ద ప్లాట్‌ఫారం సర్ఫేసెస్‌ను అభివృద్ధిపరుచుట చేయవలెను. **పూర్తిచేయు కాలవ్యవధి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 21,42,60,978/- **ధరావత్తు:** రూ. 12,21,300/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం.: 4, **టెండరు నం.:** ఇ-06-సెంట్రల్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్- డిఇఎన్/సెంట్రల్/ బిజడ్ఎ పరిధిలో ఎబిఎస్ స్కీమ్ క్రింద ఏలూరు, చీరాలా, బాపట్ల మరియు తెనాలి (4 స్టేషన్లు) వద్ద సిఓపి షెల్టర్స్ ఏర్పాటుచేయుట. **పూర్తిచేయు కాలవ్యవధి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 10,31,10,603/-, **ధరావత్తు:** రూ. 6,65,600/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం.: 5, **టెండరు నం.:** ఇ-08-సౌత్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** ఎస్‌డబ్ల్యు-1: సీనియర్ డిఇఎన్/సౌత్/బిజడ్ఎ పరిధిల్లో ఎబిఎస్ స్కీమ్ క్రింద సింగరాయకొండ రైల్వే స్టేషన్‌లో పురుషులు, మహిళలు, దివ్యాంగులు (13.0×14.5 = 188.50చ.మీ.) మరియు వెయిటింగ్ హాలు (10×10=100చ.మీ.)ల విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-2: ఎబిఎస్ స్కీమ్ క్రింద ఒంగోలు రైల్వే స్టేషన్లలో పురుషులు, మహిళలు, దివ్యాంగులు (13.0×14.5 = 188.50చ.మీ.) లు మరియు వెయింటింగ్ హాలు (20×10=200చ.మీ.)ల విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటుచేయుట. **పూర్తిచేయు కాలవ్యవధి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 3,16,20,561/- **ధరావత్తు:** రూ. 3,08,100/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం.: 6. **టెండరు నం.:** ఇ-09-సౌత్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్- సీనియర్ డిఇఎన్/సౌత్/బిజడ్ఎ పరిధిలో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద ఎస్‌కెఎం& ఒజిఎల్ (2స్టేషన్ల) వద్ద సిఓపి షెల్టర్స్ ఏర్పాటుచేయుట. **పూర్తిచేయు కాలవ్యవధి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 6,40,46,353/-, **ధరావత్తు:** రూ. 4,70,200/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం.: 7, **టెండరు నం.:** ఇ-10-సౌత్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్- సీనియర్ డిఇఎన్/సౌత్/బిజడ్ఎ పరిధిలో ఎబిఎస్ స్కీము క్రింద ఎస్‌కెఎం & ఓజిలు (2 స్టేషన్ల) వద్ద ప్లాటుఫారం సర్ఫేసులను అభివృద్ధిచేయుట. **పూర్తిచేయు కాలవ్యవధి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 8,32,03,829/-, **ధరావత్తు:** రూ. 5,66,000/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం.: 8, **టెండరు నం:** ఇ-16-ఈస్ట్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** ఎస్‌డబ్ల్యు-1: ఎబిఎస్ స్కీమ్ క్రింద రాయనపాడు రైల్వే స్టేషన్‌లో పురుషులు, మహిళలు, దివ్యాంగులు (13.0×14.5 = 188.50చ.మీ.) లు మరియు వెయింటింగ్ హాలు (20×10=200చ.మీ.)ల విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-2: ఎబిఎస్ స్కీమ్ క్రింద భీమవరం టౌన్ రైల్వే స్టేషన్లలో పురుషులు, మహిళలు, దివ్యాంగులు (13.0×14.5 = 188.50చ.మీ.) లు మరియు వెయింటింగ్ హాలు (20×10=200చ.మీ.)ల విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-3: విజయవాడ డివిజన్- డిఇఎన్/ఈస్ట్/బిజడ్ఎ పరిధిలో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద ఆర్‌వైపి మరియు బివిఆర్‌టి (2 స్టేషన్ల) వద్ద ప్లాట్‌ఫారం సర్ఫేసెస్ అభివృద్ధిపరచుట మరియు ఆర్‌వైపి (పిఎఫ్-1) వద్ద ప్లాట్‌ఫారం పొడిగింపు మరియు విస్తరణ చేయుట. **పూర్తిచేయు కాలవ్యవధి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 14,85,18,351/- **ధరావత్తు:** రూ. 8,92,600/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం.: 9, **టెండరు నం.:** ఇ-17-ఈస్ట్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్- డిఇఎన్/ఈస్ట్/బిజడ్ఎ పరిధిలో ఎబిఎస్ స్కీమ్ క్రింద బివిఆర్‌టి మరియు ఆర్‌వైపి (2 స్టేషన్ల) వద్ద సిఓపి షెల్టర్స్ ఏర్పాటుచేయుట. **పూర్తిచేయు కాలవ్యవధి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 5,04,19,771/-, **ధరావత్తు:** రూ. 4,02,100/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం.: 10, **టెండరు నం.:** ఇ-15-ఈస్ట్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: విజయవాడ-భీమవరం-నిడదవోలు సెక్షన్- మండవల్లి మరియు అత్తిలి స్టేషన్ల వద్ద మట్టిపనితో కూడిన పిక్యూఆర్ఎస్ డిపో అభివృద్ధిపరుచుట. **పూర్తిచేయు కాలవ్యవధి:** 4(నాలుగు) నెలలు, **టెండరు విలువ:** రూ. 2,22,21,418/-, **ధరావత్తు:** రూ. 2,61,100/-, **ముగింపు తేది:** 12.04.2023, **ముగింపు సమయం:** 15.00గం.ల వరకు.

క్ర.సం.: 11, **టెండరు నం.:** ఇ-07-బ్రిడ్జెస్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** డిఇఎన్/బ్రిడ్జెస్/బిజడ్ఎ పరిధిలో 608 అప్/డౌన్ పై 3 ఈస్ట్, 3 వెస్ట్, 3 వెస్ట్ న్యూ& సైడ్ వాక్‌వే, బ్రిడ్జి నం. 608 అప్/డౌన్, 606 అప్/డౌన్ పటిష్టపరుచు ప్రతిపాదన. **పూర్తిచేయు కాలవ్యవధి:** 14(పద్నాలుగు) నెలలు, **టెండరు విలువ:** రూ. 7,11,26,975/-, **ధరావత్తు:** రూ. 5,05,600/-, **ముగింపు తేది:** 21.04.2023, **ముగింపు సమయం:** 15.00గం.ల వరకు.

క్ర.సం.: 12, **టెండరు నం.:** ఇ-08-బ్రిడ్జెస్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: ఆర్‌విఎన్ఎల్ నుండి నిధులతో బెడ్ ప్లేట్స్ మార్పుల ద్వారా ఎన్ఎల్ఆర్& ఎన్ఎల్ఎస్ స్టేషన్ల మధ్య బ్రిడ్జి నం. 355ఎ లో సూపర్ ఎలివేషన్ ఏర్పాటుచేయుట మరియు కొరకు కర్వు నం. 24 యొక్క రీఅలైన్మెంట్. **పూర్తిచేయు కాలవ్యవధి:** 3(మూడు) నెలలు, **టెండరు విలువ:** రూ. 21,03,211/-, **ధరావత్తు:** రూ. 42,100/-, **ముగింపు తేది:** 24.04.2023, **ముగింపు సమయం:** 15.00గం.ల వరకు.

1) ఆసక్తిగల టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పుచేర్పులు/ సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ https://ireps.gov.in ను దర్శించవలసిందిగా ఇందుమూలంగా సలహా ఇవ్వబడుచున్నది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ

ఇ-టెండరు నం. డిప్యూటీ సిఇఇ-జిఎస్-బిజడ్ఎ-05-2023 తేది: 03.04.2023 ఆహ్వానపు టెండరు ప్రకటన (Through ireps.gov.in ద్వారా)
PUB/0336

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, గాటి శక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు దిగువ పనుల కొరకు బహిరంగ టెండరు/సింగిల్ ప్యాకెట్ విధానం యొక్క టెండరింగ్‌లో ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1, టెండరు నం.: డిప్యూటీ సిఇఇ-జిఎస్-బిజడ్ఎ-05-2023 తేది: 03.04.2023, పని వివరణ: పని పేరు: బిజడ్ఎ డివిజన్-1. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద జిఎల్‌వి, టిఇఎల్, ఎంటిఎం, ఎన్ఎస్, టిడిడి& జిడివి రైల్వే స్టేషన్ల వద్ద పురుషులు, మహిళలు, దివ్యాంగులు కొరకు వెయిటింగ్ హాలు మరియు విడివిడి మాడ్యులర్ టాయిలెట్స్ (ప్రతిపాదన కొరకు ఎలక్ట్రికల్ ఏర్పాట్లుచేయుట. 2. జిఎల్‌వి, టిఇఎల్, ఎంటిఎం, ఎన్ఎస్, టిడిడి& జిడివి రైల్వే స్టేషన్ల వద్ద టాయిలెట్స్& వెయిటింగ్ హాల్స్ కొరకు ఎలక్ట్రికల్ ఏర్పాట్లుచేయుట. 3. జిఎల్‌వి, టిఇఎల్, ఎంటిఎం, ఎన్ఎస్, టిడిడి& జిడివి రైల్వే స్టేషన్ల వద్ద లిఫ్టులు& ఎస్కలేటర్లు కొరకు ఎలక్ట్రికల్ పవర్ సప్లై ఏర్పాట్లుచేయుట. **టెండరు విలువ (రూ):** 3,08,00,971.56పై.లు, **ధరావత్తు (రూ):** 3,04,000/-, **పూర్తిచేయు కాలవ్యవధి:** 270 రోజులు, **టెండరు ఫారం ధర (రూ.):** నిల్, **ముగింపు తేది& సమయం:** 24.04.2023న 15.00గం.లు.

బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కొరకు, దయచేసి వెబ్‌సైట్ https://ireps.gov.in.ను లాగిన్ చేయండి.

1. ధరావత్తు మరియు టెండరు పత్రం ధర చెల్లింపులను ఐఆర్ఇపిఎస్ లో అందుబాటులోగల ఆన్‌లైన్ విధానం నెట్ బ్యాంకింగ్/గేటివే పేమెంట్ సదుపాయాల ద్వారా మాత్రమే చేయవలెను.

2. టెండరుదారులు వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో టెండరు దాఖలు కాలవ్యవధి/బిడ్డింగ్ కాలవ్యవధి ఏదైతే టెండరు ముగింపుకు పదిహేను రోజుల కాలవ్యవధికి ముందు దాఖలుచేయవలెను.

3. టెండరుదారులు ఏవేని సవరణ (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడుతాయి) కొరకు టెండరు దాఖలు/బిడ్డింగ్ కాలవ్యవధి ప్రారంభ తేది వరకు వీక్షించవచ్చును.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, గాటి శక్తి, విజయవాడ.

A0462

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిసుల బిజినెస్ పార్కు, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.బ్రాంచి చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూలు 9(1) ప్రకారం)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

ఇందుమూలంగా యావద్మందికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు/లేదా సహ-రుణగ్రహీతకు, లేదా వారి చట్టబద్ధ వారసులు/ప్రతినిధులకు (రుణగ్రహీతలు)కు ప్రత్యేకించి ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)**కు తాకట్టుపెట్టబడినది, టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినవి, వాటిని దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన **11.05.2023**న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకం యొక్క ఏవేని వాయిదా/కొనసాగకపోవుట యొక్క కారణంలో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని సదరు **11.05.2023**న **మ.2.00గం.లకు ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్టు కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను బ్రాంచి చిరునామా: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,** డోర్ నం. 54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గలేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద **10.05.2023**న లేదా ముందుగా **సా.5.00గం.**లలోగా అధీకృత అధికారికి దాఖలుచేయవలెను. ఇందు దిగువ వివరించిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అది అక్కడనే"పై సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి విక్రయించబడుతుంది.

క్ర. సం	రుణ ఖాతా నం. & బ్రాంచి	రుణగ్రహీతలు పేరు/సహ-రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/హామీదారుల	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా విధానం
1.	10337567	శ్రీమతి ప్రభావతి వై, శ్రీ జయరామిరెడ్డి యర్రబోతుల	రూ. 41,05,693/- (రూపాయలు నలభై ఒక లక్షల ఐదు వేల ఆరు వందల తొంబై మూడు మాత్రమే) 07-05-2021	రూ. 38,61,000/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల అరవై ఒక వేలు మాత్రమే)	రూ. 3,86,100/- (రూపాయలు మూడు లక్షల ఎనభై ఆరు వేల ఒక వంద మాత్రమే)	లాంఛనప్రాయం

స్థిరాస్తి వివరణ: షెడ్యూలుఎ: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్‌డిస్ట్రిక్ట్, మంగళగిరి మండలం, చినకాకాని గ్రామపంచాయతి, చినకాకాని గ్రామం, డోర్ నం.39/1ఎ2, పూర్తి విస్తీర్ణం 4708.1చ.గ.లు లేదా 3954.8చ.మీ.లు సరిహద్దులు: **తూర్పు:** అల్లూరి దుర్గరాణి ఆస్తి, **దక్షిణం:** పంచాయత్ రోడ్, **పడమర:** బొర్ర శివయ్య & ఇతరులచేత విక్రయించిన ఆస్తి, **ఉత్తరం:** జి. సాయి కృష్ణ రెడ్డి, గౌతం రెడ్డి & ఇతరుల ఆస్తి, ఈ సరిహద్దుల్లో 4708.1చ.గ.లు లేదా 3954.8చ.మీ.ల విస్తీర్ణంలో 46.90చ.గ.లు లేదా 39.39చ.మీ.ల విస్తీర్ణపు విడదీయవీలులేని& సూచించని సైటు. **షెడ్యూలుబి:** షెడ్యూలుఎ ఆస్తిలో, డోర్ నం.6-82/5 సమీపాన, నాల్గవ అంతస్తులో గల ఏదైతే ఫ్లాట్ నం.501 లో "క్రిస్టల్ క్యాస్టిల్" పేరు& స్టైల్‌లో నిర్మించిన అపార్ట్‌మెంట్, సరిహద్దులు: **తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై & ఫ్లాట్ నం.502, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై, ఈ పై సరిహద్దుల మధ్య దానిపై ఈసిమెంట్స్ హక్కులన్నింటితోపాటు, ఇతరులు, సహాయజమానులుతోపాటు మెట్లు, ఉమ్మడి ఏరియాలు, పార్కింగ్, డ్రైనేజి, నీరు, లిఫ్టు, జెనరేటర్ వంటి ఉమ్మడి సదుపాయాలలో ఉమ్మడి హక్కులతోపాటు అన్ని ఫిక్షర్స్, ఎలక్ట్రికల్ ఫిటింగ్స్‌తో 1287చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న ఫ్లాట్.

వేలం వద్ద స్వయంగా వారి బిడ్స్‌ను సమర్పించవలసిందిగా ప్రజలందరినీ కోరబడుచున్నది. రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలకు ఇందుమూలంగా చివరి అవకాశం ఇవ్వడమేమనగా, ఈ ప్రకటన ప్రచురించిన **15 రోజుల్లో**గా తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లింగలరు విఫలం చెందిన ఏదైతే, షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడుతుంది. వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖరుతోసహా)తో, పై చెప్పినట్లుగా బకాయి మొత్తాలు చెల్లించబడినట్లైతే వేలం తేదీకి ముందు చెల్లించినట్లుగా అట్టి సెక్యూర్డ్ డెట్స్, వడ్డీ& ఖర్చులు వంటి మొత్తాలను చెల్లించిన రుజువును అధీకృత అధికారి సంతృప్తిచెందిన ఆవేలం నిలిపివేయబడుతుంది.

అమ్మకంతో సంబంధించిన ఏదేని అధికారి లేదా ఇతర వ్యక్తి ఏ డ్యూటీని కలిగిలేరు, అయితే నేరుగా లేదా పరోక్షంగా బిడ్ కొరకు, సేకరించిన లేదా ఏవేని వడ్డీ సేకరణలో స్థిరాస్తి విక్రయించబడుతుంది.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2022లో సిఫారసుచేసిన షరతుల ప్రాతిపదికన మరియు దిగువ తదుపరి షరతులు పాటించుట ద్వారా విక్రయం ఉంటుంది.

ఇ-వేలం అనునది ప్రతి సారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో 11.05.2023న మ.2.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య పోర్టల్ https://DisposalHub.com ద్వారా నిర్వహించబడుతుంది.

నియమాలు& షరతులు:

1. ఇందు దిగువ షెడ్యూలులో సూచించిన వివరాలు క్రింది సంతకందారుకు తెలిసినంతవరకు చూపబడినవి, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులు లేదా ఒప్పులకు క్రింది సంతకందారు జవాబుదారుడు కారు. బిడ్ మొత్తాలు, బిడ్డరు అగుట, స్థిరాస్తికి ఏవేని ఉత్పన్నమైన ఏవేని వివాదాల సందర్భంలో, అధీకృత అధికారి నిర్ణయం మేరకు వేలంకు వేయబడుతుంది.
2. స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.
3. బిడ్ పెంపుదల మొత్తాలు: **రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే)**
4. ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నీ బ్రాంచీ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున డిమాండ్ డ్రాఫ్టు రూపంలో పై పేర్కొన్న ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చివేయబడుతుంది. ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుల కొరకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించవచ్చును.
5. బిడ్ చట్టబద్ధంగా అర్హత పొందిన అతని/ఆమె ఎప్పటికీ సమకూర్చబడిన గెలుపొందిన బిడ్డరుదారుగా గరిష్ట బిడ్డరుదారు ప్రకటించబడుదురు మరియు రిజర్వు ధరకు తక్కువగా బిడ్ మొత్తం ఉండకూడదని దయచేసి గమనించండి. స్పష్టంగా కనిపించిన ఆఫర్ ధరను గరిష్ట బిడ్‌గా అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఉంటుంది.
6. రికార్డు కారణాల కొరకు, అమ్మకం నిలిపివేయు/కొనసాగించకపోవుట అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఉంటుంది.
7. స్థిరాస్తిని పరిశిలించుట **ముందస్తు అనుమతితో 03.05.2023న ఉ.11గం.ల నుండి సా.5.00గం.ల మధ్య చేపట్టవచ్చును.**
8. గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడిన వెంటనే వారు అట్టి ప్రకటన వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్ మొత్తాలలో ధరావత్తు మొత్తాలతో కలిపి 25%ను అధీకృత అధికారికి 24గం.ల్లోగా డిపాజిట్‌చేయవలెను, అట్టి డిపాజిట్‌చేయుటలో డిఫాల్టిచెందిన, ఆస్తిని తిరిగి తాజా వేలం/అమ్మకానికి పెట్టబడుతుంది.
9. పై పేర్కొన్నట్లుగా ముందస్తు డిపాజిట్‌చేసిన, మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదం తేది నుండి 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన వారిచే చెల్లించవలసి ఉంటుంది. 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమేర్పడినచో, 15వ రోజుకు మరుసటి మొదటి దినముగా భావించవలెను.
10. పై పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన విషయంలో, ఆస్తి తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకంకు పెట్టబడుతుంది. ధరావత్తుతో పాటు డిపాజిట్ **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** చేత జప్తుచేయబడుతుంది మరియు డిఫాల్టిచెందినచో, ఆస్తికి సంబంధించిన అన్ని క్లెయింలు పోగొట్టుకుంటారు.
11. ఆస్తికి చెందిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి తెలిసిన ఏవేని రుణభారాలు వివరాలు: నిల్, క్లెయింలు ఏవేని ఆస్తికి ఫార్వర్డ్‌చేయబడుతుంది మరియు దీని నేచర్& వాల్యూ పైగల ఏవేని ఇతర తెలిసిన వివరాలు: నిల్. ఆసక్తిగల బిడ్డరుదారు ఆస్తి పన్ను, విద్యుత్ చార్జీలు మొ॥చట్టబద్ధ బకాయిలతోసహా ఆస్తిపై రుణభారాలకు సంబంధించిన సందేహాలను వారి స్వంత విచారణల ద్వారా తెలుసుకోవలెను.
12. ఏవేని ఇతర వివరాలు కొరకు లేదా ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షణ విధానం కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు సంప్రదించండి: సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ నెక్షెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా: 203, 2వ అంతస్తు, శ్రీ శ్యామ్ ప్యాలేస్, సెక్టార్:4&5 క్రాసింగ్, రైల్వే రోడ్, గురుగాం-122 006ను వారి మొబైల్ నం.+91 97100 29933, +91 98100 29926, టెలి నం. +91 124 4 233 933, ఇ-మెయిల ఐడి: CSD@disposalhub.com లేదా మనీష్ బన్సల్, ఇ-మెయిల్ ఐడి:Bansal@tatacapital.com అధీకృత అధికారి మొబైల్ నం. 8588983696 పై సంప్రదించవచ్చును. మీ సందేహాలను దయచేసి వాట్సాప్ నంబరు-9999078669 పై పంపగలరు.
13. గరిష్ట బిడ్ మొత్తాలుగా ప్రకటించిన తరువాత గరిష్ట బిడ్డరుదారుచేత వర్తించబడు 1%లో టిడిఎస్ చెల్లించవలసి ఉంటుంది. ఓనర్/రుణగ్రహీతల పాన్‌లో గరిష్ట బిడ్డరుదారుచే డిపాజిట్‌చేయ అవసరం ఉంటుంది మరియు మా కంపెనీకి చాలాను దాఖలుచేయవలెను.
14. పై వివరాల కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ **https:bit.ly/3rRt23Lx**లో ఇవ్వబడిన దిగువ లింకును దయచేసి పరిశీలించండి.
15. దయచేసి లింక్‌ని కూడా సందర్శించండి: https://www.tatacapital.com/property-disposal.html

దయచేసి గమనించండి: ఈ ఆస్తి అమ్మకం/వేలం కొరకు పేర్కొన్న యాక్షనింగ్ పార్ట్‌నర్ నుండి **టిసిహెచ్ఎఫ్ఎల్** ఏదేని బ్రోకర్/ఏజెంట్‌ను నియోగించలేదు. ఆసక్తిగల పార్టీలు క్రింది సంతకందారున్ని లేదా అధీకృత అధికారిని ఈ విషయంలో ఏవేని సందేహాల కొరకు సంప్రదించవచ్చును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 05.04.2023
సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

మీకోసం

బంగాళదుంప వేపుడు చేసేటప్పుడు ఉప్పునీళ్లలో ముక్కలను ఓ అరగంట నానబెడితే కూర రుచిగా ఉంటుంది.

జీవన సౌరభం

ధైర్యంగా వేసే ప్రతి అడుగులోనూ భయపెట్టే విమర్శలే వస్తుంటాయి. వింటూ ఆగిపోవడమా లేక ముందుకు సాగిపోవడమా అనేది నీ అడుగులోనే ఉంటుంది.

అక్షరం

భవితకు ఆయుష్షు
పోస్తుంది అక్షరం
బతుకుకు తేజస్సు
ఇస్తుంది అక్షరం

అజ్ఞాన తిమిరాన్ని
తరుమును అక్షరం
విజ్ఞాన జ్యోతుల్ని
వెలిగించు అక్షరం

బలమైన ఆయుధం
బతుకున అక్షరం
బంగారు భవితకు
ఆధారం అక్షరం

మానవ మనుగడకు
మూలమే అక్షరం
గౌరవ సాధనకు
వంతెనే అక్షరం

ఉన్నత స్థానాన
నిలిపేది అక్షరం
వెన్నుపోటు పొడవనిది
నిజముగా అక్షరం

ఎనలేని కీర్తిని
పెంచేది అక్షరం
మెండుగా స్ఫూర్తిని
నింపేది అక్షరం

-గద్వాల సోమన్న
99664 14580

బొమ్మ గీయండి!



చిన్నారులూ , ఈ రోజు చేప బొమ్మ గీయడం నేర్చుకుందాం. ఈ బొమ్మలో ఇచ్చిన అంకెల ఆధారంగా బొమ్మ గీయండి.

నేను గీసిన బొమ్మ

టి. వీరసిద్దేశ్వర్,
6 వ తరగతి,
జడ్పి ఉన్నతపాఠశాల,
మైదుకూరు,
కడప జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అనారోగ్యం వెంటాడినా ... నృత్యమే ఆమె నిత్య కృత్యం

'కష్టాలు చుట్టుముట్టినప్పుడు కాస్తంత మొండితనం ఉండాలి. ప్రతి రోజూ జీవిస్తాం. ఏదో ఒక రోజు మరణిస్తాం. కళ్లు తెరిచేసరికి శ్వాసిస్తున్నట్టైతే ఆ రోజు ఓ అవకాశం ఉన్నట్లే.. మరి ఎందుకు దిగులు పడడం.. మీ జీవితం మీ ఇష్టం.. ఏడుస్తూ ఉంటారో.. నవ్వుతూ ఉంటారో..' అంటున్న నోయిడాకు చెందిన 48 ఏళ్ల కథక్ డ్యాన్సర్ అలకనంద. గతేడాది ఆగష్టులో ఓ ప్రదర్శన ఇచ్చిన తరువాత తన తలకు చుట్టుకున్న వస్త్రాన్ని విప్పి పూర్తి గుండుతో దర్శనమిచ్చారు. ప్రత్యేక సౌందర్యం కోసం ఆమె అలా సిద్ధమవ్వలేదు. అండాశయ క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్సలో భాగంగా జుట్టు కోల్పోయారు. మహిళా డ్యాన్సర్లు తమ జుట్టును ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటారు. కానీ అలకనంద పరిస్థితి అది కాదు.. అందుకే ఆమె ఇప్పుడు జుట్టు లేకుండానే ప్రదర్శనలిస్తున్నారు.

ఆరేళ్ల ప్రాయం నుండే కథక్‌పై మక్కువ పెంచుకున్న అలకనంద 32 ఏళ్లుగా ప్రదర్శనలు చేస్తున్నారు. ఢిల్లీ నోయిడాకు చెందిన ఈమె ఇద్దరు బిడ్డలు ఉన్న ఒంటరి తల్లి. జీవితంలో ఎన్నో ఆటుపోటులు.. కష్టాలతో కాపురం.. నాట్యమే ఆమెను ఎప్పుడూ సంతోషంగా ఉండేలా చేస్తుంది. అందుకే అనుకోని ఉపద్రవంలా తనకు సంక్రమించిన క్యాన్సర్‌కు ఆమె కుంగిపోలేదు. ఆమె ధైర్యం గురించి ఒక్క మాటలో చెప్పాలంటే కీమోకు ముందు, తరువాత రోజు... ఒక్కోసారి కీమో చేయించుకున్న తరువాత కూడా ఆమె ప్రదర్శనలిచ్చేవారు. అలా 3 నుండి 6 కీమోల మధ్య సమయంలో 15 ప్రదర్శనలిచ్చారు. అంతేనా ఓపెన్ సర్జరీ చేయించుకున్న తరువాత రెండు నెలలు విశ్రాంతి తీసుకోమని వైద్యులు సూచించినా వినకుండా రెండు వారాలకే పొట్ట చుట్టూ 36 కుట్లతో ప్రదర్శన ఇచ్చిన ఆమె ధైర్యం ముందు అనారోగ్యం చిన్నబోయింది.

మనల్ని మనం ఒప్పుకోవాలి..

"గుండుతో ఉండడం నాకు ఇష్టం ఉండదు. మా డ్యాన్సర్లలో జుట్టు ఊడిపోవడం మొదలుపెడితేనే తెగ కంగారు పడిపోతాం. కాని నాకు అలా కాదు. అందుకే ఓ గట్టి నిర్ణయం తీసుకున్నాను. 'జుట్టు నాలో ఓ భాగం. నా జీవితాన్ని అది శాసించలేదు. జుట్టు లేకపోయినా నేను అందంగా ఉంటాను' అన్న విషయాన్ని ముందు నేను అంగీకరించడం మొదలుపెట్టాను. ఎప్పుడైనా మనల్ని మనం ఒప్పుకోవాలి. అప్పుడే ఈ సమాజం అంగీకరిస్తుంది' అంటున్నారు అలకనంద.

ఉపద్రవం గురించి ఎవరితో చెప్పలేదు..

గర్భాశయంలో ఏదో అసౌకర్యంగా ఉండి పరీక్షలు చేయించుకున్న ఆమెకు క్యాన్సర్ ఉందని తేలింది. అయితే ఆ విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులెవరికీ చెప్పలేదు. చివరకు కొడుకులకు కూడా.. ఇంతటి విషాదాన్ని కడుపులో పెట్టుకుని ఓ ప్రదర్శన ఇచ్చారు. 'అప్పటికే ఓ పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధమైపోయాను. ఈలోపు వ్యాధి ఉందని తేలింది. ఈ విషయం చెబితే నా కుటుంబ సభ్యులు, స్నేహితులెవరూ ప్రదర్శన ఇచ్చేందుకు ఒప్పుకోరు. అందుకే వారెవరికీ విషయం చెప్పలేదు' అంటున్న ఆమెకు చిన్న ఆపరేషను చేసి గడ్డ తొలగిద్దామనుకున్న డాక్టర్లు 12 గంటల సమయం తీసుకున్నారు. చిన్న కణితి అయినా అది గర్భాశయం లోపల పగిలిపోయింది. దీంతో క్యాన్సర్ ఇతర అవయవాలకు పాకి ఉంటుందన్న అనుమానంతో 15 రోజుల్లో మళ్లీ ఓపెన్ సర్జరీ చేయాలన్నారు. 'అయితే ఆ సమయానికి నాకు మరో రెండు ప్రదర్శనలు ఉన్నాయి. దీంతో నేను ఒప్పుకోలేదు. డాక్టర్లు, కుటుంబ సభ్యులు చాలా తిట్టారు. కాని 15 రోజుల్లో నేనేమీ చనిపోను కదా. డ్యాన్సు నా ప్రాణం. ప్రదర్శనలిస్తేనే నేను సంతోషంగా ఉంటాను. అని చెప్పి వారిని ఒప్పించాను' అంటున్న ఆమె ఆ రెండు ప్రదర్శనల్లో కుట్లు విడిపోకుండా పొట్ట చుట్టూ బెల్టు పెట్టుకుని డ్యాన్సు చేశారు.

సమాజాన్ని చైతన్యం దిశగా ...

ఆమె ప్రదర్శనలు ప్రజా చైతన్యం కాంక్షించేలా సాగుతాయి. స్త్రీ సాధికారత, లింగ వివక్షను ఎత్తి చూపుతాయి. భారతీయ ఇతిహాసాల్లో ఉన్న అనేక మూస పద్ధతులను సవాలు చేస్తూ ఎన్నో ప్రదర్శనలిచ్చారు. ఉదాహరణకు భారతంలో పాండవులు ద్రౌపదిని తమ ఆస్తిగా భావించి జూదంలో పణంగా పెట్టడాన్ని సవాలు చేస్తూ తనదైన శైలిలో చూపిస్తారు. 'కథక్ ప్రదర్శనలో కథలు చెప్పాలి. నా దృష్టిలో శరీర కదలికలే డ్యాన్సు కాదు. ఒక నర్తకిగా సమాజాన్ని ముందుకు నడపాలి. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. అప్పుడే కళకు నిజమైన కళ అంటారు ఆమె.

ఓటు చైతన్యంలో కూడా..

'నా మీద ఎవరైనా జాలిపడడం నాకు ఇష్టం ఉండదు. నేను ప్రేమను కోరుకుంటాను. నేను నా బిడ్డల కోసం జీవిస్తున్నాను. నేను నవ్వితే వారు నవ్వుతారు. నేను ఏడిస్తే వారు ఏడుస్తారు. అందుకే నేనెప్పుడూ సంతోషంగా ఉండడానికే ప్రయత్నిస్తాను' అంటున్న అలకనందను 2020లో ఢిల్లీ ఎలక్షన్ కమిషన్, ప్రజలను చైతన్యం చేసే ప్రదర్శనలివ్వమని ఓటరు శాతం పెంచే కార్యక్రమంలో భాగం చేసింది.

నేను ఆగిపోను..

'క్యాన్సర్ చికిత్సలో మానసిక స్థితి చాలా కీలకం. నేను మంచానికే పరిమితమై చికిత్స తీసుకుంటే ఇంత త్వరగా కోలుకునేదాన్ని కాదు. డ్యాన్సే ఈ వ్యాధి నుండి త్వరగా బయటపడేలా చేసింది. ఒక్కోసారి ఒంటరిగా ఉన్నప్పుడు ఏడుపొచ్చేది. నాకే ఎందుకిలా జరిగింది? ఎన్నో కష్టాలు పడ్డాను. అవి చాలవన్నట్లు ఇప్పుడు ఇదా.. అని చాలా బాధేసేది. కాని వెంటనే నా కంటే దీనస్థితిలో ఉన్న వారు గుర్తుకొచ్చేవారు. నా బిడ్డలు జ్ఞాపకం వచ్చేవారు. నా కుటుంబం కనిపించేది. వాళ్లను తలచుకుని ఎక్కడలేని ధైర్యం తెచ్చుకునేదాన్ని. నా ప్రతి కష్టం తెలిసిన నా కొడుకులకు తెలుసు, నేను ఇక్కడితో ఆగిపోనని..' అంటున్న అలకనంద ఎంతోమందికి గొప్ప స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

కంటి తుడుపు చర్యను అంగీకరించం

- తేల్చి చెప్పిన టీచర్లు
- మరిన్ని సమ్మెలు తప్పవని హెచ్చరిక

లండన్ : హాస్యాస్పదమైన, అవమానకరమైన టేక్ హోమ్ వేతన కోతను బ్రిటన్ ఉపాధ్యాయులు ఐక్యంగా తిరస్కరించారు. రానున్న రోజుల్లో మరిన్ని సమ్మెలను చేపట్టడం ద్వారా తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని బ్రిటన్‌లోనే అతిపెద్ద యూనియన్ అయిన నేషనల్ ఎడ్యుకేషన్ యూనియన్ (ఎన్ఇయు) సోమవారం ప్రకటించింది. పెరిగిన ద్రవ్యోల్బణానికి తగినట్లుగా వేతనాలు పెంచాలని కోరుతూ రెండు లక్షల మంది ఉపాధ్యాయులు గత కొంతకాలంగా సమ్మెలు, ఆందోళనలు చేస్తున్నారు. వారి న్యాయసమ్మతమైన డిమాండ్‌ను పరిష్కరించకుండా

కంటి తుడుపు చర్యగా స్వల్ప పెంపును తాజాగా ప్రతిపాదించింది. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహించగా 1,91, 319 మంది అంటే 98 శాతం మంది ఉపాధ్యాయులు దీనికి వ్యతిరేకంగా ఓటు చేశారు. ఏప్రిల్ 27, మే 2న మరో రెండు దఫాలుగా సమ్మెలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ఏడాదికి ఒకసారి చెల్లింపుగా వెయ్యి యూరోలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో సగటున వేతన పెంపు 4.5శాతం వుంటుందన్న ప్రభుత్వ ప్రతిపాదనను ఉపాధ్యాయులు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. ఇంతకన్నా మెరుగైన ప్రతిపాదనతో విద్యా మంత్రి గిలియన్ కీగన్ చర్చా వేదిక వద్దకు రావాలని ఎన్ఇయు సంయుక్త ప్రధాన కార్యదర్శులు మేరీ బూస్టెడ్, కెవిన్ కోర్ట్నీ ఒక ప్రకటనలో కోరారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న తీవ్ర నిరాశా, నిస్పృహలను ప్రభుత్వం సరిగా అర్థం చేసుకోలేదని దీనిని బట్టి స్పష్టమవుతోందని వారు అన్నారు. ఈ ఏడాది బ్రిటన్‌వ్యాప్తంగా రెండు లక్షలాదిమంది టీచర్లు సమ్మెకు దిగారు. అధికంగా వేతనాలు పెంచడం వల్ల ద్రవ్యోల్బణ పరిస్థితి మరింత అధ్వానంగా తయారవుతుందని ప్రభుత్వం వాదిస్తోంది.

మెరిసిన షమీ, రషీద్

సాయి సుదర్శన్ అర్ధసెంచరీ

ఢిల్లీపై ఆరు వికెట్ల తేడాతో గుజరాత్ గెలుపు

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ జట్టు వరుసగా రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మంగళవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జట్టు ఆరు వికెట్లు తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. ఛేదనలో గుజరాత్ జట్టు 18.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 163 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. గుజరాత్ జట్టులో సాయి సుదర్శన్(62నాటౌట్) అర్ధసెంచరీకి తోడు విజయ్ శంకర్(29), డేవిడ్ మిల్లర్ (31నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ డేవిడ్ వార్నర్(37) రాణించినా.. పృథ్వీ షా(7), మిఛెల్ మార్ష్(4), నిరాశపరిచారు. మిచెల్ మార్ష్, పృథ్వీ షాలను షమీ బౌల్డ్ చేశాడు. దీంతో 37 పరుగుల్లోపే ఢిల్లీ రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత డేవిడ్ వార్నర్(37), సర్ఫరాజ్ ఖాన్ (30) ఢిల్లీ ఇన్నింగ్స్‌ను నిర్మించారు. అల్జారీ జోసెఫ్ ఒకే ఓవర్‌లో వార్నర్, రిలే రూసోలను ఔట్ చేశాడు. దీంతో ఢిల్లీ జట్టు 67 పరుగులకే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో అభిషేక్ పొరెల్(20) ధాటిగా ఆడాడు. చివర్లో అక్షర్ పటేల్(36) మెరుపులు మెరిపించాడు. గుజరాత్ బౌలర్లలో షమీ, రషీద్ ఖాన్ తలా మూడు వికెట్లు తీశారు. అల్జారీ జోసెఫ్‌కు ఒక వికెట్ దక్కింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సాయి సుదర్శన్‌కు లభించింది.

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్
సాయి సుదర్శన్

పాయింట్ల పట్టిక

ఫ్రాంచైజీ	మ్యా	గె	ఓ	పా	నె.ర.
గుజరాత్	2	2	0	4	+0.70
రాజస్తాన్	1	1	0	2	+3.60
బెంగళూరు	1	1	0	2	+1.98
లక్నో	2	1	1	2	+0.95
పంజాబ్	1	1	0	2	+0.43
చెన్నై	2	1	1	2	+0.03
కోల్‌కతా	1	0	1	0	-0.43
ముంబయి	1	0	1	0	-1.98
ఢిల్లీ	2	0	2	0	-1.70
హైదరాబాద్	1	0	1	0	-3.60

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర: నెట్‌రన్‌రేట్

ఐపిఎల్‌లో నేడు..

రాజస్తాన్ × పంజాబ్
(వేదిక: గౌహతి; రా.7.30గం॥లకు)

భూటాన్ రాజుతో ప్రధాని మోడీ చర్చలు

న్యూఢిల్లీ : భారత్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన భూటాన్ రాజు జిగ్మె ఖెసర్ నంగ్యెల్ వాంగ్‌చుక్‌తో ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం చర్చలు జరిపారు. ఆర్థిక సహకారంతో సహా పలు రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు గల మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. మొత్తంగా ద్వైపాక్షిక సహకార పరిధిపై, జాతీయ ప్రాధాన్యత గల అంశాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు విదేశాంగ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా సమావేశం అనంతరం తెలిపారు. సోమవారం నుండి రెండు రోజుల పాటు భూటాన్ రాజు భారత్‌లో పర్యటిస్తున్నారు.

వెస్ట్‌బ్యాంక్‌లో ఇద్దరు పాలస్తీనీయుల కాల్చివేత

- ఇజ్రాయిల్ దురాగతం

వెస్ట్‌బ్యాంక్: యూదు దురహంకార ఇజ్రాయిలీ సైన్యం తాజాగా మరో ఇద్దరు పాలస్తీనీయులను కాల్చి చంపింది. ఇజ్రాయిలీ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని నబులా వద్ద సోమవారం సైన్యం జరిపిన కాల్పుల్లో ఇద్దరు పాలస్తీనా యువకులు చనిపోయారు. ఏడాది కాలంగా పాలస్తీనీయులపై యథేచ్ఛగా సాగుతున్న ఇజ్రాయిలీ దమనకాండ ఇప్పట్లో ఆగే సూచనలు కనిపించడం లేదు. రంజాన్ మాసంలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు అమెరికా మధ్య వర్తిత్వంలో ఇజ్రాయిల్, ఈజిప్టు, జోర్డాన్, పాలస్తీనా అథారిటీ మధ్య వారం రోజులుగా జరుగుతున్న చర్చలు విఫలమయ్యాయి. ఈ ఏడాది ఇంతవరకు 88 మంది పాలస్తీనీయులను ఇజ్రాయిల్ పొట్టనపెట్టుకుంది.

ప్రతి ఆరుగురిలో ఒకరికి వంధ్యత్వం

- ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి

న్యూయార్క్ : ప్రపంచంలో ప్రతి ఆరుగురిలో ఒకరు వారి జీవిత కాలంలో వ్యంధత్వంతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తన కొత్త నివేదికలో పేర్కొంది. అందరికీ ఆమోదయోగ్యమైన, అత్యంత నాణ్యత కలిగిన సంతానోత్పత్తి సంరక్షణను మెరుగుపరిచేందుకు మరింత కృషి జరపాల్సిన అవసరముందని పేర్కొంది. యువతలో 17.5 శాతం మందికి వ్యంధత్వం అనుభవంలోకి వచ్చిందని డబ్ల్యుహెచ్‌ఓ తెలిపింది. ప్రపంచంలోని భిన్న ప్రాంతాల మధ్య ఈ వ్యంధత్వం స్థాయిలో పెద్దగా మార్పు లేదని పేర్కొంది. అధిక ఆదాయ దేశాల్లో జీవితకాల వ్యాప్తి 17.8 శాతంగా వుండగా, తక్కువ, ఒక మోస్తరు ఆదాయం కలిగిన దేశాల్లో 16.5 శాతంగా వుంది. 'వ్యంధత్వం కారణంగా వివక్ష చూపరాదు' అని డబ్ల్యుహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రొస్ అదనామ్ గాబ్రియెసెస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఈ నిష్పత్తి చూస్తుంటే సంతానోత్పత్తి సంరక్షణకు అవకాశాలను విస్తరించాల్సిన అవసరం తెలుస్తోంది. ఆరోగ్య పరిశోధన, విధాన రంగంలో ఈ అంశాన్ని పక్కకు నెట్టేయకుండా చూడాల్సి వుందని, అప్పుడే సురక్షితమైన, సమర్ధవంతమైన, అందరికీ అందుబాటులో వుండే మార్గాలు తల్లిదండ్రులు కావాలనుకున్నవారికి అందుబాటులో వుంటాయి' అని డబ్ల్యుహెచ్‌ఓ రీసెర్చ్ విభాగ డైరెక్టర్ డాక్టర్ పాస్కలే అలాటీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరింత మెరుగైన విధానాలు, ప్రభుత్వ ఆర్థిక సాయంతో పరిస్థితిని చక్కబరిచేందుకు అవకాశం వుంటుందని తెలిపారు.

కుమ్మక్కుతో బొగ్గు కాజేసిన అదానీ గ్రూపు !

న్యూఢిల్లీ : గుజరాత్‌కి చెందిన చిన్న సంస్థ అదికార్ప్‌తో అదానీ గ్రూపునకు గల సంబంధాలపై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మరో అంశాన్ని వెలుగులోకి తెచ్చింది. మార్చిలో ప్రభుత్వం నిర్వహించిన వాణిజ్య బొగ్గు గనుల వేలంలో గనులను గెలుచుకున్న కంపెనీల్లో అదానీ గ్రూపు ఒకటి. అత్యంత తక్కువ ధరలకు నాలుగు బొగ్గు గనులను చేజిక్కించుకుంది. వాటిల్లో ఒక బ్లాక్ పేరు నార్త్ వెస్ట్ ఆఫ్ మాధేరి. ఈ బొగ్గు గనికి జరిగిన వేలంలో అదానీ కాకుండా కేవిల్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పేరుతో మరో బిడ్డర్ ఒక్కటే వుంది. ఈ కేవిల్ మైనింగ్ లిమిటెడ్ యజమాని అదికార్ప్ ఎంటర్‌ప్రైజెస్ ప్రధాన ప్రమోటర్‌గా కూడా వున్నట్లు దర్యాప్తులో తేలింది. అదానీ కంపెనీల మధ్య నిధులకు మార్గనిర్దేశనం చేయడానికి ఉపయోగించే చిన్న ప్రైవేట్ కంపెనీ అదికార్ప్ అని హిండెన్‌బర్గ్ రీసెర్చ్‌లో వెల్లడైంది. దీంతో తాజాగా అదికార్ప్‌తో అదానీ గ్రూపునకు గల సంబంధాలపై దర్యాప్తు జరగాలని ప్రతిపక్షం డిమాండ్ చేస్తోంది. అదానీ గ్రూపు వ్యవస్థాపకుడైన గౌతమ్ అదానీ జీవిత చరిత్ర ఇటీవలే ప్రచురితమైంది. అందులో షాను తన స్నేహితుడిగా పేర్కొంటూ సుడొకు పజిల్స్‌ను సాల్వ్ చేయడంలో తనతో పోటీ పడలేడని అదానీ చెప్పుకున్నారు. మైనింగ్ రంగంలో ఎలాంటి అనుభవం లేని కెవిల్ మైనింగ్, లక్ష రూపాయిల పెయిడ్ అప్ కేపిటల్‌తో అదానీ అనుబంధ సంస్థ అయిన ఎంహెచ్ నేచురల్ రీసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో పోటీ పడింది. అదికూడా మహారాష్ట్రలోని చంద్రపూర్‌లో గల నార్త్‌వెస్ట్ ఆఫ్ మాధేరి బ్లాక్ మైనింగ్ హక్కుల కోసం. ఆ బ్లాక్‌లో దాదాపు 20కోట్ల టన్నుల బొగ్గు వుందని అంచనా. ఈ బొగ్గు గని కోసం వేలం నిర్వహించినపుడు అదానీ ఒక్కరే బిడ్డర్ అయితే వేలం రద్దు అయి వుండేది. కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ నిబంధనల ప్రకారం వాణిజ్య బొగ్గు గని వేలానికి కనీసం ఇద్దరు బిడ్డర్‌లు వుండాలి. అప్పుడే ఆ వేలం చెల్లుబాటు అవుతుంది. బొగ్గు గనుల వేలం విషయాల్లో కుమ్మక్కు జరిగిందంటూ గతంలో కాగ్ ఆందోళన వ్యక్తం చేసింది.

దగ్గుబాటి మోహన్‌బాబు కన్నుమూత

హీరో వెంకటేశ్ ఇంట విషాదం

ప్రజాశక్తి- కారంచేడు (బాపట్ల జిల్లా)

సినీ హీరో దగ్గుబాటి వెంకటేశ్ ఇంట విషాదం నెలకొంది. వెంకటేశ్, సురేశ్‌బాబుల బాబాయ్, ప్రముఖ నిర్మాత దగ్గుబాటి రామానాయుడు సోదరుడు దగ్గుబాటి మోహన్ బాబు(73) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం బాపట్ల జిల్లా కారంచేడులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న సురేశ్ బాబు కారంచేడుకు చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. హీరో వెంకటేశ్ షూటింగ్ నిమిత్తం ముంబయి వెళ్లడంతో కారంచేడు రాలేకపోయినట్లు తెలుస్తోంది. బుధవారం కారంచేడు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఐపిఎల్‌కు పాటిధార్ దూరం

బెంగళూరు: రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు విధ్వంసక బ్యాటర్ రజత్ పాటిధార్ ఐపిఎల్ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఆర్సీబీ ట్విటర్‌లో మంగళవారం వెల్లడించింది. పాటిధార్ అషిల్లేస్ హీల్ గాయంతో బాధపడుతున్నాడని, బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో చికిత్స తీసుకుంటున్నాడని పేర్కొంది. మధ్యప్రదేశ్‌కు చెందిన పాటిధార్ పదిహేనో సీజన్‌లో అద్భుత ఫామ్‌తో అలరించాడు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో సెంచరీ బాదాడు. అతను150 స్ట్రయిక్ రేటుతో 333 పరుగులు చేశాడు. ఇరానీ ట్రోఫీలోనూ పరుగుల వరద పారించిన పాటిధార్.. ఐపిఎల్ 16వ సీజన్‌లో కొన్ని మ్యాచ్‌లైనా ఆడతాడని ఆర్సీబీ అనుకున్నా.. ఇంకా పూర్తిగా కోలుకోని కారణంగా టోర్నీ మొత్తానికి దూరమైనట్లు మంగళవారం ప్రకటించింది.

వెయిట్ లిఫ్టర్ సంజితపై నాలుగేళ్ల నిషేధం

న్యూఢిల్లీ: కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ పతక విజేత సంజిత చాను డోప్ టెస్టులో విఫలమైంది. దీంతో ఆమెపై నాలుగేళ్ల నిషేధం విధించారు. వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ నిషేధించిన అనబాలిక్ స్టెరాయిడ్, డ్రోస్టనోలోన్ మెటబాలైట్ మందులను తీసుకోవడమే ఇందుకు కారణం. ఇటీవల సంజిత నుంచి సేకరించిన శాంపిల్స్‌లో ఆమె ఈ మందులను తీసుకున్నట్లు తేలింది. దీంతో ఆమెపై నాలుగేళ్ల నిషేధం విధించిన విషయాన్ని ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు సహదేవ్ యాదవ్ వెల్లడించారు. మణిపూర్‌కు చెందిన వెయిట్ లిఫ్టర్ సంజిత చాను తాజా డోపింగ్ టెస్టుపై స్పందించాల్సి ఉంది. కాగా, సంజిత 2014, 2018 కామన్‌వెల్త్ గేమ్స్‌లో ఆమె స్వర్ణ పతకాన్ని సాధించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68